సామాజిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 270 పేజీలు : 8+16 వెల : 6.50

**కేరళలో పేలుళ్లు.. ఒకరి మృతి, హై అలర్ట్** 5లో

**31న మేరా యువభారత్: మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ**

## ఆరు గ్యారెంటీలతోనే పేదల
# సంక్షేమం





సంగారెడ్డిలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు హాజరైన ప్రజలు

### ఇందిర హయాం నుంచి తెలంగాణలో ఎంతో అభివృద్ధి
### తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని ఎద్దేవా చేయడమా?
### కర్ణాటక పథకాలు పరిశీలించడానికి బస్సు వేస్తాం, వచ్చి చూడండి
### సంగారెడ్డి, 'విజయభేరి' సభలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

**సంగారెడ్డి, అక్టోబరు 28,ప్రభాతవార్త:** పేదల సంక్షేమం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమవుతుందని ఎఐసిసి అధ్య క్షుడు మల్లీకార్జున ఖర్గే అన్నారు.ఆదివారం సంగారెడ్డిలోని గంజ్‌మైదాన్‌లో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ విజయభేరి సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పథకంను అన్ని అలోచించే ప్రకటించామని అన్నారు. ఇందిర గాంధీ మెదక్ స్థానం నుండి ఎన్నికయ్యాక దేశంలో కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం, దేశంలో విప్లవాత్మకమై మార్పులతో, కనివినిఎరుగనిరీతిలో పేదలకు సంక్షేమ పథకాలు ఆమలుచేయడంతో పాటు, బిహెచ్ఇఎల్,బిడిఎల్,ఆర్డీనెన్స్ ప్యాక్టరిలాంటివి ఏర్పాటుచేశామని, బ్యాంకులను జాతీయంచేయడం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంను ఎవరు ఇచ్చారు గుర్తుందా అని ప్రశ్నించారు. తెలంగాణఇచ్చిన కాంగ్రెస్‌పార్టీని,గాంధీకుటుంభాన్ని విమర్శిస్తున్నారని ≫2

సభలో ప్రసంగిస్తున్న ఖర్గే

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
**-మల్లికార్జున ఖర్గే**

**మెదక్ రూరల్, అక్టోబర్29 ప్రభాత వార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే ప్రభుతాన్ని ఏర్పాటు చేస్తుందని, పది సంవత్సరాలుగా భారసా పార్టీ నేతృత్వంలోని కేసీఆర్ పాలనలో ప్రజలు దిక్కులేని వారయ్యారని, ప్రజలు భారాస పార్టీని చీకొట్టే పరిస్థితి ఏర్పడిందని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని, తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులయ్యారని, వారి వారి తల్లుల కడుపుకోతను తట్టుకోలేక సోనియా గాంధీ తెలంగాణను ≫2

## పథకాల హామీల అమలులో
# బిఆర్ఎస్ టాప్



సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్



ఆదివారం కోదాడ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు

### ఎగుమతుల కోసం కోదాడలో డ్రై పోర్ట్
### కాంగ్రెస్ గోల్‌మాల్ చేసి సాగర్‌ను దిగువకు మార్చింది
### సమైక్యాంధ్రలో అంతా జలదోపిడీయే
### కోదాడ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**కోదాడ రూరల్, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు అడగనిపథకాలు కూడా ప్రవేశపెట్టి అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడ్డాం. తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరించాం. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాం. తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచాం. ప్రజల సమస్యల పరిష్కారానికి ఏ పార్టీ కృషి చేస్తుందో ఆలోచించండి. విజ్ఞతతో ఆలోచించి ఎన్నికల్లో ఓట్లు వేయండి. ఓట్లు మన తలరాతను మార్చే బ్రహ్మాస్త్రం. మోసపు మాటలతో అమలు కాని హామీలతో ముందుకు వస్తున్న పార్టీలకు ఓటుతో సమాధానం చెప్పండి. నిరంతరం తెలంగాణ ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడే బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఆదివారం కోదాడలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారీ ఎత్తున జనం సభకు రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మంచి గాలి వీస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తే రూ.10కోట్లతో కోదాడలో బీసీ భవనం నిర్మిస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన శక్తి లేదన్నారు. ఓటును ఉపయోగించి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. రూ.3.18లక్షల తలసరి ఆదాయంతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రభాగంగా నిలిచిందన్నారు. 1100 యూనిట్లు కలిగిన విద్యుత్ వినియోగం ప్రస్తుతం 2,200ల యూనిట్లకు పెరిగిందన్నారు. విద్యుత్ రంగంలో కూడా విప్లవాత్మకమైన ≫2

## పోల్ పోరు

### టిడిపి పోటీపై ఇంకా అయోమయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్29:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు తెర లేచిన సంగతి తెలిసిందే. నవంబరు 30న పోలింగ్ జరగనుంది. అన్ని ప్రధాన పార్టీలు సమరోత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి. కొన్నాళ్ల కిందట ఖమ్మం, హైదరాబాద్ సభలతో తెలంగాణ టిడిపిలోనూ కొత్త ఆశలు రేకెత్తాయి. దీంతో ఈసారి ఎన్నికల్లో బరిలో దిగేందుకు తెలంగాణ టిడిపి నేతలు సిద్దమయ్యారు. అయితే, తెలంగాణ ఎన్నికల్లో పోటీ వద్దంటూ టిడిపి అధిష్ఠానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ టిడిపి నేతలతో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ≫2

### వివేక్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన రేవంత్



**హైదరాబాద్ అక్టోబర్ 29,ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బిజెపి నేత, మాజీఎంపి వివేక్ వెంకటస్వామినితో సమావేశమైనారు. రంగారెడ్డి జిల్లా మోయినాబాద్ మండలం అజీన్‌నగర్ పరిధిలోని వివేక్ వ్యవసాయ క్షేత్రంలో వారు కలిశారు. రేవంత్ గన్‌మెన్ లేకుండా ఒంటరిగానే అక్కడకు వచ్చారు. దాదాపు గంటన్నరపాటు ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వివేక్‌ను కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా రేవంత్ ఆహ్వానించినట్లు సమాచారం. ≫2

### పాలేరు నుంచి షర్మిల పోటీ
**నవంబరు 4న నామినేషన్**



**హైదరాబాద్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాలేరు నుంచి నామినేషన్ వేసేందుకు సిద్దమవుతుంది. ఈ మేరకు పార్టీ నేతలు ఆదివారం పాలేరులో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ అధికార ప్రతినిధి పిట్టారాంరెడ్డి బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం ≫2

# 'కారు'వైపు నాగం

### ఆయనను బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రులు కెటిఆర్, హరీష్



ఆదివారం సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన నాగం జనార్ధన్‌రెడ్డి

### పార్టీలో చేరిన పి.చంద్రశేఖర్, ఎర్ర శేఖర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్29:** కాంగ్రెస్‌పార్టీ మాజీ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఆదివారం రాత్రి బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కలిశారు. ప్రగతిభవన్‌లో సిఎంను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి చిరకాల మిత్రులు కావడంతో ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. నాగంజనార్ధన్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయనను మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్ రెడ్డి తదితరులు ఆయన నివాసంలో కలిసి సమావేశమై బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. భేటీ అనంతరం మంత్రి కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించిన నాగం జనార్ధన్‌రెడ్డికడి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ సూచన మేరకు నాగం జనార్ధన్‌రెడ్డిని బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించామని, పార్టీలో వారికి,వారి అనుచరులకు సముచిత స్థానం ఉంటుందన్నారు. సిఎం కెసిఆర్, నాగం చిరకాల మిత్రులని,వారిద్దరికి 40 ఏళ్ల స్నేహం ఉందన్నారు. మొదటి నుంచి ఆయన పుట్టు తెలంగాణ వాది అని, అందరం సమిష్టిగా ఎన్నికల్లో కలిసి పనిచేస్తామన్నారు. తర్వాత ఆయన మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. సిఎం కెసిఆర్‌తో భేటీ తర్వాత ముహూర్తం నిర్ణయించుకుని చేరుతానని తెలిపారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు తనను తీవ్రంగా కలచి వేశాయన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ సభకు 50వేల మందిని తరలించానని, మొదటి నుంచి జెండా పట్టుకుని పనిచేసిన వారికి టికెట్ ఇవ్వకుండా డబ్బులు ఉన్నవారికే టికెట్ ఇస్తున్నట్లు ఆరోపించారు. అయితే, నాగర్ కర్నూల్ టికెట్ ఆశించగా, పార్టీ ≫2

**కెసిఆర్‌ను కలిసిన విష్ణువర్ధన్‌రెడ్డి** 2లో



### 2 రోజుల్లో పొత్తులు
# తేల్చండి
### కాంగ్రెస్‌కు సిపిఎం అల్టిమేటం

### మిర్యాలగూడ, వైరా ఇవ్వకపోతే ఒంటరి పోటీ: తమ్మినేని

**ఖమ్మం, ప్రభాతవార్త:** కాంగ్రెస్ చెప్పినట్లుగానే మిర్యాలగూడతో పాటువైరా అసెంబ్లీ సీట్లనుసీపీఎంకు కేటాయించకపోతే లౌకిక శక్తులను కలుపుకుని విడిగా పోటీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రెండు రోజుల్లో ఏ నిర్ణయమైంది తెలపకపోతే తమ పార్టీ అది నాయకత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కు వచ్చేది ఉండదని హెచ్చరించారు. ఖమ్మం లోని సుందరయ్య భవనంలో ఆదివారం మీడియాతో తమ్మినేని మాట్లాడారు. లౌకిక శక్తుల ఐక్యత కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ ఠాక్రే ప్రతిపాదన పెట్టారని, ఆ ప్రకారం తాము ముందుకు వెళ్తుంటే కాంగ్రెస్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే పది సార్లు ఎన్నికలు జరిగితే దానిలో 8 సార్లు భద్రాచలం స్థానాన్ని సిపిఎం దక్కించుకుందన్నారు. అయినప్పటికీ తాము ఆ స్థానాన్ని త్యాగం చేసుకున్నామని తెలిపారు. మిర్యాలగూడెం, భద్రాచలం, పాలేరు,మధిర, ఇబ్రహీంపట్నం స్థానాలను తమ పార్టీ కోరిందన్నారు. ఈ స్థానాలు కాంగ్రెస్‌తో పొత్తుకోసమో.. లేక ఇతర పార్టీలతో పొత్తు కోసమో ఎంపిక చేసినవి కాదు.. తమ కున్న బలం దృష్ట్యా వీటిని ఎంచుకున్నామన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి ఒక మాట స్పష్టం చేస్తూ వచ్చిందన్నారు. భద్రాచలం తమ సిట్టింగ్ స్థానం అందరూ అమ్ముడుపోయినా సరే అక్కడి ఎమ్మెల్యే మాత్రం నిబద్ధతతో పార్టీకి కట్టుబడి ఉన్నారనిచెప్పారు. ఆయన సీటు మార్చడం తప్పుడు సంకేతాలిస్తుందని కాంగ్రెస్ చెప్పిందని ఒకటి, రెండుసార్లు పట్టుబట్టినా వారు చెప్పిన దాన్ని గౌరవించామన్నారు. దీంతో భద్రాచలం స్థానాన్ని వదిలేశామన్నారు. 27న ఉదయం పాలేరు సీటు కుదరదని చెప్పి. కాంగ్రెస్ క్యాండిడెట్‌గా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రకటించిందన్నారు. అదే రోజు సాయంత్రం తమ పార్టీ కార్యదర్శి వర్గ సమావేశం జరిగిందని తెలిపారు. దానిలో వైరా సీటును అంగీకరిద్దామనే నిర్ణయం జరిగిందని చెప్పారు. ఆ ప్రకారం మిర్యాలగూడెం, వైరా సీట్లను తీసుకోవడానికి సిద్ధమయ్యామన్నారు.

# రైలును ఢీకొన్న రైలు

### విజయనగరం జిల్లాలో ఘోరప్రమాదం
### 8 మంది దుర్మరణం
### 40 మందికి తీవ్రగాయాలు
### విద్యుత్ వైర్లు తెగిపోవడంతో అంధకారం



ఆదివారం కంటికాపల్లి సమీపంలో రైలు ప్రమాదం దృశ్యం

**విశాఖసిటీ ప్రభాతవార్త:** కోరమండల్ రైలు ఘటన మరవకముందే మళ్ళీ విజయనగరం జిల్లాలో మరో రైలు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అలమండకు కంటికాపల్లి మధ్యలో రెండు రైళ్లు ఢీ కొన్నాయి.(08504) విశాఖపట్నం- రాయగడ ప్యాసింజర్ సిగ్నల్ కోసం ఆగింది. అదే ట్రాక్‌లో వెనుక నుండి మారో పాసింజర్ రైలు (08532) పలాస నుండి విశాఖపట్నం వస్తూ రాయగడ ≫2



ఆదివారం గాంధీభవన్ ఎదుట పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతికి సిద్ధపడుతున్న కార్యకర్తలు

# చల్లారని అసమ్మతి

### కాంగ్రెస్‌లో పత్తాలేని జానారెడ్డి బుజ్జగింపుల కమిటీ
### 'చేయి' వదిలి 'కారె'క్కుతున్న పలువురు

**హైదరాబాద్, అక్టోబర్ 29,ప్రభాతవార్త:** కాంగ్రెస్ రెండోజాబితా ప్రకటన తెలంగాణ వ్యాప్తంగా పార్టీలో ప్రకంపనలు రేపుతున్నది. కాంగ్రెస్ అధిష్ఠానం సమన్వయం కోసం మాజీ మంత్రి కె.జానారెడ్డి నేతృత్వంలో నలుగురు సభ్యులు ఏర్పాటు చేసిన బుజ్జగింపుల కమిటి సమన్వయ చేయకుండా పత్తాలేకుండా పోయింది.కాంగ్రెస్‌లో అసంతృప్తులను బుజ్జగించేందుకు జానారెడ్డి నేతృత్వంలో మాణిక్‌రావ్ ఠాక్రే, దీపాదాస్‌మున్షి, మీనాక్షినటరాజ్ ఎక్కడ కనీస ప్రయత్నంకూడా చేసినదాఖలాలు లేవు. అక్టోబర్ 11న సమన్వయ కమిటీ వేశక గాంధీ భవన్‌లో కాస్తా హడావిడి చేశారు. కీలకమై ప్రస్తుత పరిస్థితిలో గాంధీభవన్‌లో అందుబాటులో లేకపోవడంతో శనివారం గాంధీభవన్‌లో పి.విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు విధ్వంసం సృష్టించేందుకు వీలుకల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా టికెట్టు ఆశించి భంగపడ్డ నాయకులు కన్నీళ్ళుపెట్టుకుంటున్నారు. జెండాలు కాలుస్తున్నారు, రాజీనామాలు చేస్తూనే వున్నారు ముఖ్యమంత్రి పదవి తనకు తానుగానే వస్తుందని కలలు కంటున్న జానారెడ్డి ఎక్కడున్నారో అని అంతా అంటున్నారు.. కాంగ్రెస్ పార్టీకి నాగరం జనార్ధన్‌రెడ్డి ఆదివారం రాజీనామాచేశారు. నాగర్ కర్నూల్ నుంచి టికెట్టు ఆశించారు. ఉనికి కోల్పోయిన పార్టీకి జవసత్వాలు ఇస్తే తనకే టికెట్టు ఇవ్వలేదని ఆవేదన చెందారు. నాగం నివాసంకు సాయంత్రం మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు స్వయంగా వెళ్ళి కలిసి ఆయనను బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాగం జనార్ధన్ రెడ్డి వలే చాలా మంది భవిష్యత్ వెతుక్కుంటూ అనుచరులతో సమావేశం అవుతున్నారు. కొంత మంది స్వతంత్రంగా బరిలో నిలుస్తామని, కొంత మంది కాంగ్రెస్‌లో ఇక కొనసాగలేమని వారు తెగేసి చెబుతున్నారు. పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాలో టికెట్టు ఆశించి భంగపడిన ఎర్రశేఖర్ నారాయణపేట, జడ్చర్ల నుంచి తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో వుంటానని ప్రకటించారు. ఎర్రశేఖర్ కూడా కెటిఆర్ సమక్షంలో ఆదివారం మధ్యాహ్నం బిఆర్ఎస్‌లో చేరిపోయారు. అదే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ తెలంగాణ భవన్‌కు వచ్చి బిఆర్ఎస్‌లో చేరిపోయారు. దేవరకద్రలో మధుసూధన్‌రెడ్డి మార్చాలని గెలుపు కోసం శ్రమించమని కాంగ్రెస్ కార్యకర్తలు మూకుమ్మడిగా డిమాండ్ చేస్తున్నారు. వనపర్తిలో నిరంజన్‌రెడ్డిని ఓడించడమే ≫2



## మజ్లిస్ అండతో కాంగ్రెస్ రాజకీయం 7లో

నవంబర్ 3 నుంచి మళ్లీ విస్తృత ప్రచారం: కిషన్‌రెడ్డి

ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో పంట చేలో వరికోస్తున్న రాహుల్ గాంధీ

# హామీల అమలులో బిఆర్ఎస్ టాప్

≫ మార్పులు తీసుకువచ్చి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. మూడు గంటలు విద్యుత్ అందించే కాంగ్రెస్ కావాలా ..? 24 గంటలు విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా ఆలోచన చేయాలన్నారు. కోదాడ ప్రాంతంలో పారిశ్రామిక ఉత్పత్తులు పెరుగుతున్నందున ఎగుమతులకై డ్రై పోర్ట్స్ ఏర్పాటు చేయిస్తామన్నారు. దీంతో సూర్యాపేట జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దళితబంధు, రైతు బంధు తదితర పథకాలను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మోకాళ్ళు అడ్డుతున్నందున ప్రజలు గమనించాలన్నారు. ఎప్పటి నుంచో అమలు చేస్తున్న పథకాలను నిలిపివేయాలని అనడం, వారి కుట్ర పూరిత రాజకీయాలను నిదర్శనం అని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేయవద్దని, పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందన్నారు. కోదాడ టిక్కెట్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు ఇవ్వవద్దని అడ్డుపడ్డప్పటికీ టికెట్ ఇస్తూన్నట్టు బీఫారంతో ఆయనను గెలిపించి తమ చైతన్యాన్ని నిరూపించుకోవాలన్నారు. అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ధరణి రద్దుతో జరిగే నష్టాలను, ప్రస్తుతం కలుగుతున్న ప్రయోజనాలను సీఎం కేసీఆర్ వివరించారు. గత 10 సంవత్సరాల కాలంలో రైతులకు గిట్టుబాటు కల్పించామని, వలసలను, రైతుల ఆత్మహత్యలను నివారించామని, కరువు సమస్య అధిక మంచామని, రైతుల సంతోషంతో ఉన్నారన్నారు. నాగార్జునసాగర్‌కు అసలి పేరు నందికొండ ప్రాజెక్టు అని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం ఉన్న స్థలానికి 20 కిలోమీటర్ల పై భాగాన నిర్మించాల్సిన ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు గోల్ మాల్ చేసి దిగువన నిర్మించడం రైతులు నష్టపోతున్నారన్నారు. కుడి కాలువ కింద రైతులకు ఒక న్యాయం, ఎడమ కాలువ కింద గల రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయగా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన సమాన న్యాయానికి కల్పించామన్నారు. రెండవ దశలో తాను కొండల నుండి పాలేరు వాగు పాదయాత్రను నిర్వహించి రైతులను సమస్య పరిష్కారానికి కృషి చేసామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ శ్రీరామ రక్ష అన్నారు. కత 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. యువత జరగబోయే ఎన్నికల్లో అన్ని విధానాలుగా ఆలోచించి పెద్దలను గత చరిత్ర అడిగి తెలుసుకుని గ్రామాల్లో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కుట వృత్తుల వారికి తగిన ప్రాధాన్యత కల్పించడంతో ఆర్థిక సహాయం కూడా అందజేసి ఆర్థిక బలోపేతానికి కృషి చేశామన్నారు. కోదాడలో బీసీ బిడ్డకు అండగా నిలవాలని అన్నారు. కోదాడలో బీసీ బిడ్డ మల్లెం యాదవ్‌కు అండగా నిలబడాలని అన్నారు. కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా నీళ్ళు రప్పించిన విషయం సీఎల్పీ నేత భట్టి, విక్రమార్కులకు తెలియదా అని ప్రశ్నించారు. ఎవ్వరు అడుగకపోయినా గొర్రెల పెంపకాన్ని ప్రవేశ్ట అమలు చేశామన్నారు. దళితులు, ముస్లీంలను కోటు బ్యాంకుగా అన్ని పార్టీలో వాడకోవాలని తెలిపారు. కోదాడకు శ్రీరాంసాగర్ నీళ్లు పుష్కలంగా వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధికి అర్థం చేసుకుని ఎన్నికల్లో ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యదవ్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీ బుడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపత్రి శిరిష, బీఆర్ఎస్ నాయకులు కన్మంతరెడ్డి, శశిధర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, పలువురు ఎంపీపీలు, నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన విష్ణువర్ధన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్ 29:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మాజీ మంత్రి దివంగత నేత పిజెఆర్ కుమారుడు,మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన జాబితాలో తన పేరు లేకపోవడంతో విష్ణువర్ధన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ టికెట్ ఆశించిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించలేదు. దీంతో విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీ మారుతారనే ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే సిఎం కెసిఆర్‌తో ఆయన భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఢీకొన్న రైలు

≫ పాసింజర్‌ను ఢీకొట్టింది. దీంతో చివరి మూడు రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంకా ఎంత మందికి గాయాలు అయ్యాయి, ఎంతమంది మృతి చెందారో అనేది తెలియాల్సి ఉంది. చీకటిగా ఉండగా సహాయక చర్యలకు తీవ్రంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ఆప్రాంతమంతా చీకటి అలుముకుంది. ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నామని వాల్తేర్ డీఆర్ ఎం తెలిపారు. ఘటనా స్థలానికి రైల్వే సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అంబులెన్సులు ఏర్పాటు చేసి క్షతగాత్రులను విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రమాద స్థలంలో విద్యుత్ లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. భారీగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీం, బలగాలు అక్కడకు బయలు దేరినట్టు అధికార వర్గాలు తెలిపాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలానికి విజయనగరంజిల్లా ఎస్పీ, వాల్తేరు డిఆర్ఎం, రైల్వే అధికార యంత్రాంగం చేరుకొని సహాయక చర్యలు పపర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికుల సమాచారం కోసం 83003, 83004,83005, 0891-2746330, 2744619 ఏర్పాటు చేశారు.

# చల్లారని అసమ్మతి

≫ లక్ష్యంగా పార్టీలో చేరిన మేఘారెడ్డికి టికెట్టురాలేదు. చిన్నారెడ్డికి టికెట్టు ఇవ్వడంతో పార్టీ శ్రేణుల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతోన్నది. కామారెడ్డి జిల్లాలో మధన్‌మోహన్‌కు టికెట్టు ఇవ్వడంతో వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి నిరాశకు గురై కన్నీళ్ళు పెట్టుకున్నారు. లంబాడీల హక్కుల కోసం పోరాటం చేసిన బెల్లయ్య నాయక్‌కు టికెట్ కేటాయించాలని లంబాడి హక్కుల పోరాటసమితి డిమాండ్ చేసింది. లేదంటే రేవంత్‌రెడ్డిని సీతక్కను ఓడించి తీరుతామని హెచ్చరించారు.
అంబర్‌పేట టికెట్టు లక్ష్మణ్‌యాదవ్‌కు కేటాయించాలని డిమాండ్ యాదవుల నుంచి వినిపిస్తున్నది. కూకట్‌పల్లి కాంగ్రెస్ టికెట్టు పొందని గొట్టిముక్కల వెంగళరావును పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి బుజ్జగించారు. నల్లగొండ జిల్లాలో మునుగోడులో రాజగోపాల్‌రెడ్డికి టికెట్టు ఇవ్వడం పట్ల కృష్ణారెడ్డి ఆగ్రహంతో వున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ టికెట్టు టిపిసిసి కార్యదర్శి రాజిరెడ్డికి కేటాయించడంతో గాలి అనీల్‌కుమార్ వర్గం అసంతృప్తి చెందినది.
ఆసిఫాబాద్ సరస్వతి, గణేష్ రాథోడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్యామ్‌నాయక్ ఎలా గెలుస్తాడో చూస్తామని శపథంచేశారు. దొంగలకు టికెట్టు అమ్ముకున్నారని సరస్వతి గణేష్ రాథోడ్ ఆరోపించారు. ముథోల్‌లో టికెట్లు రాని విజయ్‌కుమార్‌రెడ్డి పార్టీ జెండాలను కటోటౌట్లను కాల్చివేశారు.

# 'కారు'వైపు నాగం

≫ ఆయనకు మొండి చేయి చూపింది. ఈ క్రమంలో అనుచరులతో భేటీ అయ్యారు. అనుచరుల కోరిక మేరకు కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నాగర్‌కర్నూల్ భవిష్యత్ కోసం బిఆర్ఎస్‌లో చేరుతున్నానని, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డితో కలిసి పనిచేస్తానని తెలిపారు. సిఎం కెసిఆర్‌ను నాగం కలువడం ప్రాధాన్యత సంతరించుకుంది.
ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఒక్కొక్కరుగా సీనియర్ నేతలు ఆ పార్టీని వీడారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎంతో బలమైన నేతగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ సమక్షంలో ఆదివారం మధ్యాహ్నం చేరారు. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆయనను కెటిఆర్ ఆహ్వానించారు. తర్వాత సాయంత్రం మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ బిఆర్ఎస్‌లో చేరారు. ఆయన నేరుగా తెలంగాణ భవన్‌కు వచ్చి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి అనుమతితో బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. తెలంగాణ సాధించాక గతంలోఅనివార్య కారణాల వల్ల పార్టీ వీడానని, ఇప్పుడు సొంత ఇంటికి వచ్చినట్లు ఉందన్నారు. సిట్టింగ్‌లలో ముదిరాజ్‌లు లేనందునే ముదిరాజ్‌లకు టికెట్ రాలేదని మరో కారణం లేదన్నారు. ఆయనకు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

మెదక్‌లో ఆదివారం నిర్వహించిన బస్సు యాత్రలో ప్రసంగిస్తున్న ఖర్గే. చిత్రంలో రేవంత్ తదితరులు

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

≫ ఇచ్చిందని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విజయభేరి సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ తమతో కలిసి పనిచేస్తానని మాట ఇచ్చి మొదటగా మాట తప్పారని, అక్కడి నుండి ఇప్పటి వరకు అన్ని అబద్ధాలు, మోసాలతోనే తెలంగాణలో పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందని, కర్ణాటకలో ఐదు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టడంలో విజయవంతమైందని, అలాగే ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకొని విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు లక్షల మంది కార్మికులకు ఉపాధిగా అనేక ఫ్యాక్టరీలు అందులో భాగంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ లలాంటి పెద్దపెద్ద ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ప్రతి సభలో బై బై కేసీఆర్ అనే మాటతోనే తన ప్రసంగాన్ని మొదలు పెట్టి ఆ మాటలతో ఆ మాటతోనే ప్రసంగాన్ని పూర్తి చేశానని, ఈ 30 రోజులు ప్రచార సభల్లో ప్రజలందరికీ ఈ మాటే చెబుతూ చైతన్యవంతులను చేస్తానని, కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తెస్తానని ప్రజలను పదిహేను సంవత్సరాలు మభ్యపెట్టి సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ గద్దెపై తాను, తన కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని తామే తెచ్చినట్టుగా ప్రచారం చేసుకున్నారని, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణను అవమానించారని, నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నీళ్లను అందివ్వలేక, నిధులను తేలేక, నియామకాలు జరుపక అనేక మోసాలకు, అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయల స్కామ్‌లు చేస్తూ ఎంతో ఎత్తుకు ఎదిగారన్నారు. కేసీఆర్ పాలన అంతమయ్యే రోజులు వచ్చాయని, బీసీ బంధు, రైతుబంధు, ఎస్సీ బంధుల పేరిట అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, రేషన్ కార్డులను ఇవ్వడంలో పది సంవత్సరాలు జాప్యం జరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లోపూ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిస్తామని చెప్పిన కేసీఆర్ వంద సంవత్సరాలైనా తెరిపించడని అన్నారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మైనంపల్లి రోహిత్ రావు, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక అభ్యర్థిగా చెరుకు ముత్యంరెడ్డిలను భారీ మోజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులనే కాకుండా ఇతర పార్టీల నాయకులను కూడా సంతలో పశువుల వలే కోట్లాడి రూపాయలు పోస్తూ కొనుగోలు చేస్తున్నారని, ఈ కోట్లాది రూపాయలను వెచ్చింది ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే ప్రజలు ఆదరించేవారని, ప్రజాదరణ తక్కువై ప్రజలను మభ్యపెట్టి ఇంకా ఎన్ని రోజులు గడపలేరని, కేసీఆర్‌కు రెస్ట్ ఇచ్చే సమయం వచ్చిందని, నవంబర్ 30న ఓటు అనే ఆయుధంతో కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కు సాగనంపాలని, చిన్న వయస్సులోనే కోట్ల రూపాయల సంపాదన, వ్యాపారాలు వదిలి రాజకీయ జీవితాన్ని ప్రారంభించదలచిన మైనంపల్లి రోహిత్‌కు భవిష్యత్తులో మంచి రాజకీయ భవిష్యత్తు ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే అసలు తన స్వంత తెలివితో పనిచేస్తుందా, లేదా ప్రక్కనున్న సిద్ధిపేటకు చెందిన మంత్రి హరీష్‌రావు తెలివితో పనిచేస్తుందా, జిల్లా కేంద్రంలోని ఇప్పటివరకు 18 కార్యాలయాలను తరలించినా దిక్కుమొక్కు లేకుండా వారికి ఊడిగం చేస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి హరీష్‌రావు, దేవేందర్‌రెడ్డిలు చేసిన అవినీతికి జైలు కూడు తినిపిస్తామన్నారు. ఈ ప్రచార సభలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నర్సాపూర్‌లో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన చిలుముల సుహాసినిరెడ్డి, నాయకులు సుప్రభాతరావు, చందన ప్రశాంత్‌రెడ్డి, గంగా నరేందర్, జీవన్‌రావు, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారెంటీలతోనే పేదల సంక్షేమం

≫ ఎద్దేవచేశారు.అవసరం ఉన్నప్పుడు పాదాలు మొక్కారని, గ్రూపు ఫోటోలుదిగారిని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటు సమయంలో కాంగ్రెస్‌ను మోసం చేసిన వారు,ప్రస్తుతం ఆదికారం అనుభవిస్తున్నారని అరోపించారు.మిగుల బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రంను అప్పుల పాలుచేశారని అరోపించారు.కర్ణాటక రాష్ట్రంలోని పథకాల ఆమలు గురించి ప్రశ్నించే వారికోసం, అక్కడ పరిశీలించడానికి బస్సును సిద్దంచేయండి అందులో సగం కాంగ్రెస్,సగం ప్రశ్నించేవారితో ప్రయాణానికి ఏర్పాట్లు సిద్దంచేయాలని రేవంత్‌రెడ్డిని మల్లికార్జున ఖర్గే సూచించారు.కర్ణాటకలో ఆరుగ్యారంటీ పథకాలు ఆమలవుతూన్నాయని అన్నారు.తెలంగాణలో కూడ సమర్థ వంతంగా ఆమలు చేస్తామని అన్నారు.కాంగ్రేస్‌పార్టీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తే,ప్రతిపక్షాలు పరిశ్రమలను అమ్ముకుంటున్నాయని ఆరోపించారు.బెజిపికి బిఆర్ఎస్ బిటీమ్ అని ఖర్గే అరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సంవత్సరానికి 2కోట్లు ఉద్యోగాల పేరుతో మోసం చేసిందని అన్నారు. ఇప్పటికి 18కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా 5వేలలోపు ఉద్యోగాలు ఇచ్చి,అధిక ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. నియమక పత్రాలు ప్రధానమంత్రి ఇవ్వడం మరోవిశేషమని అన్నారు.ప్రధాని మోడి మాటాలతో ప్రజలను మోసం చేస్తున్నాడని,వారి మాటాలు నమ్మవద్దని ఖర్గే అన్నారు.సమావేశంలో కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు వి.హన్మంతరావు,అందోల్ కాంగ్రెస్ అభ్యర్తి దామోదర్‌రాజనరసింహ,సురేష్‌షేట్కార్,బట్టీ విక్రమార్క,శ్రీధర్ బాబు, జెట్టి కుసుమకుమార్,జిల్లాపార్టీ అధ్యక్షురాలు నిర్మాలజగ్గారెడ్డి,తోపాజి అనంతకిషన్, తదితరులు పాల్గోన్నారు. ఈసమావేశంలో సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలోని కొంగాపూర్ ఎంపిపి మనోజ్‌రెడ్డి మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రేస్‌పార్టీలో చేశారు. బిఎస్‌పి నేత సుదర్శన్ కూడ పార్టీలో చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 30-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ రా.10.23, భరణి ఉ.7.43,
వ.సా.4.21-5.34,
దు.ము.12.14-1.00, 2) మ.2.32-3.18
శుభసమయం ఉ.6.00-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. కాంట్రాక్టులు దక్కించుకొంటారు.

**వృషభం :** సోదరుల నుండి శుభఆహ్వానాలు అందుతాయి. వాహనయోగం. ఆహ్వానాలు.

**మిథునం :** ప్రయాణాలు రద్దు చేసుకొంటారు. శ్రమ ఫలిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వాహన కొనుగోలు. వాహన యోగం.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కన్య :** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**తుల :** వ్యాపారాలు అభివృద్ధి బాటలో సాగుతాయి. భూముల అమ్మకాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆదాయం మరింతగా పెరుగుతుంది.

**ధనుస్సు :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వస్తు లాభం.

**మకరం :** వృత్తి ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**కుంభం :** నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వాటిని ఉపయోగించుకుంటారు.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి. దైవదర్శం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అయోమయం

≫ కాసాని జ్ఞానేశ్వర్ సమావేశమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయొద్దంటూ పార్టీ హైకమాండ్ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన నేతలకు వివరించారు. కానీ, తెలంగాణ టిడిపి నేతలు ససేమిరా అన్నారు. దీంతో ఎన్నికల్లో పోటీ వద్దన్న పార్టీ నిర్ణయంపై టిడిపి నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికల బరిలో దిగాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో కాసాని జ్ఞానేశ్వర్ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నారు. అటు పార్టీ హైకమాండ్ ఆదేశాలను దాటి వెళ్లలేక, ఇటు పార్టీ నేతలను బుజ్జగించలేక భావోద్వేగానికి గురయ్యారు. ఎన్నికల్లో పోటీపై మరోసారి పార్టీ హైకమాండ్‌తో చర్చిస్తానని తెలంగాణ టిడిపి నేతలకు కాసాని సర్దిచెప్పారు. మొత్తంగా తెలంగాణలో టిడిపి పోటీ చేసే పరిస్థితి లేదని, అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందేనని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.

# షర్మిల పోటీ

≫ నిర్వహించారు. పాలేరులో వైఎస్సార్ జెండా ఎగురవేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అందులో భాగంగానే విస్తృత స్థాయిలో ప్రచారాన్ని నిర్వహించాలని, పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గెలుపుకు అవస రమైన మేర చర్యలుతీసుకోవాలని పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా వైఎస్ షర్మిలను అధిక మెజారిటీతో గెలిపిస్తామని బూత్ స్థాయి కార్యకర్తలతో తీర్మానం చేయించారు. కాగా షర్మిల నవంబరు 4వ తేదిన నామినేషన్ వేయనున్నారు. నవంబరు 1వ తేది నుంచి ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ప్రచారంలో వైఎస్సార్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకుని వెళ్లే విధంగా ప్రచారాన్ని నిర్వహించాలని షర్మిల నేతలకు సూచించినట్లు తెలిపారు.

## ఆహ్వానించిన రేవంత్

≫ వివేక్ కాంగ్రెస్‌లో చేరుతారనడానికి బలం చేకూరింది. చెన్నూరులో వివేక్ కుమారుడికి టికెట్టు ఇస్తామని కూడా హామి రేవంత్ ఇచ్చినట్లు తెలిసింది. తెలంగాణలో బిజెపికి వరుస ఇబ్బందికర పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. మునుగోడు అభ్యర్థిగా పోటీచేసి ఓడిన రాజగోపాల్‌రెడ్డి పార్టీమారిన కొద్ది రోజులకే వివేక్‌తో రేవంత్ మంతనాలు జరిపారు. విజయశాంతి కూడా పార్టీకీ దూరంగా వుంటుది.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:29/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 459786
2nd Prize Rs.7000/- 93145
3rd Prize Rs.3500/-
20080 23712 39175 42129 59209
67072 73396 79830 83954 92004
4th Prize Rs.200/-
0845 2877 3079 4487 5404 5566 7596
7802 7968 8281
5th Prize Rs.100/-
1303 1380 4477 4568 5696 5826 7757
8069 9361 9658
6th Prize Rs.50/-
0012 1350 2753 4275 5497 7138 8604
0027 1414 2765 4321 5560 7488 8968
0154 1415 2832 4333 5707 7608 9319
0220 1533 2933 4380 6001 7639 9377
0241 1624 2945 4449 6088 7707 9409
0244 1667 2972 4559 6237 7866 9444
0345 1694 3233 4596 6413 7897 9459
0409 1741 3275 4690 6424 8053 9603
0563 1799 3320 4704 6450 8081 9933
0737 1945 3547 4708 6556 8158 9967
0757 2299 3889 4815 6838 8235
0759 2413 4108 5056 6920 8350
0786 2483 4142 5082 6944 8504
0799 2544 4195 5209 7021 8554
1168 2714 4239 5215 7032 8591

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 937421
2nd Prize Rs.7000/- 58882
3rd Prize Rs.3500/-
04273 12084 14644 27665 33252
46705 79601 93369 95628 96420
4th Prize Rs.200/-
2473 3080 4097 4821 6224 7647 8428
8559 9220 9515
5th Prize Rs.100/-
0895 2261 2450 3282 3520 3524 4289
8216 8727 9217
6th Prize Rs.50/-
0009 1644 3823 5203 6704 7836 9492
0066 1649 3937 5317 6713 7913 9542
0137 1987 3971 5604 6846 8005 9764
0682 2040 3973 5701 6895 8199 9794
0707 2101 4031 5710 6939 8238 9817
0801 2521 4058 6003 7123 8448 9838
0834 2993 4073 6062 7377 8534 9890
0923 3126 4109 6083 7438 8651 9898
1067 3475 4165 6135 7464 8672 9936
1157 3481 4166 6243 7510 8822 9995
1235 3544 4592 6255 7514 8897
1297 3607 4960 6288 7577 8922
1352 3608 4963 6440 7744 9168
1448 3641 4974 6596 7758 9184
1546 3784 5183 6663 7827 9399

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:29/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 676590
2nd Prize Rs.7000/- 79415
3rd Prize Rs.3500/-
04718 12738 29097 32125 33515
44780 54352 58206 75220 76655
4th Prize Rs.200/-
0587 1568 1786 2458 2850 4436 5233
6597 9430 9495
5th Prize Rs.100/-
1098 1833 4242 6571 6761 7164 7476
7960 8024 9409
6th Prize Rs.50/-
0024 2024 2860 4309 6444 7729 9002
0048 2081 2911 4345 6475 7745 9194
0435 2144 2919 4382 6497 7770 9313
0625 2162 2969 4417 6570 7813 9339
0649 2217 3201 4516 6706 8089 9388
0668 2314 3211 4835 6816 8317 9449
0879 2343 3223 5061 6899 8353 9589
0959 2345 3453 5435 6975 8422 9803
1207 2479 3732 5647 6999 8513 9870
1244 2542 3776 5654 7093 8641 9872
1510 2620 3802 5923 7103 8773
1706 2732 3812 6215 7276 8811
1760 2801 3869 6239 7487 8820
1966 2826 4095 6398 7595 8898
1972 2857 4112 6426 7639 9000

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 863775
2nd Prize Rs.7000/- 25228
3rd Prize Rs.3500/-
00945 11907 13877 26199 54928
58482 58572 61954 88384 92082
4th Prize Rs.200/-
1247 1921 4139 4226 4507 5045 5135
5430 5593 7420
5th Prize Rs.100/-
0499 0685 1155 2062 2679 3804 4738
4993 5887 8082
6th Prize Rs.50/-
0024 1805 2981 4632 6027 7531 9155
0178 1908 3208 4666 6063 7548 9156
0234 1920 3304 4674 6341 7601 9214
0295 1962 3425 4783 6379 7688 9336
0316 2099 3541 5017 6411 7727 9386
0363 2108 3592 5126 6586 7729 9542
0534 2187 3904 5290 6753 7871 9728
0711 2227 3943 5418 6809 8295 9801
0737 2266 4154 5443 6859 8312 9879
0799 2412 4269 5446 6915 8413 9958
0856 2523 4397 5482 6982 8584
1052 2671 4413 5737 7029 8670
1329 2793 4444 5929 7150 8837
1371 2881 4454 5950 7319 9069
1401 2968 4506 6002 7409 9070

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:29/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 111921
2nd Prize Rs.7000/- 19943
3rd Prize Rs.3500/-
10165 17194 21753 24139 47854
51096 62630 65308 70980 83756
4th Prize Rs.200/-
1216 1294 1347 2503 2575 2952 5110
6165 6226 8347
5th Prize Rs.100/-
0301 0325 0400 1167 3922 5251 5784
6389 6714 8526
6th Prize Rs.50/-
0187 1593 2949 4693 5796 6908 8649
0230 1641 3071 4750 5841 6934 8778
0422 1731 3093 4852 5876 7035 8798
0483 1951 3187 4985 5953 7073 8883
0752 2001 3327 5003 5956 7101 9106
0814 2069 3466 5115 6101 7156 9137
0903 2107 3484 5161 6120 7318 9553
1061 2211 3508 5259 6200 7836 9610
1155 2286 3699 5269 6276 7995 9666
1157 2331 3707 5351 6420 8162 9801
1274 2351 3863 5387 6693 8214
1440 2567 3944 5467 6735 8500
1508 2700 4350 5641 6744 8515
1548 2852 4450 5716 6827 8594
1570 2931 4587 5782 6832 8635

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 351253
2nd Prize Rs.7000/- 33578
3rd Prize Rs.3500/-
00293 07916 15300 26681 26799
68046 69051 85865 90455 92924
4th Prize Rs.200/-
0441 0667 1433 1960 2096 2583 4046
4530 5497 8636
5th Prize Rs.100/-
0382 1697 2618 5037 5271 6174 6887
8203 9159 9842
6th Prize Rs.50/-
0017 1943 2878 4352 5521 6697 8455
0036 2037 2884 4411 5653 6733 8559
0229 2118 2888 4700 5694 6747 8596
0331 2182 2891 4748 5734 6832 8691
0333 2202 2957 4756 5882 7073 8918
0514 2282 3097 4873 5968 7099 9135
0798 2352 3302 4891 5983 7176 9352
1022 2425 3594 5028 6002 7274 9648
1042 2502 3675 5047 6052 7289 9756
1240 2511 3920 5060 6151 7369 9872
1369 2534 4047 5126 6173 7697
1445 2701 4170 5144 6277 8148
1556 2731 4188 5216 6512 8260
1600 2745 4251 5274 6555 8333
1662 2763 4257 5444 6660 8359

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:29/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 166854
2nd Prize Rs.7000/- 00881
3rd Prize Rs.3500/-
00039 08212 10994 12648 21615
23042 23735 26813 30997 63552
4th Prize Rs.200/-
1302 2140 2810 4790 6025 6590 6846
6954 7447 9668
5th Prize Rs.100/-
3708 4416 4945 5381 6777 6970 8740
9109 9409 9762
6th Prize Rs.50/-
0169 2048 3655 4961 6098 8021 9430
0477 2145 3674 4972 6216 8031 9491
0567 2280 3785 5105 6301 8381 9543
0911 2328 3847 5188 6791 8446 9565
0941 2388 4036 5362 6798 8747 9609
1068 2594 4049 5373 6841 8849 9621
1329 2734 4066 5498 7156 8939 9709
1401 2786 4228 5518 7211 9004 9778
1480 2981 4265 5755 7376 9061 9847
1507 3109 4295 5903 7629 9175 9913
1649 3202 4532 5907 7632 9186
1681 3231 4598 6019 7660 9210
1693 3470 4622 6023 7774 9222
1953 3541 4769 6024 7851 9319
2027 3555 4941 6027 7945 9407

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 173398
2nd Prize Rs.7000/- 42428
3rd Prize Rs.3500/-
01688 11293 29166 31764 31867
37638 55747 59153 75261 89245
4th Prize Rs.200/-
0184 0195 0835 2110 4999 5251 7072
9168 9367 9580
5th Prize Rs.100/-
0826 1239 1302 3260 3679 4855 5900
7195 7985 9725
6th Prize Rs.50/-
0191 2576 3495 5089 6249 7956 8985
0608 2712 3533 5138 6358 8033 9022
0870 2824 3981 5163 6441 8057 9085
0973 2832 4201 5176 6545 8181 9131
1096 2938 4279 5226 6564 8350 9149
1360 3008 4365 5441 6966 8379 9172
1403 3046 4381 5667 7231 8430 9296
1430 3061 4406 5736 7336 8443 9636
1789 3071 4422 5767 7603 8483 9712
1801 3097 4446 5824 7652 8564 9722
1846 3108 4515 5919 7739 8566
1884 3150 4559 6025 7751 8607
2197 3273 4734 6094 7819 8616
2337 3330 4810 6189 7822 8796
2439 3369 4879 6235 7850 8936

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:29/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 154800
2nd Prize Rs.7000/- 69901
3rd Prize Rs.3500/-
13784 20449 21703 23052 41544
46468 66812 68461 81542 86054
4th Prize Rs.200/-
1689 3117 3734 3769 5536 6358 6488
6685 6856 9076
5th Prize Rs.100/-
0979 2573 3242 4881 5360 5388 8193
9201 9522 9603
6th Prize Rs.50/-
0011 1174 2777 4291 6040 7496 9151
0079 1191 2785 4495 6136 7539 9157
0089 1193 2846 4537 6153 7587 9333
0098 1354 2870 4633 6285 7596 9551
0219 1579 2887 4761 6394 7628 9557
0264 1580 2997 4956 6436 7694 9586
0301 1606 3252 5028 6439 7814 9746
0316 1688 3341 5108 6622 7966 9783
0327 1733 3353 5236 6677 7973 9914
0388 1775 3506 5332 6729 8290 9975
0439 1818 3601 5376 6766 8306
0505 2121 3653 5688 6790 8436
0612 2215 3717 5862 7044 8639
0681 2347 4198 5880 7390 8810
0998 2672 4289 5933 7454 8827

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 376773
2nd Prize Rs.7000/- 84800
3rd Prize Rs.3500/-
09989 21279 25575 28735 35959
38562 53209 65518 83156 94189
4th Prize Rs.200/-
1685 1906 3639 3854 6031 6778 7939
8009 8417 8533
5th Prize Rs.100/-
2993 2996 3266 3795 5599 5967 7841
7849 8490 8697
6th Prize Rs.50/-
0130 2294 3069 4118 5882 7562 8977
0612 2311 3127 4291 5897 7742 9021
0694 2373 3225 4409 5924 7872 9138
0755 2379 3235 4489 6113 7901 9145
0803 2464 3491 4578 6205 8014 9430
1192 2611 3536 4583 6360 8114 9463
1284 2612 3548 4920 6373 8124 9597
1511 2621 3589 4949 6647 8156 9729
1516 2735 3748 5098 6674 8204 9740
1567 2767 3834 5157 6797 8287 9830
1805 2801 3849 5193 6804 8328
1832 2869 3879 5422 6904 8432
1856 2909 3912 5476 7000 8465
1970 2918 3996 5661 7460 8711
2159 3060 4047 5687 7537 8784

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:29/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 728805
2nd Prize Rs.7000/- 52381
3rd Prize Rs.3500/-
17508 28152 28322 39543 41366
52963 63934 74596 85338 96950
4th Prize Rs.200/-
1587 1913 3481 3600 3689 4133 5498
7767 8739 8835
5th Prize Rs.100/-
1153 1192 2179 2240 5314 5845 7747
8590 9081 9869
6th Prize Rs.50/-
0120 1226 2879 4442 6522 8182 9022
0152 1259 2987 4713 6683 8202 9186
0420 1348 3261 4954 6689 8382 9197
0580 1539 3303 5102 6858 8436 9466
0649 1834 3382 5122 6990 8445 9570
0861 1861 3395 5130 7097 8596 9699
0884 1920 3450 5280 7104 8674 9727
0994 1959 3474 5441 7349 8701 9838
1029 1969 3819 5702 7439 8708 9923
1044 2136 3930 5984 7561 8758 9990
1052 2268 3977 6065 7619 8780
1075 2375 4072 6067 7743 8817
1130 2567 4155 6097 7796 8837
1151 2623 4250 6176 8058 8900
1223 2725 4259 6296 8125 9004

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 638506
2nd Prize Rs.7000/- 51135
3rd Prize Rs.3500/-
16401 27847 38711 49376 51691
62504 73228 73816 84151 95434
4th Prize Rs.200/-
0850 3724 4950 6240 6717 6759 7361
7844 7855 8888
5th Prize Rs.100/-
0202 1858 1906 2198 7536 7539 7624
9150 9636 9860
6th Prize Rs.50/-
0030 1785 3249 4757 6499 8045 9034
0040 1875 3284 4813 6505 8091 9095
0179 1887 3569 5217 6732 8160 9157
0227 1957 3697 5320 6771 8266 9209
0370 1962 3820 5378 6786 8277 9237
0470 2117 3869 5457 7026 8352 9472
0673 2219 3931 5534 7349 8364 9844
0764 2320 4159 5627 7376 8381 9877
0863 2421 4206 5637 7436 8383 9882
0881 2441 4241 5703 7511 8458 9953
0901 2654 4475 5785 7574 8497
0924 2730 4554 5931 7616 8611
0978 2773 4556 5946 7628 8728
1132 2920 4597 5970 7676 8777
1347 3011 4643 6248 7944 8829

### బిజెపి అభ్యర్థి ఈటల ఎంట్రీతో
# గజ్వేల్‌లో మొదలైన ఎన్నికల వార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: మాజీమంత్రి, ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ గజ్వేల్ నియోజకవర్గంలో ఎంట్రీతో ఎన్నికల వార్ మొదలైంది. బిఆర్ ఎస్‌లో ఉన్నంత కాలం సిఎం కెసిఆర్‌తో సన్నిహితంగా ఉన్న ఈటల రాజేందర్ నాడు అదే సిఎంకు పోటీ దారుడుగా బరిలోకి దిగుతున్నారు. ఈటల రాకతో ఈ సారి గజ్వేల్ నియోజకవర్గం నీదా.. నాదా అన్న రీతిలో పోరు రసవత్తరంగా సాగే పరిస్థితులు కనబడు తున్నా యని ప్రజలు చర్చించుకుం టున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో గజ్వేల్ నుంచి కెసిఆర్ మొదటిసారి పోటీ చేసి విజయం సాధించి సిఎం అయ్యారు. తిరిగి 2018లో జరిగిన ఎన్నికల్లో సైతం సిఎం కెసిఆర్ గజ్వేల్ నుంచి రెండోసారి పోటీచేసి గెలుపొంది సిఎంగా బాధ్యతలు స్వీకరించారు. మూడోసారి ముచ్చటగా సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల సిఎం కెసిఆర్ శామీర్‌పేటలో గజ్వేల్ నియో జకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి మీ అందరీ అశీర్వాదం మరో సారి అందించాలని కోరిన విషయం తెలిసిందే. గజ్వేల్‌ని ఎంతో అభివృద్ధి చేశా..మరింత అభివృద్ధి చేయడంతోపాటు ప్రతి నెలకొమారు మీతో కలిసి సాదక బాదకలు తెలుసు కుంటానని ప్రజాప్రతినిధుల్లో, పార్టీ శ్రేణుల్లో సిఎం కెసిఆర్ కొత్త జోస్ నింపారు. కాగా ఈటల రాజేందర్ మాత్రం తనకు గజ్వేల్ నుంచి చాల యేండ్ల నుంచి అభినవభావ సంబంధాలు ఉన్నాయని..తన వ్యాపారాలు ఇక్కడ నుంచి ప్రారం భించానని ఈసారి నన్ను గెలిపించాలని పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు పిలుపు నిస్తున్నారు. మొత్తం మీద ఈటెల రాజేందర్ ఎంట్రీతో గజ్వేల్ నియోజకవర్గంలో ఎన్ని కల వార్ వేడెక్కుతుంది. గజ్వేల్ నియోజక వర్గంలోని పలువురు బిఆర్ఎస్ మాజీ ప్రతినిధులు గాడిపల్లి భాస్కర్, సత్తయ్య, సురేష్‌గౌడ్, రాంరెడ్డి, సుభాష్‌చంద్ర బోస్, రాంచంద్రాచారిలు అ పార్టీకి రాజీనామా చేసి ఈటెల సమక్షంలో కాషాయపు కండువాలు కప్పుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు జశ్వంత్‌రెడ్డి సైతం అ పార్టీకి రాజీనామా చేసి కాషాయపు తీర్థం పుచ్చుకు న్నారు. దీంతో బిఆర్ఎస్‌కు కొంత మేరకు దెబ్బ తగిలిందని చెప్పక తప్పదు. కాగా కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డిని అ పార్టీ అధిష్టానం బరిలోకి దింపింది. నర్సారెడ్డి సైతం తానేమి తక్కువ కాదన్న రీతిలో ఎన్నికల వార్‌లోకి వెళ్తున్నారు. మొత్తం మీద గజ్వేల్‌లో గతంలో ఎన్నాడు లేనివిధంగా పోరు రస వత్తరంగా సాగే పరిస్థితులు నెలకొన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత సిఎందే

- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : మధుయాష్కిగౌడ్

హైదరాబాద్ (వనస్థలిపురం), అక్టోబరు 29, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అండదం డలతో రెండుసార్లు ఎమ్మెల్యేగా పదవులు అనుభవించి, తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన మనస్త త్వం బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కిగౌడ్ విమర్శించారు. వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికత గురించి మాట్లాడే కేటీఆర్, సుధీర్‌రెడ్డిలు ఎక్కడినుంచి వచ్చి పోటీ చేస్తున్నారో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఎల్బీనగర్ నియోజక వర్గంలోని హాయత్‌నగర్ గడ్డపై పుట్టి పెరిగిన తన గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు కానీ సుధీర్‌రెడ్డికిగానీ లేదన్నారు. తెలంగాణ ఉద్య మంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసినప్పుడు కేటీఆర్, సుధీర్‌రెడ్డి ఎక్కడ ఉన్నారని మండ పడ్డారు. తెలంగాణ ఏర్పాటుకు తన వంతు కృషి చేశానని తల్లి సోనియా గాంధీకి కల్వకుంట్ల కుటుంబం రుణపడి ఉందన్నారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ నుండి, కేటీఆర్ సిరిసిల్లనుండి పోటీ చేసినప్పుడు స్థానికత గుర్తు రాలేదా అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య దేశంలో పుట్టిన వ్యక్తి ఎక్కడినుండి అయినా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని జ్ఞానం మంత్రికి తెలియదా అని విమర్శించారు. ఎల్బీనగర్లో దౌర్జన్యా లకు, భూకబ్జాలకు, అవినీతికి పాల్పడే సుధీర్‌రెడ్డికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రాష్ట్రాన్ని అవినీతిమయంగా మార్చి కోట్లాది రూపా యల అప్పుల ఊబిలోకి తెచ్చిన కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు నిలదీసే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. తెలంగాణకు ముందు జనం మనం అన్న వీరు గెలిచాక ధనం మనం అంటు న్నారు. ప్రజల గుండెల్లో ఎన్ని బాధలు ఉన్న, ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేద్దామన్నా... ఎవరికీ చెప్పుకోవాలో తెలియని స్థితిలో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఉన్నారని అన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కల్వకుంట్ల అవినీతిని బట్టబయలు చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రాంత బిడ్డగా మీలో ఒకడిగా ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉంటానని, ప్రజల ఆశీర్వదించి అవకాశం ఇస్తే అవినీతిలేని నియో జకవర్గంగా ఎల్బీనగర్‌ను తీర్చిదిద్దుతానన్నారు. ఈ సమావేశంలో లింగోజి గూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, నాయ కులు శేఖర్‌గౌడ్, కళ్లెం సుజాతరెడ్డి, వెదిరె యోగేశ్వం రెడ్డి, మకుటం సదాశివుడు, సామ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కిగౌడ్

## కాంగ్రెస్ విజయభేరి బస్సుయాత్రకు బ్రేక్

హైదరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త: కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న విజయభేరి బస్సు యాత్ర తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోమవారం భువనగిరి పార్లమెంటు పరిధిలో జనగామ, ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర నిర్వహించాల్సి వుంది. అనివార్య కారణాలతో యాత్రను వాయిదా వేస్తున్నామనని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామన్న విషయం తరువాత తెలియజేస్తామని వివరించారు. అయితే అనివార్యకారణాల వల్లనే యాత్ర వాయిదా వేసినట్లు చెబుతున్నప్పటికి టికెట్టురాని నాయకులు తీవ్రంగా స్పందిస్తుండడం,కొందరు రాజీనామాలు చేస్తుండటంతో ముందుగా వాటిని నివారించాలని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది. సోమవారం యాత్రలో పాల్గొనాల్సి న ముఖ్యఅతిథి రాష్ట్ర పర్యటన షెడ్యూల్ ఖరారు కాకపోవడం వల్ల కూడా వాయిదా వేశారని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో జగ్గారెడ్డిది కీలక పాత్ర

- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ అక్టోబరు 29, ప్రభాతవార్త: రాబోయో అసెంబ్లీ ఎన్నికల అనం తరం ఏర్పాటు కాబోయో కాంగ్రెస్ ప్రభుత్వంలో జగ్గారెడ్డి కీలక పాత్ర పోషించే నాయకుడని తెలంగాణపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పెర్కోన్నారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ విజయబేరి యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఆమలవుతున్న పథకాలపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కిరాయి పనుషులతో దుష్ప్రచారం చేస్తూందని, స్థానికులు నిలదీయడంతో అసలు విషయ బయటపడిందని అన్నారు. సిఎం కెసిఆర్‌కు సూటిగా సవాల విసురు తున్న మా కర్ణాటక ఉపముఖ్యమంత్రి విసిరిన సవాల్‌కు సిద్దామా అని ప్రశ్నిం చారు. కెసిఆర్ అవినీతిపై విచార జరిపితే కెసిఆర్‌కు కుక్కకూడే గతి అవుతుందని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. లక్ష కోట్లతో నిర్మాణం చేసిన మెడిగడ్డ ప్రభుత్వ అవినీతికి నిదర్శనంగా నిలిచిందని గుర్తుచేశారు.కర్ణాటక గ్యారంటి స్కీమ్‌ల అమలును పరిశీలించడానికి, కాంగ్రెస్‌పార్టీ బస్సు సిద్ధంగా ఉందని, తీసు కొని ప్రగతిభవన్‌కు రవాల్నా, ఫామ్‌హౌజ్‌కు రావాల్నా అంటూ ప్రశ్నించారు.అదే బస్సు లో మేడిగడ్డ బ్యారేజిని పరిశీలించి, కర్ణాటకకు పోదామని సవాల్ విసిరారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు గడిచినా, తెలంగాణ ప్రజా ఆకాంక్షలు నెరవేరలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగులకు నిరేద్యోగబృతి, దళీతులకు 3ఎకరాలు భూమి, మహిళా సంఘాలకు పావాల వడ్డీకాలేదని, డబుల్‌బెడ్‌రూమ్‌లు, లక్ష ఎకరాలకు సాగునీరు, 12శాతం రిజర్వేషన్ల ఆమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఆరు గ్యారంటీ స్కీమ్‌లు ఖచ్చితంగా ఆమలుచేస్తామని హామీ ఇచ్చారు. జగ్గారెడ్డిని యాభైవేల మెజారిటితో గెలిపించాలని కోరారు. సమావేశానికి ముందు మల్లికార్జునఖర్గేను హెలిప్యాడ్ నుండి పాతబస్టాండ్ గంజీమైదాన్ వరకు బైకుర్యాలీతో స్వాగతం పలికారు.



ఆదివారం సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

# వర్గీకరణకు మద్దతిచ్చే పార్టీలకే మా మద్దతు

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 29, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపే పార్టీలకే తమమద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్పష్టం చేశారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 18న, హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభ దేశంలోనే గుర్తుండిపోయేలా నిర్వహిస్తామని అన్నారు.

దేశంలోని ఎస్సీ ఉపకులాల వారందరు హాజరవుతారని అన్నారు. తమ మహాసభలోపు రాజకీయపార్టీలు ఎస్సీ వర్గీకరణ ఆమలుపై తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తమ వైఖరి తెలియ జేస్తామని అన్నారు.

ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్‌లు స్వయంగా ఇచ్చిన హామీల అమలులో శ్రద్ధ చూపడం లేదని ఆదారలను చూపిం చారు.

# రెండో రోజు సెట్ పరీక్షల్లో 76 శాతం హాజరు

**నేడు ముగియనున్న పరీక్షలు**
**40,838 మంది దరఖాస్తు**
**సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ**

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం ప్రారంభమైన పరీక్షలు నేటి(సోమవారం)తో ముగియనున్నాయి. రెండో రోజైన ఆదివారం కామర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, సోషియాలజీ మరియు ఉర్దూ విభాగాల్లో మొదటి సెషన్‌లో పరీక్షలు జరిగినట్లు అధికారులు తెలిపారు.

ఉదయం 33 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఉదయం సెషన్‌కు 77.66 శాతం విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ పరీటలు 32 పరీక్షా కేంద్రాల్లట జరిగాయని టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సెషన్ పరీక్షకు 75.80 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రోజుకు 2 సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు.

# ఎడ్‌సెట్ రెండో విడతలో 6,223 సీట్ల కేటాయింపు

**నేటి నుంచే క్లాసులు ప్రారంభం**

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించిన ఎడ్‌సెట్-2023 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడత సీట్ల కేటాయింపు చేశారు. రెండో విడత, ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపులో 6223 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రెండో విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి ఈ నెల 16 నుంచి 19 వరకు దరఖాస్తులను స్వీకరించి.. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. అర్హులైన అభ్యర్థుల లిస్టును ఈ నెల 20న ప్రకటించి కరక్షన్స్‌కు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లకు 21, 22 తేదిల్లో అవకాశం కల్పించారు. 23న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్ కల్పించారు. ఆదివారం ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేశారు. ఎడ్‌సెట్‌లో ప్రస్తుతం 9,593 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో 6223 మందికి సీట్లను కేటాయించారు. 8,338 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్‌బాబు ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో 13,405 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. 14,267 సీట్లు అందుబాటులో ఉన్నాయి.. అందులో 9417 సీట్లు కేటాయించారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారిలో 4674 మంది కాలేజీల్లో రిపోర్టింగ్ చేసినట్టు అధికారులు తెలిపారు. సీటు పొందిన విద్యార్థులు నేటి(సోమవారం) నుంచి నవంబర్ 4 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో చేరాల్సి ఉంటుందని.. కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసిన అనంతరం సీటును కన్ఫర్మేషన్ చేస్తారని తెలిపారు. అందుకు సంబంధించిన సమాచారం అభ్యర్థుల మొబైల్స్‌కు వస్తుందని తెలిపారు. నేటి నుంచే 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించిన క్లాసులు ప్రారంభం కానున్నాయి.



# నవంబరు 12న దీపావళి ఆస్థానం

**17న నాగుల చవితి**


తిరుమల,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమలకొండపై దేవదేవుడు వేంకటేశ్వర స్వామి ఆలయంలో నవంబరు 12వతేదీ ఆదివారం దీపా వళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్ని ధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధార ణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరు 12వతేదీ ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్స వ మూర్తు లకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయం లోపల ఘంటామండపంలో ఉత్స వమూర్తులను, విశ్వక్సే నులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్స వమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు (మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**17న నాగులచవితి,పెద్దశేషవాహనం:**

దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వది నాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా 17వ తేదీ శుక్రవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవాహన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

# జై సిబిఎన్ నినాదాలతో మార్మోగిన గచ్చిబౌలి స్టేడియం

**ఆకట్టుకున్న రాక్‌బ్యాండ్ మ్యూజిక్**



చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 29, ప్రభాతవార్త: జై సిబిఎన్ అంటూ ఆది వారం గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియం మారుమ్రోగింది. చంద్ర బాబుకు మద్దతుగా, హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ సిబిఎన్ గ్రాటి ట్యూడ్ పేరిట గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడు అభిమానులు, ఐటి ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐ యామ్ విత్ సిబిఎన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాక్‌బ్యాండ్ మ్యూజిక్ సంగీత విభావరి ఆలరించింది. అంతకుముందు ఐయామ్ విత్ సిబిఎన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తు గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియం ట్రాక్ మీద మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. హైటెక్‌సిటీ సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఐటిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి పార్లమెంటు సభ్యుడు రఘురామక్రిష్ణం రాజు, మాజీ ఎంపి, నటుడు మురళీమోహన్, శేరి లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరి లింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, మాజీ ఇంటలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, సినీ నిర్మాత బండ్ల గణేష్, టిడిపి నాయకులు మహాసేన రాజేష్, నటుడు, ఎమ్మెల్యే బాలక్రిష్ణ సతీమణి వసుందర, కుమార్తె తేజస్వీని, బాలక్రిష్ణ కుటుంబ సభ్యులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులు విజన్ 2020తో హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టినందుకు కృతజ్ఞత తెలుపుతూ ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సైబరాబాద్ నిర్మాణంలో చంద్రబాబు నాయుడు పాత్రను వివరిస్తూ రాక్ బ్యాండ్‌లు ప్రదర్శించిన సంగీత విభావరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న నటుడు, మాజీ ఎంపి మురళీమోహన్ మాట్లాడుతూ హైటెక్‌సిటీ నిర్మాణంతో ఎంతోమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడిదని అన్నారు.

సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా చంద్రబాబుకు కృతజ్ఞత తెలుపాల్సింది పోయి, ఆయనను ఎటువంటి ఆధారాలు లేకుండా జైలులో పెట్టడం హేయమన్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన నాయకుడిని ఎటువంటి వసతులు లేకుండా జైలులో పెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తెలియజేస్తుందన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు ఎటువంటి మచ్చ లేకుండా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐటి ఉద్యోగులు మరోసారి ఇటువంటి కార్యక్రమం నిర్వహించుకోవాలని అభిలాషిం చారు. పలువురు ఐటి ఉద్యోగులు మాట్లాడుతూ నేడు తాము చేస్తున్న ఐటి ఉద్యోగాలు చంద్రబాబు నాయుడు కారణంగానే వచ్చాయని, హైదరాబాద్‌ను ఐటి నగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదని అన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఫార్మా రంగం అభివ ృద్ధికి ఎంతో కృషి చేశారని, సిబిఎన్ కృషి కారణంగానే నేడు హైదరాబాద్ కోవిడ్ వ్యాక్సిన్‌ను తయారుచేసే విధంగా అభివృద్ధి చెందిందని అన్నారు.

### 'పేలింక్ ఎస్ఎంఎస్' చెల్లింపులతో
# సామాన్యభక్తులకు సులభతర సేవలు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:దేశవిదేశాల్లోని సామాన్యభక్తులు కూడా తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరుడ్ని మరింత దగ్గరగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానమ్ తీసుకువచ్చిన ఆఫ్‌లైన్ లక్కీడిప్ విధానంలో సేవాటిక్కెట్ పొందిన భక్తులు ఆన్‌లైన్‌లో "పేలింక్"ఎస్ఎంఎస్ ద్వారా నగదు చెల్లిస్తుండటంతో వెసలుబాటు లభించింది. ఆఫ్‌లైన్‌లోతిరుమలలో లక్కీడిప్‌లో ప్రతిరోజూ ఆయారోజులకు సంబంధించి కేటాయించే సేవాటిక్కెట్లను పొందిన భక్తులు అదేరోజు రాత్రి 8గంటల లోపు సిఆర్‌ఒ వద్ద కౌంటర్‌లోనే నగదు చెల్లించి టిక్కెట్ పొందాల్సి ఉంది. దీనివల్ల అదృష్టం కొద్దీ సేవా టిక్కెట్ పొందిన భక్తులు సకాలంలో టిక్కెట్ తీసుకోకపోతే రద్దయ్యేవి. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సామాన్యభక్తులకు మరింతసులభతరంగా లక్కీడిప్ సేవా టిక్కెట్లు పొందడానికి నూతన విధానం అమలుచేస్తూ ఆన్‌లైన్‌లోనే ఆ సేవాటిక్కెట్ ధరను చెల్లించి టిక్కెట్ ప్రింట్ తీసుకుని మరుసటిరోజు ఉదయం సంబంధిత సేవకు హాజరయ్యేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానం సామాన్యభక్తులకు మరింత సులభతర సేవగా మారింది. తిరుమలలోని సిఆర్‌ఒ కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ సుప్రభాతం, కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకారసేవ,డోలోత్సవం సేవలకు పరిమితంగా ఆయా రోజుల్లో లభ్యతను బట్టి టిక్కెట్లు విడుదల చేస్తారు.

వార్త


మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.

-గ్రేషియన్

# వీరిది పోరాటం.. వారిది ఆరాటం!

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లుగా సాకుతానన్నట్లు కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి ఉంది. శిక్షణా తరగతులంటారు, ధర్నాలంటారు, రాస్తారోకోలంటారు, ఛలో కార్యక్రమాలంటారు, నేతల సమావేశాలకు జనాన్ని తీసుకురావాలంటారు ఇలా ఒక్కటేమిటి ఏదోఒక కార్యక్రమంతో పనిభారం పెడుతూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా జీతభత్యం లేని ఈసేవలు ఎన్నాళ్లనుకునే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. అందుకే అన్ని పార్టీల్లోనూ కార్యకర్తలు దిగువ స్థాయికి తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఒక పదవి రాకుండాపోతుందా?అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు నాయకులు కరవై కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్ద పెద్ద పదవులకు ఎదిగారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ మరెందరో కార్యకర్తలు నాయకులుగా ఉద్భవించారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందినవారు ఎందరో కీలకమైన మంత్రిపదవులను చేపట్టి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ఎంతో పేరు తెచ్చుకున్నారు. అంతెందుకు తెలంగాణ పోరులో అలుపెరగని పోరాటం చేసి ఎందరో సామాన్య కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత శాసనసభ్యులుగా, మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ రాను రాను పరిస్థితులు మారిపోతున్నాయి. ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానాలతో పదవులకు ఎంపిక చేసే కాలం చెల్లిపోయింది. ఆర్థికస్తోమత ఉందా? ఖర్చుపెట్టగల శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడి తోకగా, బాకాగా వ్యవహరిస్తున్నారని చూస్తున్నారే తప్ప ప్రజలకు అంకితభావంతో పార్టీ ప్రతిష్టకు కృషి చేసేవారిని పట్టించుకునే రోజులుపోయాయి. రాజకీయం ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడిపెట్టడం, ఆ పెట్టుబడిని రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా విషవలయంగా ఏర్పడింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ వలయంలో నెగ్గుకురాగలుగుతున్నారు. కార్యకర్తలు ఆవైపు కన్నెత్తి చూసే ధైర్యంకూడా చేయలేకపోతున్నారు. దీనికి తోడు ఇప్పుడు మరొక సంప్రదాయం వికృత రూపం దాలుస్తున్నది. వారసులను దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక కుటుంబంలోనే ఇద్దరికి సీట్లు ఇచ్చే సంప్రదాయానికి మంగళం పాడాలని కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్‌లో జరిగిన సమావేశంలో తీర్మానించింది. కానీ ఆ తీర్మానాన్ని కొంతమేరకు పాటించినా పూర్తిగా ఆచరించలేకపోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరగబోతున్న ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన వారికి సీట్లు ఇవ్వని పరిస్థితుల నుంచి తప్పించుకోలేకపోయారు. అంతేకాదు ఇతర పార్టీల్లో ఉన్నవారిని రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానించి ఇద్దరికి టిక్కెట్లు ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీయే కాదు. దాదాపు అన్ని పార్టీలు ఇదే సంప్రదాయంలోనే కొనసాగుతున్నాయి. గెలుపే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. వారసుల రాజకీయం పెరగడంతో కార్యకర్తల్లో నిరాశా నిస్పృహలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో వారసుల ప్రవేశాన్ని చూస్తే ఇక సామాన్య కార్యకర్తలకు శాశ్వతంగా అవకాశాలు ఉండవేమోనన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీనికితోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. ఇది కార్యకర్తలకే కాదు కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా సవాల్‌గా పరిణమిస్తున్నది. కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది పరిస్థితి. మింగలేక, కక్కలేక మానసికంగా నలిగిపోతున్నారు. సినిమా గ్లామర్‌ముందు తమ రాజకీయ అనుభవం, సేవ, ప్రజాసంబంధాలన్నీ దిగదుడుపుగా తయారవుతున్నాయనే ఆందోళన చాలామంది నేతల్లో కన్పిస్తున్నది. మారిన కాలానుగుణంగా రాజకీయాల అర్థం కూడా మారిపోయింది. రాజకీయ పదవుల పరమార్థం, లక్ష్యం, రూటు మారింది. ఎంత సంపాదించారనే చూస్తున్నారు తప్ప ఎలా సంపాదించారనే విషయం పట్టించుకునే పరిస్థితులు కన్పించడంలేదు. లక్ష్మీపుత్రులు పార్టీలోకి వస్తుంటే రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానం పలికి కోరిన టిక్కెట్లు ఇచ్చి అందలమెక్కించే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాల్లో సినిమా గ్లామర్ ఈ రోజు కొత్తగా ప్రారంభమైందని చెప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారపార్టీగా ఉన్న వ్యతిరేకతను తన సినిమా గ్లామర్‌తో కలిపి ప్రజాభిమానాన్ని సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు. అంతకుముందు చాలా మంది సినిమా ప్రముఖులు రాజకీయాల్లోకి ప్రవేశించినా ఒంగోలు పార్లమెంటు స్థానానికి 1967లో కొంగరజగ్గయ్య పోటీ చేసి ఎంపికయ్యారు. అయితే సినిమా గ్లామర్ ఉపయోగించుకొని రాజకీయ రంగంలోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలిని ఆయన పద్యరూపంలో తెనుగీకరించారు. సాహితీ రంగంలో ఆయనకున్న ప్రావీణ్యతను విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటికాంగ్రెస్ నాయకులు కొత్తరఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యంతో టిక్కెట్ కేటాయించారు. ఆయన రాజకీయ ప్రవేశంపట్ల ఆనాడు ఎలాంటి హంగామా, ఆర్భాటాలు లేవు. అలాగే పదవీ అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తమ వారసుడిగా తన కుటుంబ సభ్యులను ఎవ్వరిని ఆ ప్రాంత ప్రజలపై రుద్దేందుకు జగ్గయ్య ప్రయత్నించలేదు. అంతేకాదు తన ఎన్నికల్లో ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌ను రమ్మని కోరలేదు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఎవరిని ఎలా, ఎక్కడ ఉపయోగించుకోవాలనేదే లక్ష్యంగా పార్టీలు అడుగులు వేయడమే దురదృష్టకరం. ఏదిఏమైనా ఎంత కాలమీ కంచిగరుడసేవ అంటూ కార్యకర్తలు నిరాశా నిస్పృహల్లోనే మునిగితేలుతున్నారు.

> ఒక్క శత్రువు కూడా లేని వాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.
>
> 
>
> ఆల్ఫ్రెడ్ టెనిసన్

> స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.
>
> 
>
> చాణక్యుడు

## ప్రజావాక్కు



### విద్యార్థుల పేర్ల తొలగింపు వివాదం

బీహార్ రాష్ట్రంలో పాఠశాలకు హాజరుకాని లక్షలాది మంది విద్యార్థుల పేర్లను పాఠశాల నుంచి తొలగించాలని తీసుకున్న నిర్ణయంపై వివాదం కొనసాగుతుంది. బీహార్‌లో ఉన్న 75వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్ని నెలలుగా హాజరు శాతంతగ్గుతుంది. దీంతో పాఠశాలలను తనిఖీచేసిన విద్యాశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి వరుసగా 15రోజులపాటు పాఠశాలకు హాజరు కాలేకపోయినా, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకున్నా, సంక్షేమ పథకాల లబ్ధికోసం చేరి పాఠశాలకు రాకపోయిన విద్యార్థుల పేర్లను గుర్తించి తొలగించాలని సూచించారు. సర్వే చేసిన అధికారులు దాదాపు 20.6లక్షలమంది పేర్లను తొలగించారు. వీరిలో వచ్చేయేడాది బోర్డు పరీక్షలు రాయాల్సిఉన్న 2.66 లక్షల మందికూడా ఉన్నారు. ఈచర్యను విద్యార్థులు, తల్లి దండ్రులు తప్పుపడుతున్నారు. ఈ విషయంపై పునరాలోచన జరగాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్ల నిర్మాణం వెంటనే జరగాలి

చాలా చోట్ల బిటి రోడ్లనిర్మాణం కోసం కంకర వేసి పెట్టారు. కంకర అలాగే ఉండటంవల్ల ఆరోడ్లపై తిరిగే వాహనాలు దెబ్బతింటున్నాయి. బిటి రోడ్ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి అవి పూర్తిఅయ్యే విధంగాచూడాలి. ప్రజలకు ఎదురవుతున్న అవస్థతలను ప్రభుత్వ యంత్రాంగం గమనించి సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేసి మట్టి రోడ్లు, బిటి రోడ్లుగా అయ్యేవిధంగా చూడాలి. అలాగే చాలాప్రాంతాలలో బిటి రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేస్తే ప్రజలు పడుతున్న అవస్థలుతొలగిపోతాయి. నిత్యంప్రజలు ప్రయాణించేసేరోడ్లను బాగుచేయాల్సిన బాధ్యతప్రభుత్వంపై ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఫార్మసీ రంగంలో లొసుగులు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గతకొన్నేళ్లుగా 1094 నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-ఎన్.రాములు, తిరుపతి

### మూడేళ్లు అయినా మారని ధరణి

సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో అన్ని రాజకీయ పార్టీలు దాన్ని రద్దు చేస్తామని ప్రకటిస్తుంటే, దాన్ని సృష్టించి ఆర్థిక వనరుగా వాడుకుంటున్న అధికార బిఆర్ఎస్ మాత్రం దాని టాపిక్ తీయకుండానే ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం, ప్రచారంచేయడం ఆశ్చర్యంకలిగిస్తోంది. ధరణి ప్రారంభించి మూడేళ్లు అయినా ఇప్పటివరకు ఇంకా 30 సమస్యలతో వెబ్ సైట్ కొట్టుమిట్టాడుతోంది. ధరణిసమస్యలతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ధరణిని ప్రభుత్వం ఆధునీకరించి దానిలోని మాడ్యూల్ తప్పుల్ని సరిదిద్దాలి. లేదంటే పూర్తిగారద్దుచేసి పాతపద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### అప్పు చేసి పప్పు కూడు

తెలంగాణలోఉచితాలు మరీఎక్కువగా ఉన్నాయి. దళితబంధు, రైతుబంధు, ఆ బంధు, ఈబంధు అంటూ రకరకాల బంధుల పేరుతో కెసిఆర్ అందరికి డబ్బులు ఇచ్చేస్తున్నారు. ఇదీకాక సంక్షేమపథకాల కోసం చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. తాము ఉచితాలకు వ్యతిరేకం అని చెబుతూనే బిజెపి కూడా ప్రజలకు తాయిలాలు అందించే ప్రయత్నాలు చేస్తోంది. కెసిఆర్ లానే ఆ పార్టీ కూడా ప్రజలకు డబ్బులను ఇస్తోంది. రైతులకు, మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులువేస్తోంది. సంక్షేమ పథకాలు అందిస్తోంది. ఓట్లకోసమో, అధికారంకోసమో ప్రజలపై ప్రేమ ఉన్నట్టు నటిస్తోంది. ఎన్నికల ముందు ఇబ్బడిముబ్బడిగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. కెసిఆర్ అందరికి అన్ని చిటికెలో అందచేస్తున్నారు. అయితే తమ సొంత డబ్బుతో కాదు. అప్పు చేసి లెక్కలేనన్ని ఉచిత సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం ఇన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఏంటి?

-మిథునం, హైదరాబాద్

### నాయకుల తీరు మారాలి!

నాయకులు అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈ రోజు మీరు అనుభవించే పదవులు శాశ్వతం కాదు. వాటిని అడ్డం పెట్టుకొని, మీ సొంత సొత్తుగా భావించి సామాన్య, పేద ప్రజానీకంపై ఎవరైనా నాయకులు అరాచకాలు చేస్తే అయిన దానికి కానిదానికి వేధింపులకు గురిచేస్తే మాత్రం మీరు ప్రజల దృష్టిలోఒక దౌర్జన్యకారులుగా, అప్రజాస్వామిక శక్తులుగా, అభివృద్ధి నిరోధకులుగా మిగిలిపోతారు అనేది ఎవరు కాదనలేని అక్షర సత్యం. కాబట్టి అలాంటి దయనీయమైన పరిస్థితి రాకుండా ప్రజల ఆధారాభిమానాలు ఎల్లవేళలా లభించాలి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాలక విధానాలతో దిగజారుతున్న వైద్యవిద్య ప్రతిష్ఠ

*ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి. ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది.*



తండ సదానందం

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఆరోగ్యవంతులుగా ఉన్నా వారితోనే ఆరోగ్యవంతమైన సమాజం, తద్వారా దేశాభివృద్ధి పెంపొందించబడుతుంది. అనారోగ్యవంతమైన సమాజంతో దేశాభివృద్ధి మందగిస్తుంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అత్యుత్తమ వైద్యవిద్య విధానం పటిష్టంగా, పక్కాప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినదిగా ఉండాలి. మనదేశంలో వైద్యవిద్య విధానాన్ని చక్కదిద్దేందుకు విధి విధానాలను నియంత్రించేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను 1933లో స్థాపించారు. నీతి ఆయోగ్ సిఫారసుల మేరకు సెప్టెంబర్ 2020లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి జాతీయ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిషన్ ఏర్పాటు నుండి గత విధానాలను సాఫీగా నడుస్తున్న పద్ధతిని తలకిందులు చేసేవిధంగా అనేక అసంబద్ధ విధి విధానాలు ప్రకటించడం, అభాసుపాలవుతూ వెనక్కి తీసుకోవడం తరచుగా జరుగుతుంది. ఈ అసంబద్ధ విధానాలను భరించలేక వైద్య విద్యార్థులు కోర్టుమెట్లు ఎక్కుతున్నారు. దీంతో ప్రతి ప్రక్రియలో జాప్యంపెరిగింది. కొన్నిసార్లు విలువైన విద్యాసంవత్సరాలు కోల్పోవడం జరుగుతుంది. మనదేశంలో 29 రాష్ట్రాలు 8 కేంద్రపాలిత ప్రాంతాలు కలవు. వైద్యవిద్య ప్రవేశాల కోసం గతంలో ఏ రాష్ట్రంవారు, ఆ రాష్ట్ర పరిధిలోనే వారు అనుసరిస్తున్న విద్యావిధానం ప్రకారం సొంతంగా ప్రవేశపరీక్షలు నిర్వహించి, ఆ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రపరిధిలోని రిజర్వేషన్ల ప్రకారం ప్రవేశం కల్పించే వారు. ప్రవేశపరీక్ష స్థానిక భాషలో విద్యార్థులు చదివిన మాధ్యం ప్రకారం ఉండేది. ఈ విధానంలో గ్రామీణ ప్రాంతాల వారుకూడా పోటీపడే అవకాశం ఉండేది. ప్రస్తుతం దేశమంతా ఒకేస్థాయి పరీక్ష నిర్వహించుటకు నీట్ యూజి, నీట్ పిజి పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. నీట్ యూజి పరీక్షలలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వారు రాణించలేకపోతున్నారు. నీట్ కేవలం పట్టణ ప్రాంతాలవారికి అనుకూలంగా ఉందనే విమర్శలు కూడా తలెత్తుతున్నాయి. దీంతోతమిళనాడు రాష్ట్రం నీట్ పరీక్ష నుండి తమను మినహాయించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఆది నుంచి కూడా నీట్ ప్రవేశ పరీక్షను వ్యతిరేకిస్తూ వస్తుంది. ఈ యేడాది నీట్ దరఖాస్తులపరంగా తమిళనాడు మూడో స్థానంలో నిలిచినా ఉత్తీర్ణులైన వారిలో ముఖ్యంగా ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్నవారిలో 30 శాతం మాత్రమే ఉన్నారని, 99 శాతం మంది కోచింగ్ సెంటర్లలో ఫీజులు చెల్లించి శిక్షణ తీసుకున్న వారికే సంవత్సరాల తరబడి కూర్చొని చదివిన వారే ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉందని పరిశీలనలు చెబుతున్నాయి. కనుక నీట్ గ్రామీణ విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేసే విధంగా ప్రతిబంధకంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నీట్ అర్హత సాధించలేక ఎందరో విద్యార్థులు దేశవ్యాప్తంగా బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత విషాదకరం. ఒక తమిళనాడు రాష్ట్రంలోనే నీట్ అర్హత సాధించలేదని ఆందోళనతో తీవ్రఒత్తిడితో 16 మంది ప్రాణాలు తీసుకున్నారని ఆ రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అందువల్ల తమిళనాడు రాష్ట్రాన్ని నీట్ నుండి మినహాయించాలని తీవ్ర ఉద్యమంకొనసాగుతుంది. డిఎంకె ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీట్ ఎగ్జాంపై మద్రాస్‌హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఏకేరాజన్ ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నీట్‌ప్రవేశ పరీక్ష వైద్యవిద్యలో ప్రవేశించేందుకు ఒక గుదిబండగా మారిందని తేల్చివేసింది. నీట్ పాఠ్యాంశాలకు రాష్ట్రబోర్డు ప్రణాళికలకు చాలా వ్యత్యాసం ఉందని, ఇలా వేర్వేరు విధానాల్లో చదవడం కష్టతరమని నీట్ ప్రవేశపరీక్ష సామాజిక న్యాయానికి విరుద్ధంగా నిర్వహిస్తున్నారని, భారతదేశానికి పనికిరాదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నీట్ ప్రవేశపరీక్షను వ్యతిరేకిస్తున్న తరుణంలో నీట్ 2024 పరీక్షకు ఒత్తిడి తగ్గించేందుకని సిలబస్ కుదింపు చేయడం కోస



మెరుపు. నీట్‌పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి కౌన్సిలింగ్ దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉంటుంది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో ప్రభుత్వ కళాశాలలోని సీట్లలో 15 శాతం సీట్లను ఆల్ ఇండియా కోటాలో భర్తీ చేస్తారు. ఈ భర్తీ చేసే విధానం అయోమయంగా, పారదర్శకంగా ఉండడం లేదు. రిజర్వేషన్ల నిబంధనలు సరిగ్గా పాటించడం లేదు. సీట్ల భర్తీకోసం దేశవ్యాప్తంగా వెబ్‌ఆప్షన్స్ పెట్టుకోవడం పెద్ద ప్రహసనం. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. ఏమైనా సందేహాలు ఉంటే వాటిని తీర్చుకునే మార్గం ఏమీ లేదు. కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు వెబ్‌సైట్లుసరిగా పనిచేయకపోయినా విలువైనసమయం, డబ్బు, సీటు అన్ని కోల్పోవల్సివస్తుంది. గత సంవత్సరం ఒబిసిలకు 27శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని, ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పలుమార్లు ప్రధానమంత్రి చెప్పినను పాటించినట్లు కనబడడంలేదు. ఢిల్లీ కేంద్రంగా ఈ కౌన్సిలింగ్ నిర్వహించడంతో ప్రతిభ కలిగిన వారు మంచి ర్యాంక్‌వచ్చినవారు రిజర్వేషన్ ఫలాలను పొందాలనుకున్నవారు సాధ్యపడక ఆల్ ఇండియా కోటాలో మంచి కాలేజీలో సీటు పొందలేకపోతున్నారు. గతంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాలేజీల అనుమతి శాస్త్రీయంగా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే ఆ కాలేజీకి అనుమతినిచ్చి అడ్మిషన్ల ప్రక్రియలో చోటుకల్పించేది. కానీ ప్రస్తుతం జాతీయ వైద్యకమిటీ కాలేజీలకు అనుమతి ఇచ్చే నియ నిబంధనలలో పలు సడలింపునిచ్చింది. గత విధానం ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియకు ముందే తనిఖీచేపట్టి తగిన ప్రమాణాలు నియమనిబంధనలు అనుసరించి అన్ని వసతులు కలిగిన కాలేజీలకే అడ్మిషన్లు చేసుకునే అవకాశంకల్పించేది. కానీ గత విద్యాసంవత్సరం నుండి కాలేజీల నుండి అడ్మిషన్ల ప్రక్రియకు ముందుగా హామీపత్రాలు తీసుకొని అనుమతిస్తారు. అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఆ హామీ పత్రాల మేరకు కాలేజీలో వసతులు ఉన్నాయో లేవో తగినంత మంది ప్రొఫెసర్లు ఉన్నారో లేదో అని పరిశీలించి సరిగ్గా లేనట్లయితే అనుమతి నిరాకరించడం జరుగుతుంది. వాటిలో చేరిన వారిని వేరే కళాశాలలో సర్దుబాటు చేయవలసిందిగాజాతీయ వైద్య కమిషన్ ఆదేశాలు ఇస్తుంది. ఇది చాలా ఇబ్బందికరమైన అంశం. కాలేజీ యాజమాన్యాలు కోర్టుకెక్కుతున్నాయి. మిగతా కళాశాలలో సర్దుబాటు చేయడానికి ఆరోగ్య విశ్వవిద్యాలయాలు తత్సారం చేస్తున్నాయి. కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు చెల్లించిన ఫీజులను చెల్లించడానికి నిరాకరిస్తున్నాయి. పిజి వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా వైద్యవిద్య ప్రతిష్టను దిగజార్చేదిగా ఉండడం ఆశ్చర్యకరం. అన్ని విభాగాల్లోనూ సీట్లు భర్తీ కావడం లేదని 100 శాతం సీట్ల భర్తీ లక్ష్యంగా నీట్ పిజి 2023 కౌన్సిలింగ్ అర్హత సున్నా కటాఫ్‌గా చేయడం జరిగింది. దీంతో 800 మార్కులకు నిర్వహించిన పరీక్షలో ఎటువంటిమార్పులు సంపాదించకపోయినా సీట్ల కోసం కౌన్సిలింగ్‌లో పోటీ పడగలిగే అవకాశం అభ్యర్థికి దక్కింది. దేశంలో కొత్త కాలేజీల ఏర్పాటుకు జనాభాతో లింకు పెట్టడం విడ్డూరం. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 100 సీట్లతో మాత్రమే నూతన మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని నిర్ణయం. దేశవ్యాప్తంగా ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో తీవ్ర కలకలం చెలరేగింది. తెలంగాణలో 3.5 కోట్ల జనాభాకు 3500 సీట్లుమాత్రమే ఉండాలి. కానీ ప్రస్తుతం మనరాష్ట్రంలో 56 ప్రభుత్వ ప్రైవేట్ కాలేజీలలో మొత్తం 8515 ఎంబిబిఎస్‌సీట్లు ఉన్నాయి. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా 74 కాలేజీలు, కర్ణాటకలో70, ఉత్తరప్రదేశ్‌లో 68, మహారాష్ట్రలో 67 కాలేజీలున్నాయి. కనుక ఇక ముందు ఈ రాష్ట్రాలలో కాలేజీలు నెలకొల్పడానికి అనుమతి లభించదు. ఎన్ఎంసి తాజా నిబంధనల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలుగచేస్తుంది. అదనపు మెడిసిన్ సీట్ల అవసరం ఉన్నప్పుడు దానిని తీర్చేందుకు స్తోమత కలిగిన రాష్ట్రాలు ముందుకు వస్తున్నప్పుడు తాజా నిబంధనతో ప్రతిబంధకాలు సృష్టించడం ఎందుకు? ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి. ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది. ●

# నిరుద్యోగులకు భరోసా కల్పించేదెవరు?

ఫిరోజ్ ఖాన్

భయంతోనో, ఒత్తిడితోనో, ఆందోళనతోనో చేసుకునే ఆత్మహత్యలన్నీ సామాజిక హత్యలే అంటాడు ఫ్రెడరిక్ ఎంగెల్స్. దేశంలో, రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు చూస్తుంటే ఇవి నిజమేననిపిస్తున్నది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదు. సరైన సొల్యూషన్స్ చూపించాల్సిన విపక్షాలు, దీన్ని రాజకీయ అంశంగా వాడుకుంటున్నాయి. దీంతో యువతలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. అయితే ఈ సూసైడ్స్‌ను ఆపడానికి, నిరుద్యోగుల్లో భరోసా కల్పించడానికి చేపట్టాల్సిన చర్యలపై మాత్రం సరైన చర్చలు జరగడం లేదు. దేశంలో ప్రతియేడు నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. దీనిపై పార్లమెంట్ స్థాయి సంఘం సైతం ఆందోళన వ్యక్తంచేసింది. రైతుల ఆత్మహత్యలను జాతీయ సంక్షోభంగా అభివర్ణిస్తున్నప్పటికీ విద్యార్థుల మరణాలు మాత్రం ఎవ్వరిదృష్టినీ ఆకర్షించడం లేదని పేర్కొంది. కాగా 1995 తర్వాత నిరుద్యోగుల ఆత్మహత్యలు రెట్టింపయ్యాయి. నేషనల్ రికార్డుబ్యూరో విడుదలచేసిన డేటా ప్రకారం 2019లో దేశవ్యాప్తంగా 1,39,123 మంది ఆత్మహ్యలు చేసుకోగా, వీటిలో 14,019 మంది నిరుద్యోగులే ఉన్నారు. 2018లో 1,34,516 మంది ఆత్మహత్య చేసుకోగా, వీటిలో 12,936 (9.6శాతం) నిరుద్యోగులు ఉన్నారు. 2017లో 1,29,788 మంది ఆత్మహత్య చేసుకున్న వారిలో నిరుద్యోగుల శాతం 8.2 కాగా, 2014లో 7.5 శాతముంది కాగా, 2021లో రైతుల ఆత్మహత్యల సంఖ్య 10,881ఉంటే ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య 13089 ఉందని పార్లమెంట్ స్థాయి సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో 80,039 పోస్టులు ఖాళీలున్నాయని సిఎం ప్రకటించారు. 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించారు. మొత్తంగా ఈ రెండు కలుపుకుని 91,142 పోస్టులు భర్తీ అవుతాయని చెప్పారు. ఆ తర్వాత వరుసగా గ్రూప్స్, టీఆర్టీ, ఎస్ఐ, కానిస్టేబుల్‌సహా వివిధ పోస్టులకు నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ మొదలైంది. పరీక్ష నిర్వహించిన తర్వాత పేపర్‌లీకేజీ కారణంగా గ్రూప్ -1 రద్దయింది. ఆ తర్వాత మరోసారి పరీక్ష నిర్వహించగా, బయోమెట్రిక్ తీసుకోలేదన్న వివాదంతో మరోసారి పరీక్షను రద్దుచేయాలని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-2 పరీక్ష ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడింది. నవంబర్‌లో జరగాల్సిన డిఎస్సీని కూడా వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అన్ని రకాల పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న సుమారు 30 లక్షల మంది నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నది. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి ఆ తర్వాత పట్టించుకోవడం మానేస్తున్నాయి. గత ఎలక్షన్ టైమ్‌లో నిరుద్యోగ యువతకు రూ.3,016 భృతి ఇస్తామని బిఆర్ఎస్ హామీ ఇచ్చింది. 2019-20 బడ్జెట్‌లోరూ.1,810 కోట్లుకేటాయించినా ఆ తర్వాత ఆ హామీని నెరవేర్చలేకపోయింది. దీంతో యువతను ఓటు బ్యాంకుగా చూస్తున్న వివిధ పార్టీలు, ఈ ఎన్నికల సమయంలోనూ అనేక హామీలు ఇస్తున్నా, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అనే మీమాంసలో యువత ఉన్నది. పార్లమెంట్ స్థాయి సంఘం సూచించిన విధంగా పోటీ పరీక్షల్లో విఫలమైనవారికి ప్రభుత్వాలు ప్రత్యేకకౌన్సెలింగ్ సెంటర్లు అందుబాటులో ఉంచితేమంచిది. అలాగే మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేకఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరమున్నది. మరోవైపు ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలు, ధోరణులను కనిపెట్టడానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఏ సమస్యకైనా ఆత్మహత్య అనేది పరిష్కారం కాదని యువతలో నమ్మకం నింపగలిగేది సమాజం మాత్రమే. ●

# త్రిముఖ పోటీలో ఎవరికి ఎవరు బి టీం?

డాక్టర్ తిరునావారి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో రాజకీయ పార్టీల విమర్శలలో బి టీం అనే విమర్శ ప్రధానంగా విస్తృతంగా వినపడుతుంది. ఈసారి ఎన్నికలలో బి టీం అనే ప్రధాన విమర్శనాస్త్రం ఏ పార్టీకి నష్టం చేయబోతుంది, ఏ పార్టీ లాభపడుతుందనే చర్చ కూడా రాజకీయ వర్గాలలో జరుగుతుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ద్విముఖ పోరుజరగడం వలన పెద్దగా ఇలాంటి ఆరోపణలు రాలేదు. కానీ మూడోసారి జరగబోతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖపోరు జరగబోతున్న నేపథ్యంలో గతంలో వినపడిన కోవర్టులు అనే విమర్శస్థానంలో బి టీం అనే విమర్శ గేమ్‌చేంజర్‌గా మారబోతుందా అనే విశ్లేషణలుకూడా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధాన పోటీదారులైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలు ఇప్పటికే ప్రారంభమైన ప్రచారంలో బి టీం అనే విమర్శను పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళుతున్నాయి. మూడు పార్టీలు ఒకరిపై ఒకరు బి టీం అనే ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలలో కూడా ఈ విషయంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. బిఆర్ఎస్‌కి బిజెపికి మధ్య అంతర్గత ఒప్పందం ఉంది. బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపికి బి టీంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లగలిగింది. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ఆరోపణలుఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కుమార్తె కల్వకుంట్ల కవితను అరెస్టు చేయకపోవడానికి ప్రధాన కారణం రెండు పార్టీల మధ్యఉన్న అవగాహన అని కాంగ్రెస్‌పార్టీ ప్రధానంగా ఆరోపిస్తుంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అవగాహనతో పనిచేస్తున్న బిఆర్ఎస్, ఎంఐఎంల బంధాన్ని కూడా చూపెడుతూ బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలో కాంగ్రెస్‌ని ఓడించడానికి ఎంఐఎం భారతీయ జనతాపార్టీకి సహకరించిందనే ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రెండుబిజెపికి బి టీంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు బిఆర్ఎస్, ఎంఐఎంలు బిజెపికి బి టీంగా వ్యవహరిస్తున్నాయి అని బలంగా ప్రచారంచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న బి టీం ఆరోపణలను బిజెపి తిప్పి కొట్టలేకపోతుందనే అభిప్రాయం రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులైన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, వినయ్ నాయర్, సంజయ్ సింగ్‌లను అరెస్టు చేసి కవితను అరెస్టు చేయకపోవడంతో బిజెపిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. అయితే బి టీం ఆరోపణలను తిప్పి కొట్టడానికి గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రాష్ట్రస్థాయిలో పొత్తుపెట్టుకుని ప్రభుత్వాలలో భాగస్వాములైన విషయాలను బయటకు తీస్తూ కాంగ్రెస్ బిఆర్ఎస్, ఎంఐఎం డిఎన్ఏ ఒక్కటే అని బిజెపి విమర్శిస్తుంది. బిఆర్ఎస్‌తో బిజెపి ఎప్పుడు కలిసే అవకాశంలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా పదేపదే ప్రస్తావించాల్సి వస్తుందంటే బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే ఆరోపణ బిజెపిని ఎంత ఉక్కిరిబిక్కిరి చేస్తుందో అర్థంచేసుకోవచ్చు. తెలంగాణ నుండి వచ్చిన డబ్బులతోటే కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలుపులో బిఆర్ఎస్‌సహకరించింది అనే విమర్శలను సాక్షాత్తు ప్రధానమంత్రి చేస్తుండటం విశేషం. బిఆర్ఎస్ బిజెపికి బి టీం అని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు బిఆర్ఎస్ కాంగ్రెస్‌కి బి టీం అని బిజెపి చేస్తున్న ఆరోపణల మధ్య బిఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది. కాబట్టే మేము ఎవరికీ బి టీం కాదు. మేము ప్రజలకి ఏటీం అనే సమాధాన్ని చెప్పే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తుంది. తెలంగాణలో మేమే బలమైన పార్టీ కాబట్టి బిజెపితో కానీ కాంగ్రెస్‌తో కానీ అవగాహనకి రావలసిన అసవరం మాకు లేదని బిఆర్ఎస్ వాదిస్తుంది. రెండు పార్టీలకు సమదూరం పాటిస్తున్నాం కాబట్టే అటు ఎన్డీయే కూటమికి ఇటు ఇండియా కూటమికి దూరంగా ఉంటున్నామని చెబుతూ బి టీం ఆరోపణల నుండి బయటపడటానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. రాహుల్ బి టీం ఆరోపణలను తిప్పి కొట్టే క్రమంలో కాంగ్రెస్ పార్టీకి దేశానికి సి టీం అని బిఆర్ఎస్ విమర్శిస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖ పోరు జరగబోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు బిజెపి, కాంగ్రెస్ మధ్య చేలకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే బలమైన విమర్శని తన రాజకీయ అస్త్రంగా పదేపదే ఉపయోగిస్తుంది. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలకుపైగా అధికారంలో ఉన్న పాలక బిఆర్ఎస్‌పై సహజంగా ప్రజలలో కొంత వ్యతిరేకత ఏర్పడుతుంది. ఆ వ్యతిరేక ఓట్లలో చీలిక ఏర్పడితే మళ్లీ అధికార పార్టీకి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. కాబట్టి కాంగ్రెస్ వేస్తున్న ఎత్తుగడలలో బిటీం కీలకమైంది. ఓటు బిఆర్ఎస్‌కి వేసినా బిజెపికి వేసినా ఒకటే. రెండుపార్టీలు కలిసి పని చేస్తున్నాయి అని ప్రజలలోకి తీసుకుపోగలిగితే మెజార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు తన సొంతం చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందుకే బి టీంని ప్రచారాస్త్రంగా వాడుకుంటుంది. అయితే ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే కర్ణాటక ఎన్నికలలో జనతాదళ్ సెక్యూలర్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని చీల్చలేకపోయింది. కాబట్టి కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాలు పనిచేయలేదని ప్రజలు భావించిన పక్షంలో ఎన్ని పార్టీలు పోటీ చేస్తున్నా ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఓడించడానికి ఎవరైతే బలంగా పనిచేస్తారోవాళ్లకు ఓటు వేసినటువంటి ఉదంతాలను చూశాం. ఇదే విధానం అన్నిసార్లు నిజమవుతుందని కూడా చెప్పలేం. గుజరాత్ ఎన్నికలలో ఆమ్‌ఆద్మీ పార్టీ చీల్చిన ఓట్లతో కాంగ్రెస్‌పార్టీ ఘోరమైన పరాజయాన్ని పొందింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండటానికి వేస్తున్న బి టీం ఎత్తుగడ కూడా ఎంతవరకు ఫలిస్తుందో ఎన్నికల ఫలితాలు వరకు వేచి చూడాల్సిందే. ఎవరు ఎవరికి బి టీం అనే గందరగోళ విషయాన్ని ఏపార్టీ ఏ విధంగా ప్రజలను నమ్మిస్తుంది. కానీ బలమైన త్రిముఖ పోరు జరిగి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ రెండు పార్టీలు కలిసి ముందుకు వస్తాయనేది ఆసక్తికరమైన అంశమే. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిపార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకి కలిసే అవకాశమే లేదు. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనే విషయం కూడా ఆసక్తి రేపుతుంది. బి టీం ఆరోపణలలో కేంద్రంగా మారిన బిఆర్ఎస్ పార్టీ రేపు ప్రభుత్వ ఏర్పాటులో కూడా కీలకంగా మారే అవకాశం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలు పుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సందర్భంలో ఈసారి గెలిచే పార్టీకి రాజకీయంగా అటు రాష్ట్రంలోనూ ఇటు దేశంలోనూ కలిసి వచ్చే అంశమే. ●

# కేరళలో పేలుళ్లు.. ఢిల్లీ, ముంబాయి నగరాలలో హై అలర్ట్

## హైదరాబాద్‌లో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కేరళలో ఒక వర్గాన్ని టార్గెట్ చేసి ఆదివారం ఉదయం జరిగిన వరుస పేలుళ్ల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఆర్థిక రాజధాని ముంబాయిలో హైఅలర్ట్ ప్రకటించారు. ఇజ్రాయిల్‌పై దాడిచేసిన హమాస్ ఉగ్రవాద సంస్థకు అనుకూలంగా కేరళలో శనివారం నాడు ర్యాలీ జరగడం, ఈ ర్యాలీలో గాజా స్ట్రిప్ నుంచి హమాస్ నేత ఒకరు వర్చువల్‌గా మాట్లాడిన మరుసటి రోజే కేరళలో మూడు వరుస పేలుళ్లు సంభవించడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపిం ది. హమాస్‌కు అనుకూలంగా కేరళలో ర్యాలీ జరగడంపై బిజెపితో సహా పలు పార్టీలు విమర్శలు చేయగా దీనిపై కేంద్ర హోం శాఖ ఆరాతీస్తున్న తరుణంలోనే ఈ పే లుళ్లు జరిగాయి. కేరళలోని కొచ్చి నగరానికి పది కిలోమీటర్ల దూరంలో గల కలమస్సెరీ పట్టణంలో జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్, ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఒకవర్గంవారు శుక్రవారం నుంచి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమం ఆదివారంతో ముగియనుండగా చివరి రోజు ప్రార్థనలు ఉదయం తొమ్మిది గంటలకు మొదలు కాగా ఆ సమయంలో రెండువేల మంది వరకు అక్కడ వున్నారు. టిఫిన్ బాక్స్‌లో అమర్చిన ఐఈడీబాంబు ఉదయం తొమ్మిది గంటల 40 నిమిషాల సమయంలో పేలింది. ఈ సమయంలో ఈ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు వేల మంది కళ్లు మూసుకుని ప్రార్థనలు చేస్తున్నారు. ఒకదాని తరువాత ఒకటి వరుసగా మూడు సార్లు పేలుళ్లు సంభవించినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ పేలుళ్లలో మొదటిది తీవ్రంగా వుండగా మిగతా రెండు స్వల్పంగానే వున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా 36 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి తీవ్రంగా వుంది. కాగా ఈ పేలుళ్ల తరువాత కేంద్ర హోంశాఖ ఒక్కసారిగా అప్రమత్తమై జాతీయ దర్యాప్తుసంస్థ అధికారులతో పాటు నేషనల్ సెక్యూరిటీ గార్డులను రంగంలో దింపి విచారణకు ఆదేశించింది. ఈ పేలుడు ఇజ్రాయిల్ దేశస్తులకు వ్యతిరేకంగా జరిగినట్లు కేంద్ర హోంశాఖ అనుమానిస్తోంది. దీంతో ఢిల్లీతో పాటు ముంబాయిలో ఇజ్రాయిల్ దేశస్తులు వుండే ప్రాంతాలలో భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ రెండు నగరాలలో ఇజ్రాయిల్ వాసులు వుండే ప్రాంతాలలో భద్రతను పెంచడంతో పాటు ఆదేశానికి చెందిన వారు ఒంటరిగా బయటకు రావద్దని హెచ్చరించారు. గతంలో గణతంత్ర దినోత్సవం సమయంలో ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం అధికారుల కారువద్ద పేలుడు జరగడం తెలిసిందే. హై సెక్యూరిటీ జోన్‌గా పిలువబడే ఢిల్లీలోని ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు వుండే ప్రాంతంలో జరిగిన ఈ పేలుడు అప్పట్లో సంచలనం రేపింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకున్నా భద్రతా వైఫల్యం వెలుగు చూసింది.

### నిందితుడి లొంగుబాటు

కేరళలో వరుస పేలుళ్ల ఘటనలో నిందితుడు డోమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు. త్రిసూర్ రూరల్‌లోని కొడకరా పోలీసు స్టేషన్‌లో మార్టిన్ ఆదివారం సాయంత్రం లొంగిపోయినట్లు కేరళ శాంతిభద్రతల అదనపు డిజి అజిత్ కుమార్ మీడియాకు తెలిపారు. మార్టిన్ ఇదే ప్రాంతానికి చెందినవాడుగా ఆయన వెల్లడించారు. పేలుళ్లకు తానే బాధ్యుడినని అతను చెప్పాడని అదనపు డిజిపి తెలిపారు.

# 31న మేరా యువభారత్

## దేశవ్యాప్తంగా ప్రారంభం: మన్‌కిబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా యువత కోసం అక్టోబరు 31న దేశవ్యాప్తంగా మేరా యువభారత్ వేదికను ప్రారంభించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిచేందుకు ఇది అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో మాట్లాడారు. గత నెలలో ఢిల్లీలో ఖాదీ దుస్తుల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయని, ఈ నెల పండుగ సీజన్‌లో కూడా దేశవ్యాప్తంగా ప్రజలు అధికసంఖ్యలో ఖాదీ దుస్తులు, స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేశారని ప్రధాని అన్నారు. రాబోయే పండుగలకు కూడా ఇదే స్ఫూర్తితో స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేయాలని దేశ ప్రజలనుకోరారు. లోకల్ ఫర్ వోకల్ నినాదానికి ఇది ఎంతో బలాన్నిస్తుందని మోడీ అభిప్రాయపడ్డారు. దేశంలోని యువత మై భారత్ జిఒవి.ఇన్‌లో తమ పేర్లను తప్పక రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. అక్టోబరు 31న దేశంలో అతిపెద్దసంస్థను ప్రారంభించబోతున్నాం.దాని పేరే మై యంగ్ ఇండియా. దేశాభివృద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాల్లో యువత కీలక పాత్ర పోషించేందుకు మై భారత్ అవకాశాలను కల్పిస్తుంది. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించేందుకు దేశంలోని యువశక్తిని ఏకీకృతం చేయడానికి ఇదో వినూత్న ప్రయత్నం అని ప్రధాని తెలిపారు. అమృత్ కలశ్ యాత్ర పేరుతో ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృత్ వాటిక నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలోని వివిధ గ్రామాల నుంచి ప్రారంభమైన అమృత్‌కలశ్ యాత్ర త్వరలో ఢిల్లీకి చేరుకుంటుందన్నారు. అక్టోబరు 31 మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించాలని దేశ ప్రజలను కోరారు. ఇకపై ప్రతి భారతీయుడు దేశంలోని పర్యాటక స్థలాలకు వెళ్లిన ప్రతిసారి స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గాజాలో రెండో దశకు చేరిన యుద్ధం

## ఇజ్రాయెల్ ఉనికికే ఇది పరీక్ష : ప్రధాని బెంజిమన్ నెతన్యాహు





**జెరూసలేం, అక్టోబరు 29:** గాజాలోని హమాస్ ఉగ్రవాదులపై యుద్ధం రెండో దశకు చేరిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు శనివారం సాయంత్రంప్రకటించారు. భూతల పోరాటం విస్తరణతో హమాస్ స్థావరాలను ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి గాల్లార్ ఆయన వెంట ఉన్నారు. ఈ ఆపరేషన్‌ను ఇజ్రాయెల్ వార్ కెబినెట్, సెక్యూరిటీ కెబినెట్‌ల ఏకాభిప్రాయంతో చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాదు.. బందీలను వెనక్కి తీసుకురావాలన్న తమ లక్ష్యానికి భిన్నంగా భూతల దాడుల ఉండవని చెప్పారు. మా కమాండర్లు, సైనికులు శత్రు భూభాగంలో ఉండి పోరాడుతున్నారు. వారికి దేశం, దేశ నాయకత్వం అండగాఉన్నాయి. మన ఉనికిని కాపాడుకొనేందుకు, ఈ ప్రపంచం నుంచి చెడును తొలగించేందుకు వారు పోరాడుతున్నారు. మానవజాతి కోసం అని కూడా నేను అంటాను. పౌరులను బందీలుగా చేసుకోవడం మానవజాతి పట్ల నేరం. మా సైనికులు యుద్ధ నేరాలకు పాల్పడ్డారనడాన్ని ఆత్మవంచనగా చెబుతాను' అని ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యానించారు. ఇటీవల హమాస్ నాయకులు పిలుపునిచ్చిన ఆల్ ఫర్ ఆల్ డీల్‌పై కూడా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఈ డీల్ ప్రకారం ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలంటే పాలస్తీనా బందీలను విడుదల చేయాలి. దీనిపై నెతన్యాహు మాట్లాడుతూ ఈ విషయమై మేం చర్చిస్తున్నాం' అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. కేబినెట్‌లో చర్చించే ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన అంశాలను ఇక్కడ చెప్పడం భావ్యం కాదన్నారు. అంతేకాదు ఇది ఏ రకంగా ప్రయోజనకరం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ రక్షణమంత్రి గాల్లాంట్ మాట్లాడుతూ తమ ఆపరేషన్ దెబ్బకు గాజాలో భూమి కంపిస్తోందన్నారు. బందీలను వెనక్కి తీసుకురావడానికి ఇజ్రాయెల్ తన ప్రయత్నాలు మొత్తం చేస్తుందన్నారు. అది తమకు తక్కువ ప్రాధాన్యమున్న అంశం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల తీవ్రతకు హమాస్ దిగొచ్చి బందీలను విడుదల చేస్తుందన్నారు. శుక్రవారం రాత్రి భూతలదాడుల్లో భాగంగా ఇజ్రాయెల్ ట్యాంకు, కాంబాట్ ఇంజినీరింగ్ ఫోర్స్, ట్యాంకులు గాజాలోకి ప్రవేశించాయి. శనివారం కూడా అక్కడే ఉన్నాయి. హమాస్ కార్యకలాపాలు జరిపే ప్రాంతాల్లో ఇవి దాడులు చేపట్టాయి.

### గాజాలో ఆకలి కేకలు.. గోదాముల్లో చొరబడుతోన్న వేల మంది నిస్సహాయులు

**గాజా, అక్టోబరు 29:** గాజాను నిర్భంధించిన ఇజ్రాయెల్ దళాలు భూతల దాడులను ఉధృతం చేశాయి. దీంతో దేశం విడిచి బయటకు వెళ్లలేక అక్కడ సురక్షితంగా తలదాచుకోలేక 23 లక్షల మంది గాజా ప్రజలు మూడు వారాలుగా నలిగిపోతున్నారు. ముఖ్యంగా అన్నపానీయాలతోపాటు ఇతర అత్యవసర సామగ్రి లేక అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వీరికి సాయం చేసేందుకు అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు చేసిన గోదాంలలోకి వేల మంది నిస్సహాయులు చొరబడి ఆహార పదార్థాలను తీసుకెళుతున్నారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరు మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న వేల మంది గాజావాసులకు అత్యవసర వస్తువులను పాలస్తీనాలోని ఐక్యరాజ్యసమితికి చెందిన సహాయ, మానవతా విభాగం అందిస్తోంది. దాని ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలను వసతి గృహాలుగా మార్చింది. వీటిల్లో వేల సంఖ్యలో పునరావాసం పొందుతున్నారు. అయితే ఇరువైపుల దాడులతో దిక్కుతోచని స్థితిలో ఉన్న గాజావాసుల కోసం ఈజిప్టు నుంచి పరిమిత స్థాయిలో సాయం అందుతోంది. ఈ క్రమంలో దీనస్థితిని ఎదుర్కొంటున్న వేలాది మంది నిస్సహాయులు గోదాంలలోకి చొరబడి గోధుమలు, పిండి, ఇతర నిత్యావసర వస్తువులు తీసుకెళ్లినట్లు యూఎన్‌ఆర్‌డబ్ల్యుఎ వెల్లడించింది. ఇలా గోదాముల్లోకి చొరబడటం ఆందోళనకర అంశమని, స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందనడానికి ఇది సంకేతమని యూఎన్‌ఆర్‌డబ్ల్యుఎ గాజా డైరెక్టర్ థామస్ వైట్ పేర్కొన్నారు. భయం, ఆందోళన, నిరాశతో ఉన్న గాజావాసుల్లో ఓపిక నశిస్తుందనడానికి ఇది అద్దం పడుతోందన్నారు. ఈజిప్టు నుంచి ట్రక్కుల్లో వస్తోన్న మానవతాసాయం సరిపడ స్థాయిలో లేదని, మార్కెట్లో వీటి నిల్వలు నిండుకుంటున్నాయని అన్నారు. మరోవైపు ప్రత్యేక షెల్టర్లు కిక్కిరిసిపోతున్నాయని, ఒక్కో షెల్టర్లో సాధారణం కంటే 12 రెట్లు ఎక్కువ జనం తలదాచుకుంటున్నారని అన్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య జరుగుతోన్న యుద్ధంలో భారీ స్థాయిలో ప్రాణనష్టం జరుగుతోంది. ఈ రక్తపాతానికి ముగింపు పలకాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ మరోసారి విజప్తి చేశారు. గాజాలో పరిస్థితులు గంట గంటకు క్షీణిస్తున్నాయని అంతర్జాతీయ మానవతా సాయం అవసరమైన వేళ ఇజ్రాయెల్ సైనిక దాడులు పెరగడం పట్ల చింతిస్తున్నానని అన్నారు.

# ప్రజలు చనిపోతున్నారు, చర్చలు జరపండి : బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో



**మిన్స్క్, అక్టోబరు 29:** రష్యా ప్రత్యేక సైనిక చర్య పేరిట కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌పై భీకర దాడులు చేస్తోంది. అదే తీరులో ఉక్రెయిన్ కూడా స్పందిస్తోంది. ఈ యుద్ధంతో ఏ దేశానికి విజయం దక్కదని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా మధ్య కొన్ని నెలలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో ఫలితం తేలని పరిస్థితి నెలకొందని లుకషెంకో అభిప్రాయపడ్డారు. యుద్ధం కారణంగా ఇరుదేశాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. కొన్ని నెలలుగా సాగుతున్న ఈ పోరు ఫలితంగా ఎన్నో సమస్యలు తలెత్తాయి. అయినప్పటికీ, రెండుదేశాలు కూడా హోరాహోరీగా తలపడుతూనే ఉన్నాయి. దీని వల్ల ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ యుద్ధ ఫలితంపై ప్రతిష్టంభన నెలకొంది. ఎవరూ పూర్తిస్థాయిలో పుంజుకోలేరు. కాబట్టి, రెండు దేశాలు కూడా చర్చల ద్వారా రాజీ ఒప్పందం కుదుర్చుకోవాలి అంటూ లుకషెంకో పిలుపునిచ్చారు. యుద్ధం ప్రారంభ సమయంలో బెలారస్ మీదుగా కూడా రష్యా దళాలు ఉక్రెయిన్ వైపు వెళ్లాయి. ఆ సమయంలో తమ సరిహద్దుల నుంచి రష్యా బలగాలను వెనక్కి పంపించేయాలని ఉక్రెయిన్ కోరిందని లుకషెంకో వెల్లడించారు. ఈ అంశంపై కూడా చర్చిస్తామని అన్నారు. ఈ చర్చలకు ఎలాంటి ముందస్తు షరతులు అవసరం లేదన్నారు.



# శ్రీనగర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం: ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు

**శ్రీనగర్, అక్టోబరు 29:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ తెగబడ్డారు. శ్రీనగర్‌లోని ఈద్గా సమీపంలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు జరిపారు. కాగా, ఈ కాల్పుల్లో గాయపడిన ఇన్‌స్పెక్టర్ మస్రూర్ అహ్మద్‌వనిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈగ్దా మైదానంలో పిల్లలతో కలిసి క్రికెట్ ఆడుతుండగా అహ్మద్ వనిపై టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. సమాచారం తెలిసిన వెంటనే ఘటనాస్థలాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈద్గా పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఉగ్రవాదులు కాల్పులకు ఒక పిస్తోల్ వాడినట్లు తెలుస్తోందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కశ్మీర్ జోన్ పోలీసులు ఒక ట్వీట్‌లో తెలిపారు.

# పశ్చిమాసియాలో తాజా స్థితిగతులపై ప్రధాని మోడీ వాకబు

## ఈజిప్టు అధ్యక్షుడితో చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ఇజ్రాయెల్ హమాస్ ఉద్రిక్తతలపై ఉన్న ఆందోళనలను ఈజిప్టు అధ్యక్షుడితో ప్రధానమంత్రి మోడీ పంచుకున్నారు. వీలైనంత త్వరగా శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించాలని ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో రోజురోజుకు దిగజారుతున్న పరిస్థితులు మానవతా సంక్షోభంపై ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసితో ఫోన్‌లో చర్చించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉగ్రవాదం, హింస, సామాన్య పౌరుల మరణాలపై ఇరువురు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో వారు ఈ మేరకు శుక్రవారం చర్చలు జరిపారు. పశ్చిమాసియాలో వెంటనే శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించి స్థిరత్వాన్ని సాధించాల్సిన అవసరం ఉందని మోడీ, ఎల్-సిసి పిలుపునిచ్చారు. తాజా ఉద్రిక్తతల వల్ల ప్రభావితమైన బాధితులకు మానవతా సాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. గాజాలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు ఈజిప్టు అధ్యక్ష కార్యాలయ అధికార ప్రతినిధి తెలిపారు. పరిస్థితులు మరింత దిగజారితే వచ్చే ముప్పుపైనా చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. సామాన్య పౌరుల జీవితాలు, ప్రాంతీయ భద్రతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండనుందో చర్చించినట్లు తెలిపారు. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఆకస్మికంగాదాడి చేసిన విషయం విదితమే. ఈ దాడిలో 1,400మంది మరణించారు. వీరిలో సామాన్యులే అధికమని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ప్రతీకాంగా ఇజ్రాయెల్ సైన్యం కూడా హమాస్ నియంత్రణలో ఉన్న గాజాపై దాడి చేస్తోంది. ఇటీవలి వరకు వైమానిక దాడులు చేసిన ఇజ్రాయెల్ తాజాగా భూతలదాడులనూ ప్రారంభించింది. దీంతో నగర వీధుల్లో ఇరుపక్షాలు ప్రత్యక్షంగా పోరాటం చేస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో తమపౌరులు వేలాది మంది మరణించినట్లు హమాస్ చెబుతోంది. మరోవైపు గాజాకు మానవతా సాయంపై ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. తీర్మానంలో హమాస్ దాడిని ఖండిస్తూ ఎలాంటి ప్రస్తావనలేదని అందుకే ఓటింగ్‌కు గైర్హాజరయ్యామని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గాజాలో మరణాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నాయి. ప్రత్యేకించి పిల్లలు, మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశాయి. మానవతా సంక్షోభాన్ని తప్పనిసరిగా పరిష్కరించాలని పిలుపునిచ్చాయి. మానవతా సాయం కోసం, ఘర్షణలను తగ్గించేందుకు అంతర్జాతీయ సమాజం చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశాయి.

# అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాల అభివృద్ధి!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** అంతరిక్ష అన్వేషణలో భాగంగా శాస్త్రవేత్తలు మరో సరికొత్త విషయాన్ని కను గొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాలను అభివృద్ధి చేసి ఔరా అనిపించారు. అంత రిక్షంలో మానవుల పునరుత్పత్తి సాధ్యపడుతుందా అనే కోణంలో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టామని జపనీస్ శాస్త్రవేత్తల బృందం వెల్లడించింది. 2021 ఆగస్టులో ఓ రాకెట్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి గడ్డకట్టిన స్థితిలో ఉన్న ఎలుక పిండాలను పంపించారు. జపాన్ ఏరోస్పేస్ ఏజెన్సీ బృందం, యమనాశి అడ్వాన్స్‌డ్ బయో టెక్నాలజీ సెంటర్‌కు చెందిన ప్రొఫెసర్ తెరుహికో వకయమా ఆ క్రతువులో పాలు పంచుకున్నారు. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు ప్రత్యేకంగా రూపొందించిన పరికరం సాయంతో ప్రారంభదశలో ఉన్న పిండాలపై మంచును కరిగించి, వాటిని నాలుగు రోజులపాటు అంత రిక్షంలో పెంచారు. మైక్రోగ్రావిటీ పెరిగిన పరి స్థితుల్లోనూ పిండాలు అభివృద్ధి చెందాయి అని శాస్త్ర వేత్తలు తెలిపారు. గురుత్వాకర్షణశక్తి సంతానోత్పత్తిపై గణనీయమైన ప్రభావం చూపబోదని ఈ ప్రయోగం ద్వారా తెలుస్తోందనే అభిప్రాయాన్ని పరిశోధకులు వ్యక్తం చేశారు. వారు విశ్లేషించిన పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌జర్నల్ ఐసైన్సెస్‌లో ప్రచురించారు. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాల డిఎన్ఎ, జన్యువుల పరిస్థితిలో ఎలాంటి గణనీయమైన మార్పులు చోటు చేసుకోలేదని పరిశోధకులు తమ పరిశో ధనా పత్రంలో పేర్కొన్నారు. భూమిపై ఉన్న ప్రయో గశాలలో బ్లాస్టోసిస్ట్‌లను విశ్లేషించిన తరువాత ఈ విషయం నిర్ధారణ అయిందని తెలిపారు. క్షీరదాలు అంతరిక్షంలోనూ అభివృద్ధి చెందగలవని నిరూపించే మొట్టమొదటి అధ్యయనం ఇదేనని యమనాశి యూనివర్సిటీ, నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రికెన్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాలను తిరిగి ఎలుకల్లో ప్రవేశపెడితే పుట్టుక సాధ్యమవుతుందా? లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించాయి. భవిష్య త్తులో చేపట్టబోయే అంతరిక్ష అన్వేషణ యాత్రలకు, కాలనైజేషన్ మిషన్లకు ఈ పరిశోధన ఫలితాలు ఉపయోగపడతాయని తెలిపాయి.

# గాజాకు ఇంటర్నెట్ పునరుద్ధరించవద్దు

## ఎలాన్ మస్క్‌ని హెచ్చరించిన ఇజ్రాయెల్





**జెరూసలెం, అక్టోబర్ 29:** గాజా ఇంటర్నెట్ కనెక్టివిటీ తెగిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. ఇలాంటి సమయంలో ఇజ్రాయెల్ స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కి వార్నింగ్ ఇచ్చింది. గాజాకు స్పేస్‌ఎక్స్ శాటిలైట్‌ల ద్వారా ఇంటర్నెట్ సదుపాయం కల్పించకూడదని లేదంటే స్టార్ లింక్‌తో ఇజ్రాయెల్ ప్రభుత్వం సంబంధాలు తెంచుకుంటుందని హెచ్చరించింది. ఇందుకు సంబంధించిన కామెంట్స్ ఇప్పుడు ఎక్స్‌లో హాట్ టాపిక్ అయ్యాయి. కమ్యూనికేషన్ లింకులను ఉపయోగించుకుని హమాస్ మిలిటెంట్లు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడవచ్చని ఆ దేశ కమ్యూనికేషన్ శాఖ మంత్రి ష్లోమో కర్హి ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ గాజా కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీయడంతో దాదాపు 2.3 మిలియన్ల ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గాజాలో ఇప్పటికే పరిస్థితి దయనీయంగా మారిందని, పరిస్థితి మరింత దిగజార్చకుండ కమ్యూనికేషన్‌ని పురుద్ధరించాలని అంతర్జాతీయ మానవతా సంస్థలు కోరుతున్నాయి. కమ్యూనికేషన్ కట్ అవడం మెడికల్ ఎమర్జెన్సీ నంబర్ 101 పై ప్రభావం చూపుతుందని అన్నారు. తద్వారా వైమానిక దాడులలో గాయపడిన వారికి సహాయం చేయడానికి అంబులెన్స్‌ల రాక ఆలస్యానికి కారణమయ్యి క్షతగాత్రుల ప్రాణాలు పోయే ఛాన్స్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఇజ్రాయెల్ వార్నింగ్ పై ఎలాన్ మస్క్ స్పందించలేదు. గాజా పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ జరిపిన వైమానిక దాడుల్లో గాజా వ్యాప్తంగా ఉన్న కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్నాళ్లుగా కరెంటులేక నీటికి కటకటలాడుతున్న గాజా వాసులకు ఇప్పుడు ఇంటర్నెట్ సదుపాయం నిలిచిపోయింది. సెల్‌ఫోన్లు, ల్యాండ్‌లైన్ ఫోన్లు మూగబోయాయి. ప్రపంచంతో గాజాకు సమాచార వ్యవస్థ కట్ అయింది. గాజాలో శాటిలైట్ ఫోన్లు తప్ప ఎలాంటి కమ్యూనికేషన్ వ్యవస్థ లేదు. ప్రపంచంతో గాజాకు సమాచార సంబంధాలు కట్ అయ్యాయి అని పాలస్తీనా టెలికాం కంపెనీ జవ్వాల్, వెస్ట్‌ఎండ్, గాజాలో అతిపెద్ద సెల్ ఆపరేటర్ పాల్‌టెల్ పేర్కొన్నట్లు సిఎన్ఎస్ ఓ కథనాన్ని ప్రసారం చేసింది. మరోవైపు గాజాలోని కీలక నగరాలు తుడిచిపెట్టుకుపోయాయని, ఆకాశహర్మ్యాలు నేలకూలాయని, అక్కడక్కడా మొండిగోడలే కనిపిస్తున్నాయని పేర్కొంటూ అమెరికాకు చెందిన మ్యాక్సర్ టెక్నాలజీస్ పలు ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది. గాజాలో గ్రౌండ్ వార్‌ను సూత్రప్రాయంగా ప్రారంభించిన ఐడిఎఫ్ పూర్తిస్థాయిలో గాజాలోకి చొచ్చుకువెళ్లేందుకు అనుగుణంగా కమ్యూనికేషన్ వ్యవస్థపై దాడి చేసినట్లు స్పష్టమవుతోంది. 250 టార్గెట్లపై దాడి చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఈ దాడుల్లో హమాస్ ఎయిర్ చీఫ్ ఇసాం అబూ రుక్బే హతమైనట్లు తెలిపింది. హమాస్‌కు చెందిన 150 సొరంగాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి అల్ షిఫాలో హమాస్ కీలక స్థావరం ఉన్నట్లు ఐడిఎఫ్ చెప్పింది. అందుకు సంబంధించిన ఆధారాలను మీడియాకు ఇచ్చింది. ఇజ్రాయెల్‌ను దీటుగా ఎదుర్కొంటామని హమాస్ ప్రకటించింది.తామూ సిద్ధమని అల్ ఖాసమ్ బ్రిగేడ్, పాలస్తీనా రెసిస్టెన్స్ ఫోర్సెస్ ప్రకటించాయి. మరోవైపు హమాస్ కీలకనేత గాజీ అహ్మద్ మాట్లాడుతూ కేవలం ఇజ్రాయెల్ సైన్యాన్ని లక్ష్యంగా చేసుకోవాలకున్నామని చెప్పారు. ఇజ్రాయెల్ సైనికులను మాత్రమే కిడ్నాప్ చేయాలనుకున్నట్లు తెలిపారు. ఈ దాడితో తాము పాలస్తీనా అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చామని వ్యాఖ్యానించారు. కాగా ఇజ్రాయెల్ తన చెరలోని ఖైదీలందరినీ వదిలిపెడితే, తమ వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని హౌస్ సాయుధ దళం ప్రకటించింది. హమాస్ ఇలాంటి షరతులు విధించడం ఇదే తొలిసారి కాదు. ఇజ్రాయెల్ జైళ్లలో ప్రస్తుతం 10 వేల మంది పాలస్తీనియన్లు ఉన్నట్లు అంచనా.

# ఇంటి నుంచే ఓటేసిన 102 యేళ్ల బామ్మ



**ఛత్తీస్‌గఢ్, అక్టోబరు 29:** కాంకేర్ జిల్లాలో 102 యేళ్ల బామ్మ బుధియారి కౌడస్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుని ఇంటి నుంచే ఓటేశారు.ఈ జిల్లాలోని కాంకేర్, అంతాగఢ్, భానుప్రతాప్‌పుర్ నియోజకవర్గాల్లో 306 మంది ఓటర్లు 80ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులు ఉన్నట్లు పోలింగ్ అధికారి శిఖర్ సోనీ తెలిపారు. వీరిలో బుధియారితోపాటు మరో 57 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. చత్తీస్‌గఢ్‌లో నవంబరు 7,17 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. వృద్ధులు, వికలాంగులు ముందుగా తమ ప్రాంత బూత్ లెవర్ అధికారికి సమాచారమిస్తే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయం కల్పిస్తారు. అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఫారం 12డీని అందచేస్తారు. ఓటరు దీన్ని పూరించి తిరిగి బిఎల్‌వోకు అందచేస్తారు. బిఎల్‌వో ఈ దరఖాస్తును ఆర్‌వోకు పంపుతారు. దరఖాస్తు ఆధారంగా వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే పోస్టల్ బ్యాలెట్ పంపిస్తారు. ఇలా ఇంటి వద్దనే ఓటు వేయాలని దరఖాస్తు చేసుకునేవారి ఇంటికి ఎన్నికలసిబ్బంది మొబైల్‌వ్యానులో చేరుకుంటారు. ఇందులో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఓ వీడియోగ్రాఫర్, మరో రక్షణ అధికారి ఉంటారు. ఓటరుకు పోస్టల్ బ్యాలెట్ అందచేశాక అధికారులు నిర్దేశించిన పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటరు రహస్యంగా ఓటువేసి బ్యాలెట్ బాక్సులో వేస్తారు. ఈ వ్యవహారం మొత్తాన్ని వీడియో తీస్తారు. సాధారణ ఎన్నికలకు ఒకరోజుముందుగానే ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తారు.

# మంత్రి హరీశ్‌రావు మాటలు అభ్యంతరకరం

## ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలి

## బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధరావు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే హైదరాబాద్ సంకనాకి పోతుందంటూ మంత్రి హరీశ్‌రావు మాట్లాడిన మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని వ్యాఖ్యానించడం సరి కాదని బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధరావు అన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ దృష్టిసారించాలని అన్నారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డిలతో కలిసి మాట్లాడారు. బిఆర్ ఎస్ ఓడిపోతుందన్నప్పుడు బూతులు మాట్లాడటం బిఆర్ఎస్ నాయకులకు అలవాటేనని, హరీష్‌రావు ఆయన మామ పుట్టుక ముందు నుంచే హైదరాబాద్ నగరం ఉందని చురకలు అంటించారు.

నిజాం కంటే ముందు కూడా హైదరాబాద్ ఉందన్నారు. అనేక సాంస్కృతిక, సాంప్రదయాలకు హైదరాబాద్ కేంద్రమన్నారు. దీనిపై చర్చకు బిఆర్ఎస్ నేతలు రావాలంటూ సవాల్ విసిరారు. హైదరాబాద్ పేరు ప్రతిష్టను బిఆర్ఎస్ దొంగిలిస్తామంటే ప్రజలు ఒప్పుకోరు అన్నారు. తెలంగాణ ప్రజలు కష్టపడితే నగరం ఈ స్థాయికి చేరుకుందన్నారు. టాలివుడ్ సినిమాలకు కేరాఫ్ హైదరాబాద్ అన్నారు. ముంబై కంటే దీటుగా అతి తక్కువ రోజుల్లో సినిమాలకు నిర్మించగలిగే సత్తా టాలివుడ్ ఇండ్రస్టీకి ఉందన్నారు. దీనికి బిఆర్ఎస్‌కు ఏం సంబంధం అన్నారు. జనరిక్ మెడిసిన్ ఉత్పత్తిలో భారతదేశంలో అతి ముఖ్యమైన నగరం హైదరాబాద్ అన్నారు. ఇందులో బిఆర్ఎస్ పాత్ర ఏమిటన్నారు. విశ్వవిద్యాలయాల హబ్‌గా ఉన్న నగరం హైదరాబాద్ మారడంలో బిఆర్ఎసన పాత్రం ఏమిటన్నారు. హమాస్‌కు మద్దతు ఇస్తామంటే భారతదేశంలో అసుదుద్దిన్‌కు స్థానం లేదన్నారు. అసుదుద్దిన్ పాలస్తీనాకు వెళ్లి మద్దతు ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌లో హమాస్ ఉగ్ర సంస్థకు మద్దతుగా ర్యాలీలు తీస్తుంటే కెసిఆర్ ప్రభుత్వం ఆ ర్యాలీలను ప్రోత్సహిస్తోందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు హమాస్‌కు మద్దతిస్తున్న మజ్లీస్ రాజకీయాలకు మద్దతిస్తున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే హమాస్‌కు మద్దతుగా ర్యాలీలు ఉండవన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రపూరితంగా చేసుకుంటున్న పొత్తులు తెలంగాణాకు నష్టం అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. భారతదేశ చరిత్రలో ఈ స్థాయి వెనుకబడిన వర్గాలకు చెందిన నేతలు కేంద్ర మంత్రులుగా లేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలకు చేయూత నిచ్చేందుకు నరేంద్రమోడి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

# అదనపు కలెక్టర్ క్యాంప్ క్లర్క్ అనుమానాస్పద మృతి

**సంగారెడ్డి టౌన్, కొండాపూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి వద్ద సిసి (క్యాంప్ క్లర్క్)గా విధులు



అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన అదనపు కలెక్టర్ క్యాంప్ క్లర్క్ విష్ణువర్ధన్ (ఫైల్)

నిర్వహిస్తున్న గడీల విష్ణువర్ధన్ (44) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం జిల్లాలోని కొండాపూర్ మండలం మల్కాపూర్ పరిధిలో గల తెలంగాణ టౌన్‌షిప్ రాఘవేంద్ర కాలనీకి చెందిన గడీల హర్షవర్ధన్ పూర్తిగా కాలిపోయిన స్థితిలో మల్కాపూర్ శివారులో పట్లోళ్ల మనోజ్‌రెడ్డికి చెందిన బీడు భూమిలో పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ సంగారెడ్డి జిల్లా జాయిం ట్ కలెక్టర్ వద్ద పిఏగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. శనివారం మధ్యాహ్నం నుంచి విష్ణువర్ధన్ ఇంటికి వెళ్లలేదు. విష్ణువర్ధన్‌కు భార్య శివ కృష్ణకుమారి, కుమార్తె వైష్ణవి (18), కుమారుడు హర్షవర్ధన్ (16)లు ఉన్నారు. రాత్రికి భార్య ఫోన్‌చేస్తే విష్ణువర్ధన్ మాట్లాడినట్లు సమా చారం. అనారోగ్య (గుండె ఆపరేషన్) కారణాలతో గత నెల రోజులుగా సెల వుపై ఉన్నట్లు కలెక్టరేట్ కార్యాలయ వర్గాల ద్వార తెలిసింది. ఈ నెల 28న మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో తన కారు (ఎపి 10 బిఎ 3205)పై బయటకు వెళ్లిన విష్ణువర్ధన్ రాత్రికి ఇంటికి రాలేదన్నారు. విష్ణువర్ధన్‌ది హత్యా, ఆత్మహత్యనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలా, అనారోగ్యమంతోనే మృతి చెందాడా అన్న అను మానాలు వ్యక్తం చేస్తూ విచారణ చేపడుతున్నారు. మృతుడి తండ్రి నారాయణరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా వాటర్ సరఫరా పథకం రెండవ దశలో పటాన్‌చెరువు నుంచి హైదర్‌నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పిఎస్‌పి పంపింగ్ మెయిన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీ అరికట్టేందుకు మరమత్తు పనులు చేపట్టనున్నారు. ఈపనులు నవంబరు 1వ తేది ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు నవంబరు 2వ తేది ఉదయం 6గంటల వరకు జరగనున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి పరిధిలోని పలు డివిజన్‌లలో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు ప్రకటించారు.

1.ఓ అండ్ ఎం డివిజన్.6 ఎర్రగడ్డ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్ ప్రాంతాలలో లో ప్రెజర్‌తో నీటి సరఫరా జరుగుతుంది. 2. ఓ అండ్ ఎం డివిజన్ 8 హాఫ్ టేక్ పాయింట్లు, బల్క్ కనెక్షన్‌లు. 3. ఓ అండ్ ఎం డివిజన్.9 కెపిహెచ్‌బి కాలనీ, కుకట్‌పల్లి, భాగ్యనగర్ కాలనీ, వసంత్‌నగర్. 4. ఓ అండ్ ఎం డివిజన్. 15 ఆర్సీ పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, దీప్తిశ్రీనగర్, మదీనాగూడ, మియాపూర్. 5. ఓ అండ్ ఎం డివిజన్.24 బీరంగూడ, అమీన్‌పూర్, బొల్లారం.

# ఎసిబి వలలో మామడ ఎస్ఐ రాజు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా మామడ మండల పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ ఓ.రాజు పదివేల రూపాయల లంచం తీసు కుంటూ ఏసీబీకి చిక్కాడు. వివరాల్లోకి వెళితే మామడ మండంలోని అనంతపేట్ గ్రామానికి చెందిన సల్కం సతీష్ అనే యువకుడికి అదే గ్రామంలో మరొకరితో గొడవ జరిగింది. 323, 341,291 సెక్షన్లతో ఎఫ్ఐఆర్ చేశారు. రిమాండ్ చేస్తామని చెప్పడంతో స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఎస్ఐ పదివేల రూపాయల లంచం డిమాండ్ చేయగా ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. బాధితుడి తమ్ముడు ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. లంచం తీసుకుం టుండగా అధికారులు వలపన్ని ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# టిఎస్ఆర్టీసి విలీనం సరే.. పెండింగ్ డిమాండ్ల పరిస్థితి ఏమిటి?

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త :** టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తయినప్పటికీ అంతకంటే ముందు పెండింగ్ డిమాండ్ల పరిస్థితి ఏమిటని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తయింది. అయితే, దీనికి సంబంధించి విధి విధానాలు, ఉద్యోగులకు వేతనాలు ఎంత పెంచాలి ? ప్రమోషన్లు ఏ విధంగా ఉండాలి? అనే విషయంపై విధివిధానాలు ఖరారు చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఇదిలా ఉండగా, ఎప్పటి నుంచో పరిష్కారం కాకుండా ఎన్నో డిమాండ్లు ఉన్నాయి. 2017 నుంచి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రావాల్సిన వేతన సవరణ అప్పటి బేసిక్ పేకు 31.1 డిఏ కలుపుతూ 4 ఏళ్ల ఏరియర్స్ చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 2013 వేతన సవరణ ఏరియర్స్ 50 శాతానికి సంబంధించి బాండ్ల డబ్బులు ఇప్పటి వరకు 8.75 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలి. ఇక ఆర్టీసీ కార్మికులకు సంబంధించి సీసీఎస్‌కు యాజమాన్యం చెల్లించాల్సిన అసలు వడ్డీతో కలిపి రూ.1078 కోట్లు చెల్లించాలనీ, ప్రతీ నెల రికవరీ చేసిన డబ్బులు అదే నెల చెల్లించాలని కార్మికులు ఎప్పటి నుంచో ప్రభుత్వం, యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సార్‌బీఎస్ రూ.540 కోట్లు పీఎఫ్ రూ.1270 కోట్లు, ఎస్బీటీకి రూ.140 కోట్లు చెల్లించాలి. దీంతో పాటు రిటైర్ అయిన కార్మికులకు చెల్లించాల్సిన టెర్మినల్ బిల్స్ కూడా వెంటనే చెల్లించాని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతల డిమాండ్లుగా ఉన్నాయి. సుదీర్ఘకాలంగా పరిష్కరించకుండా ఉన్న ఈ డిమాండ్లు నెరవేర్చకుండా విలీనం జరిగితే 43000 వేల మంది కార్మికులు తీవ్రంగా నష్టపోతారని కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనానికి ముందుగా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో నగరంలోని పలుచోట్ల కేంద్ర బలగాలతో కలిసి ఆయా ప్రాంతాల పోలీసులు ఆదివారం నాడు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

దక్షిణ, పశ్చిమ, మధ్య మండలంతో పాటు దక్షిణ, తూర్పు, దక్షిణ, పశ్చిమ మండలాలలో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. పదుల సంఖ్యలో పోలీసులు ఆయుధాలు ధరించి ఆయా ప్రాం తాలలో గల బస్తీల గుండా నడుచుకుంటూ వెళ్లి ప్రజలకు భరోసా కల్పించారు. ఇదే సమయంలో ఆయా జోన్ల డిసిపిలు, ఇతర అధికారులు ప్రజలతో మాట్లాడి శాంతి భద్రతల గురించి, ఇతర సమస్యల గురించి కొద్దిసేపు అడిగి తెలుసుకున్నారు.



ఎన్నికల నేపథ్యంలో పాతబస్తీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

# సాగర్ ఆయకట్టులో ఎండుతున్న పంటలు

## నీటి విడుదలకు రైతాంగం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. వానాకాలం సాగు నిమిత్తం సాగర్ నుండి పది రోజుల పాటు అధికారులు నీటిని విడుదల చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం వరి పంట అత్యధిక శాతం పొట్ట దశలో ఉంది. భూగర్భ జలాలు అంతంత మాత్రంగానే ఉండగా, మరో వైపు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీనికి తగినట్లుగా ఇప్పుడు సాగర్ నీటి విడుదలను కూడా నిలిపేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాల్వ కింద దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఇందులో ముందస్తుగా దాదాపు 80 వేల ఎకరాల్లో నాట్లు వేయగా, అవి వరి ఈత, గింజ పోసుకునే దశలో ఉన్నాయి. మరో 1.20 లక్షల ఎకరాల్లో ఆలస్యంగా నాట్లు వేయడంతో అవి చిరు పొట్ట దశలో ఉన్నాయి. వీటికి దాదాపు నవంబరు మొదటి వారం వరకూ నీరు అవసరం ఉంటుంది. అయితే దాదాపు పది రోజులుగా నీటి సరఫరాను నిలిపివేయడంతో పంటలు ఎండిపోయి దిగుబడులు రావని రైతులు చెబుతున్నారు. ఒక్క ఎకరంకు 20 నుండి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న వరి పంట ఎండిపోతోందని కన్నీటి పర్యాంత మవుతున్నారు. చేతికి వచ్చే సమయంలో నీటిని విడుదల చేయకపోయినట్లయితే ఆరుగాలం పడిన కష్టం, పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందని రైతులు వాపోతున్నారు.

# కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని దేవర్ పసల్వాద్ గ్రామంలో పొలంలో ఈ సంఘటన జరిగింది. నట్ట మొగులప్ప (54) అనే రైతు తన పొలంలోని పంటలకు నీటిని పెట్టేందుకు వెళ్లారు. పొలంలోని మోటార్‌ను ఆన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్ తగిలి కిందపడిపోయారు. అయితే అతన్ని కాపాడేందుకని ఎల్జీ తండాకు చెందిన గోబ్యా నాయక్ వెళ్లగా ఆయనకు కూడా కరెంట్ షాక్ తగిలింది. దీంతో ఆయన కూడా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

# ఘాటెక్కిన ఉల్లి

## రాష్ట్రంలో కిలో రూ.80కు చేరిన ధర

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉల్లిగడ్డల ధర ఘాటెక్కింది. మొన్నటి వరకూ కిలో 50 రూపాయలకు అమ్ముతుండగా, ప్రస్తుతం 60 రూపాయల నుండి 80 రూపాయలకు పెరిగింది. అగస్టులో 100 రూపాయలకు 6 కేజీలు, కొన్ని చోట్ల 7 కేజీలు ఇవ్వగా, సెప్టెంబరు నెలకు వచ్చేసరికి 4 కేజీలకు చేరింది. ఇక మొన్నటి వరకూ ఉల్లి ధర కిలో 50 రూపాయల వరకూ విక్రయించారు. ఇప్పుడు ఏకంగా రాష్ట్రంలోని నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో 80 రూపాయల వరకూ పెరిగింది. అగస్టు నెలలో కిలో 16 నుండి 18 రూపాయల వరకూ ఉన్న ధర ఇప్పుడు 80 రూపాయలకు చేరడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌కు 80 నుండి 100 లారీల ఉల్లి పంట రావాల్సి ఉండగా, ప్రస్తుతం 29 లారీల ఉల్లి మాత్రమే వచ్చాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

## హైదరాబాద్ నగరంలో ఓటింగ్ శాతం పెంపునకు

# వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. నామినేషన్ పర్వం ముగిసిన తరువాత ఓటింగ్ తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో ఓటర్లకు ముందస్తుగా ఓటింగ్‌లో పాల్గొనేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేసేందుకు బూత్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో ఓటరుగా నమోదు అయిన వారు తప్పనిసరిగా ఓటు వేసేందుకు అవగాహన కార్యక్రమంలో భాగంగా బూత్‌స్థాయి అధికారి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్ అతికించడంతో పాటు కరపత్రాన్ని కూడా అందిస్తుననఖనమన్నారు. ఆ స్టిక్కర్‌లో ఒక ఓటరుగా గర్వపడుతున్నాను అనే అంశంపై ఆ ఇంటిలో ఓటరుగా ఉన్న వారు ఓటింగ్ రోజుతో పాటు పోలింగ్ స్టేషన్ వివరించే స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అంతికించి కరపత్రాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రీ చెక్ యువర్ ఓటు, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా చెక్ చేసుకోండని అదే కరపత్రంలో నవంబరు 30వ తేదిన పోలింగ్ తేదిని సూచిస్తూ ఆ కరపత్రంలో ముద్రించి ఇవ్వడం జరుగుతుంద న్నారు. బిఎల్ఓ తమ పరిధిలో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్, కరపత్రాలను పంపిణీ చేసిన వివరాలు రోజువారీగా రిటర్నింగ్ అధికారులకు పంపిస్తున్నామన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఓటరు జాబితాలో పేరుందో లేదో తెలుసుకోవడంతో పాటుగా పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవచ్చునన్నారు.

### ఓటరు హెల్ప్‌లైన్ యాప్

ఎఇన్నకల సందర్భంగా ప్రజలకు వివిద రకాల సదుపాయాలు పొందవచ్చు. 18 సంవత్సరాల వయస్సు నిండి వారు ఓటరుగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొనుటకు, ఓటరు జాబితాలో పేరుతో ఉందో లేదో తెలుసుకునేందుకు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. ఓటరు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, ఓటరు కార్డులో సవరణల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, అసెంబ్లీ నియోజకవర్గం వివరాలను తెలుసుకోచ్చునన్నారు. బూత్‌స్థాయి అధికారి, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సంప్రదింపు వివరాలు ఈ యాప్‌లో ఉంటాయన్నారు.

### రూ.7,50,000 నగదు సీజ్

ఎన్నికల ప్రవర్తన నియామవళిలో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆదివారం రూ.7,50,000 నగదును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఇప్పటి వరకు రూ.1,71,59,790 నగదు సీజ్ చేశామని, పోలీసుల అథారిటీగా రూ.50,56,252 సీజ్ చేసినట్లు మొత్తం రూ.43,42,91,814 సీజ్ చేసినట్లు తెలిపార. ఎఫ్ఐఆర్‌లు 26 నమోదు కాగా మొత్తం 423 నమోదు చేయడం జరిగిందన్నారు.

# ఈ ఖరీఫ్‌లో తగ్గనున్న బియ్యం ఉత్పత్తి

## 106.31 మిలియన్ టన్నులకు పరిమితం

## కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఖరీఫ్ సీజనులో దేశంలో బియ్యం ఉత్పత్తి గత ఏడాది కంటే 3.79 శాతం తగ్గే ,అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే 106.31 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి అయ్యే వీలుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తాజాగా వేసిన అంచనాల్లో పేర్కొంది. గత ఏడాది ఇదే సీజనులో 110.5 మిలియన్ టన్నుల మేర బియ్యం ఉత్పత్తి జరిగింది.

వ్యవసాయ మంత్రిత్వ శాఖ ముందస్తు అంచనాల ప్రకారం ఖరీఫ్ సీజనులో మొక్కజొనన ఉత్పత్తి 22.48 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గత ఏడాది 23.6 మిలియన్ టన్నులగా నమోదైంది. అలాగే పప్పు ధాన్యాలు, తుర్రు ఉత్పత్తి 3.42 మిలియన్ టన్నులకు పెరుగుతుందని, నూనె గింజల ఉత్పత్తి 26.15 మిలియన్ టన్నులు నుండి 21.53 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది. ఇక వాణిజ్య పంటల విషయానికి వస్తే చెరుకు ఉత్పత్తి గత ఏడాదితో పోలిస్తే తగ్గనుంది. ఇది 490.53 మిలియన్ టన్నుల నుండి 434.7 మిలియన్ టన్నులకు తగ్గదల ఉంటుందని అంచనా వేసింది.

అదేవిధంగా పత్తి ఉత్పత్తి 33.6 మిలియన్ బేళ్ల నుండి 31.65 మిలియన్ బేళ్లకు, జనపనార 9.39 మిలియన్ బేళ్ల నుండి 9.19 మిలియన్ బేళ్లకు తగ్గుతుందని పేర్కొంది. గత ఏడాది ఖరీఫ్ సీజనులో ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తి 155.7 మిలియన్ టన్నులు కాగా, ఈ ఖరీఫ్‌లో అది 148.56 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని వ్యవసాయ మంత్రితన శాఖ అంచనాలో పేర్కొంది.

# ఎన్టీపిసికి రూ.3,885 కోట్ల లాభం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు (ఎన్టీపీసీ) ఈ ఏడాది సెప్టెంబరు నెలతో ముగిసిన రెండో క్వార్టర్‌లో నికర లాభం 16.6 శాతం పెరిగింది. దీంతో 3,885 కోట్ల రూపాయల మేర నికర లాభం వచ్చింది. గత ఏడాది ఇదే కాలంలో 3,331 కోట్లనరూపాయలు రాగా, ఈ సారి దాని కంటే మించి రావడం విశేషం. తాజా క్వార్టర్‌లో కార్యకలాపాల ద్వారా 40,875 కోట్ల రూపాయలు సమకూరాయి. ఇది గత ఏడాది రెండో క్వార్టర్‌లో 41,015 కోట్ల రూపాయలుగా ఉంది.

సెప్టెంబరు క్వార్టర్‌లో కంపెనీ మొత్తం ఆదాయం గత ఏడాది ఇదే కాలంలో 44,681 కోట్ల రూపాయలతో పోల్చితే 45,384.64 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ లేదా బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల సమార్థ్య వినియోగం ఏడాది క్రితం 74.08 శాతం నుండి ఈ కార్వర్‌లో 75.83 శాతానికి మెరుగుపడింది.

# బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

## మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు



సిఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్ర శేఖర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 29, ప్రభాతవార్త:** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఎట్టకేలకు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు కేటీఆర్ కండువా కప్పి ఎర్రశేఖర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. గత కొన్ని రోజులుగా జడ్చర్ల అసెంబ్లీ టికెట్ వస్తుందని ఆశించిన ఎర్రశేఖర్‌కు నిరాశ మిగిలింది. నారాయణపేట టికెట్ ఇస్తారని ప్రచారం జరిగినా అక్కడా మొండి చేయి చూపించడంతో శనివారం మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ రెబె ల్‌గా జడ్చర్ల నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటిం చారు. ఈ క్రమంలో ఆదివారం కేటీఆర్ సమ క్షంలో పార్టీలో చేరడంతో ఒక్కసారిగా జడ్చర్ల ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎర్రశేఖర్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిం దన్నారు. అనంతరం సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

# కాంగ్రెస్‌కు అధికారమిస్తే తెలంగాణ అంధకారమే

## డికె విమర్శలపై ట్విట్టర్ ద్వారా కెటిఆర్ కౌంటర్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ వికారాబాద్ కాంగ్రెస్ రోడ్‌షోలో చేసిన విమర్శలపై మంత్రి కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. డికె గారూ కాంగ్రెస్ అధికారమిస్తే అంధకారమే అని కర్ణాటక దుస్థితిని చూసిన తెలంగాణ ప్రజలందరికి అర్థమైపోయిం దన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్న మా రాష్ట్రానికి వచ్చి కర్ణాటక ఐదు గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పగా చెప్పు కోవడం సిగ్గుచేటు అన్నారు. మీ రైతులు ఇక్కడికి వచ్చి అన్యాయం వివరిస్తున్నారు. ఓవైపు కర్ణాటక ప్రజలు పుట్టెడు కష్టాలతో పడరాని పాట్లు పడుతుంటే పట్టించుకోకుండా మా దగ్గరికి ఓట్ల వేటకొచ్చారా? కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవడానికి మా ప్రజలు సిద్ధంగా లేరు. ఎందుకంటే ఇది తెలంగాణ గడ్డ చైతన్యానికి అడ్డా అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# పెరిక సామాజిక వర్గానికి బిజెపి పెద్దపీట

## బిజెపి ఒబిసి మోర్చా జాతీయ సభ్యుడు పెరిక సురేష్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ పార్టీ పెరిక సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, కేవలం బిజెపి మాత్రమే పెద్ద పీట వేసిందని బిజెపి ఒబిసి మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ భారత ప్రధాని చేయని విధంగా మోడి బిసి కమిషన్‌ను రాజ్యాంబద్ధంగా ఏర్పాటు చేశారన్నారు. పెరిక సామాజిక వర్గానికి రెండు సీట్లు ఇచ్చిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. పాయల్‌శంకర్, సంధ్యారాణికి టికెట్లు ఇచ్చారన్నారు. బిజెపి పెరిక సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిందన్నారు. పెరిక సామాజిక వర్గం బిజెపికి మద్దతుగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎలంగాణలో బిసి సిఎం నిర్ణయం హర్షణీయమన్నారు. కల్వకుంట్ల కుటుంబం కబంద హస్తాల్లో నుంచి తెలంగాణను కాపాడే సత్తా బిజెపికి మాత్రమే ఉందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నా మన్నారు.



జూపార్కులో వైల్డ్‌లైఫ్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న పిసిసిఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, రాష్ట్ర పిసిసిఎఫ్ (డబ్ల్యుఎల్) లోకేష్ జైశ్వాల్

## జూపార్కులో వైల్డ్‌లైఫ్ ఆసుపత్రి ప్రారంభం

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 29, ప్రభాతవార్త :** నెహ్రూ జూలాజికల్ పార్కులో ఆధునిక వైద్య పరికరాలతో వన్యప్రాణుల కోసం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లక్షలాది రూపాయలతో ఆధునీకరించిన వైల్డ్‌లైఫ్ ఆసుపత్రిని ఆదివారం పీసీసీఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్, రాష్ట్ర పీసీసీఎఫ్ (డబ్ల్యూఏల్) లోకేష్ జైశ్వాల్‌లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూపార్కు డైరెక్టర్ వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్, జూపార్కు క్యూరేటర్ డాక్టర్ సునీల్ హీరామత్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ లెజెండ్ ధోని

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** దేశీయ అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తన అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీని నియమించింది. బ్యాంకు బ్రాండ్ అంబాసిడర్‌గా ధోని మార్కెటింగ్, ప్రమోషనల్ క్యాంపెయిన్‌లలో కీలకంగా ఉంటారని ఆదివారం ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్ ఖారా ఒక ప్రకటనలో ఎస్‌బిఐ తెలిపారు.

ఒత్తిడితో కూడిన పరిస్థితుల మధ్య ప్రశాంతంగా ఉండగలగడం, అద్భుతమైన సామర్థ్యం, స్పష్టమైన ఆలోచన, ఒత్తిడిలోనూ వేగంగా నిర్ణయం తీసుకోవడం వంటి లక్షణాలు ధోనీ సొంతమని, వీటి ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న తమ వినియోగదారులతో కనెక్ట్ అయ్యేందుకు ఎస్‌బీఐకి ధోనీ ఎంతో సహకారం అందిస్తారనే విశ్వాసం ఉందని వెల్లడించారు. ధోనీతో భాగస్వామ్యం ద్వారా విశ్వసనీయత, లీడర్‌షిప్ లక్షణాలను ప్రతిబింబించేలా వినియోగదారులతో మెరుగైన సంబంధాలను ఏర్పరచుకోవడంలో బ్యాంకు నిబద్ధతకు ప్రతీకంగా ఉంటుందని వివరించారు. ఇప్పటికే ఎస్‌బిఐ వినియోగదారుడిగా ధోనితో భాగస్వామ్యం తమ బ్రాండ్ నైతికతను రుజువు చేస్తోందని తెలిపారు. విశ్వాసం, సమగ్రత, అంతిక భావంతో దేశానికి, ప్రజలకు సేవ చేయాలనే మా నిబద్ధతను బలోపేతం చేయాలనే లక్ష్యం కలిగి ఉన్నట్లు ఛైర్మన్ అన్నారు.

## బిజెపిలో పొత్తుల చిచ్చు

### బిజెపి-జనసేన పొత్తుపై మండిపడుతున్న నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** బిజెపి-జనసేన పొత్తు బిజెపిలో చిచ్చు రేపుతుంది. పొత్తులో భాగంగా పలు స్థానాలను జనసేనకు ఇచ్చేందుకు బిజెపి సన్నద్ధమవుతున్న నేపథ్యంలో నేతలు మండిపడుతున్నారు. తాము చాలా కాలంగా పార్టీలోల ఉంటూ ప్రచారం చేసుకుంటున్నామని, ఇప్పుడు జనసేనకు ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్రంలో 30 స్థానాలకు ఇవ్వాలంటూ జనసేన కోరుతుండగా, 10 నుంచి 12 స్థానాలకు ఇచ్చేందుకు బిజెపి సిద్ధమవుతుంది. ఈ తరుణంలో జనసేన అడిగిన స్థానాలకు ఇస్తే తాము తీవ్రంగా నష్టపోతామని అంటున్నారు. ప్రధానంగా నగరంలోని బిజెపి అభ్యర్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. శేరిలింగంపల్లి, కుకట్‌పల్లి సీట్లను జనసేనకు ఇచ్చే అంశంపై బిజెపి నేతలు భగ్గుమంటున్నారు. ఇప్పటికే శేరిలింగంపల్లి టికెట్‌ను జనసేనకు ఇవ్వడాన్ని మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. శేరిలింగంపల్లి టికెట్‌ను రవికుమార్ యాదవ్‌కు ఇవ్వాలంటూ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పట్టుబుడుతున్నారు. మరోవైపు కుకట్‌పల్లి సీటును జనసేనకు ఇచ్చే ప్రతిపాదనను మేడ్చేల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్వర్‌రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. మొదటి నుంచి పనిచేస్తున్న తమకు అన్యాయం చేయవద్దని అంటున్నారు. జనసేనతో పొత్తు, సీట్ల కేటాయింపు బిజెపి నేతలకు తలకు మించిన భారంగా మారుతుంది. అయితే అసంతృప్తితో ఉన్న బిజెపి నేతలు బుజ్జగించడంతో పాటు వారు పార్టీ మారకుండా బిజెపి అధిష్టానం ఎలా వ్యవహరిస్తుందో వేచిచూడాల్సిందే. తమకు పట్టు ఉన్న స్థానాలకు ఎట్టి పరిస్థితుల్లోనే జనసేనకు ఇచ్చేది లేదని పలువురు నేతలు అంటున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల వేళ..

# పార్టీ వ్యతిరేకంగా ప్రచారంపై పోలీసులు సీరియస్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ కర్నాటక సరిహద్దు జిల్లాలలో ఆ రాష్ట్రానికి చెందిన రైతులమని చెప్పుకుంటూ కొందరు వ్య క్తులు ఇక్కడ ఒక పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేబట్టడం, ఈ సందర్భంగా పలుచోట్ల ఘర్షణలు జరగడంతో పోలీసు శాఖ అప్రమత్తమయ్యింది. రైతులుగా వచ్చిన వారు కర్నాటకు చెందిన మరో పార్టీ కార్యకర్తలుగా తేలడం, వారంతా రోజుకు 300 రూపాయల కోసం ఈ పనిచేస్తున్నట్లు నిర్ధారణ అవడం, వీరిని ఆయా ప్రాంతాలలో ఇక్కడి రాజకీయ పార్టీల నాయకులు కొట్టడంతో ఉద్రిక్తలు నెలకొన్నాయి. ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలని, ఎన్నికల వేళ శాంతి భద్రతలు ఎక్కడా అదుపుత ప్పకుండా చూడాలని ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాల పోలీసులను ఆదేశించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పోలీసులకు కొత్త టెన్షన్ పట్టుకుంది. రాష్ట్రంలో పోటీపడుతున్న పార్టీలకు చెందిన నాయకులు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో ఆయా పార్టీల కార్యక్రమాలకు బందోబస్తు నిర్వహించడంలో పోలీసులు నిమగ్నం అవడం తెలిసిందే. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఇప్పుడు కొత్త టెన్షన్ పట్టుకుంది. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీల నేతల ఫిర్యాదు కారణంగా పలువురు ఐపిఎస్ అధికారుల తో పాటు ఇంకొందరు అధికారులు బదిలీ అవడం విదితమే. ఈ క్రమంలో పోలీసుల విధుల నిర్వహణ కత్తిమీద సాములా మారిన తరుణంలో కర్నాటకు చెందిన కొంద రు వ్యక్తులు తాము ఆ రాష్ట్రానికి చెందిన రైతులమని, తమ రాష్ట్రంలో కరెంటు లేదని, అనేక సమస్యలు వున్నాయని, వీటికి అక్కడి సర్కారు కారణమని, ఈ నేపథ్యం లో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పలానా పార్టీకి ఓటు వేయరాదని తాము ప్రజలను వేడుకుంటున్నామని ప్ల కార్డుల ద్వారా ప్రచారం చేస్తూ పలుచోట్ల ర్యాలీ లు నిర్వహించసాగారు.

గద్వాల్, నారాయణ్‌పేట్, సంగారెడ్డి సరిహద్దుల్లో పదుల సంఖ్యలో కర్నాటకు చెందిన రైతులుగా చెపుకుంటున్న వ్యక్తులు వరుసగా వారం రోజులుగా చేస్తున్న ఈ తరహా కార్యక్రమాలు ఆయా ప్రాంతాలలో ఉద్రిక్తతలకు తావివ్వసాగింది. వీరి ప్రచారాన్ని ఆయా ప్రాంతాలలో ఇక్కడి రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకుంటుండడం, కొన్నిచోట్ల దాడులకు దిగి వాహనాలను స్వాధీనం ధ్వంసం చేయడంతో గొడవలు కూడా జరిగాయి. శనివారం నాడు గద్వాల్‌లో, ఆదివా రం నాడు సంగారెడ్డి సరిహద్దులో జరిగిన ఈ తరహా ఘటనలు పోలీసులకు చికాకు కలిగించాయి. ఓవైపు ఆయా ప్రాంతాలలో రాజకీయ సభలకు బందోబస్తు నిర్వహి స్తున్న తరుణంలో కర్నాటక వ్యక్తుల గొడవలు అనవసర ఇబ్బందులు తలెత్తేలా చేస్తుండడంతో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. దీనిపై వారు తీవ్రంగా స్పందించారు.

ఒక రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఎవరితో సంబంధం లేకుండా మరో రాష్ట్రంలో జరిగే ఎన్నికల సందర్భంగా ఒక పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడం ఇదివరకు ఎక్కడా జరిగిన ఉదంతాలు లేక పోవడంతో ఇటువంటివి మంచివి కావని, వీటిని వెంటనే అడ్డుకోవాలని ఆయా ప్రాంతాల పోలీసులను ఉన్నతాధికారులు ఆ దేశించారు. మరో రాష్ట్రానికి చెందిన వారు ఇక్కడ ఒక పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేయాలనుకుంటే ఏదైనా ఒక ప్లాట్ ఫాం లేదా ఇక్కడ పోటీ చేస్తున్న రాజకీయ నా యకులతో కలిసి వెళ్లడం మంచిదని, అలా కాకుండా తమ ఇష్టానుసారం వ్యవహరిస్తే శాంతి భద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం వుందని వారు హెచ్చరించారు. ఇలా ప్రచారం చేస్తున్న వారిపై పలుచోట్ల దాడులు జరిగిన విషయాన్ని ఉన్నతాధికారులు ఉదహరించారు. ఇలా ప్రచారం చేస్తున్న వారిపై దాడులు పెరిగి ఏదైనా అనుకోని ఘ టనలు జరిగితే దాని ప్రభావం ఇక్కడి ఎన్నికలపై పడే అవకాశం వుండడంతో వీటిని మొదట్లోనే అడ్డుకోవాలని ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాల పోలీసులను ఆదేశిం చారు. మరోవైపు ఈ తరహా ఘటనలపై ఆయా జిల్లాల ఎస్పిలను అక్కడి రాజకీయ నాయకులు కలిసి పరిస్థితులు అదుపుతప్పకుండా చూడాలని విన్నవించారు.

### గద్వాల్, నారాయణ్‌ఖేడ్‌లలో ఘర్షణలు..

### శాంతిభద్రతల సమస్యలు రాకుండా చూడండి : ఉన్నతాధికారుల ఆదేశం

# 24 గంటల కరెంటు కావాలా, వద్దా?

### ఆలేరు సభలో ప్రజలతో సిఎం కెసిఆర్

### సునీత తన బిడ్డ అన్న ముఖ్యమంత్రి

**ఆలేరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఆలేరులో కెసిఆర్ సభ విజయవంతం కావడంతో అనుకున్న దానికంటే ఎక్కువ జన సమీకరణ కావడంతో ఇదే జోషలో సునీతను గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం గతంలో పోల్చితే ఇప్పుడు సునీత లేకుంటే అభివృద్ధి జరిగేదే కాదని సీఎం కేసీఆర్ అన్నారు. సునీత కోరిన కోరికలు అవేమి పెద్దవి కావు అని వెంటనే అమలు చేస్తానని, ఆలేరు నియోజకవర్గం స్థాయి పట్టణ కేంద్రంలో స్థానిక ఆరుట్ల ప్రగానం ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార ప్రజాఆశీర్వాద సభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ముఖ్య మంత్రి హాజరై మాట్లాడారు. సభ స్థలాన్ని జన సంద్రోహాన్ని చూసి సునీత గెలుపు ఖాయమన్న ముఖ్యమంత్రి యాదాద్రి ఆలయ పునన్ నిర్మాణం అయిన తర్వాత ఆలేరు నియోజకవర్గంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని ముఖ్య మంత్రి అన్నారు. తెలంగాణ రాక ముందు 27000 వేల ఎకరాలు సాగు భూమిని తెలంగాణ వచ్చిన తర్వాత రెండు లక్షల 16 వేల సాగు భూమి చేస్తున్నామని, నీళ్ళ, నిదులు, నియామకాల కోసం చేసిన పోరుతో తెలంగాణను సాధించి, ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామని కేసీఆర్ చెప్పారు.

రైతుబంధు, 24 గంటల కరెంట్ కావాలా, వద్దా అంటూ ప్రజలను అడుగుతూ కావాలనే వారు చేతులు లేపాలని సభికుల హర్షద్వానాల మధ్య ప్రశ్నిస్తూనే చేతులు లేపిన వారిని చూసి ఇదే స్పూర్తి ఉండాలని, కాంగ్రెస్ చాన్స్ ఇస్తే తెలంగాణ ఆగమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ధరణి రద్దు చేస్తామని అంటుందని, ఎంత ప్రమాదమో అని అందరూ ఆలోచన వేయాలని అన్నారు. ధరణి రావడం వల్ల అవినీతి అంతమైందని, దరణి అయితే మళ్లీ కొట్లాటలు తప్పవని అన్నారు. రైతుబంధు కూడా రాదన్నారు.

ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను అధిక మెజారిటీతో గెలిపించి దీవించాలని కోరారు.




ఆదివారం సాయంత్రం ఆలేరులో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార ప్రజాఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్

అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి అతని అనుచరులతో సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ స్పీకర్ మదుసుదనాచారి, జెడ్‌పీ ఛైర్మన్ సందీప్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మోతుపల్లి జ్యోతి ప్రవీన్, వైస్ ఛైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేస్, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ కుండే సంపత్, పత్తి వెంకటేష్, యూత్ అద్యక్షులు పూల శ్రవన్, ఐలి కృష్ణ, గ్రామ సర్పంచులు, గ్రామశాఖ అద్యక్షులు యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మటన్‌షాప్‌లో యువకుడి హత్య కేసు.. నిందితులు అరెస్టు



మటన్ షాప్‌లో యువకుడి హత్యలో నిందితుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ, తూర్పు మండల డిసిపి రోహిత్ రాజ్.

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** పాతబస్తీలోని సంతోష్‌నగర్‌లో ఈ నెల 26వ తేదీన మటన్ షాప్‌లో జరిగిన యువకుడి హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్టయ్యారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి హత్యకు వాడిన కత్తులను జప్తు చేశారు. దక్షిణ, తూర్పు మండల డిసిపి రోహిత్ రాజ్ దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల 26వ తేదీన సంతోష్‌నగర్‌లోని ఈదీబజార్‌లో తన మటన్ దుకాణంలో వున్న మహమ్మద్ నవీద్ గఫార్ (19)ను ముగ్గురు యువకులు కత్తులతో దాడిచేసి హత్య చేయడం తెలిసిందే. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది.

కాగా దీనిపై విచారణ చేబట్టిన సంతోష్‌నగర్ పోలీసులు ఈ హ త్యకు అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ మొయిజ్ (23), మహమ్మద్ ఇస్మాయిల్ (19), కుమ్మర్‌వాడికి చెందిన సయ్యద్ సైఫ్ (19)లు కారణమని తేల్చారు. ఇందులో మొయిజ్, ఇస్మాయిల్‌లతో పాటు హతుడు నవీద్‌లు కలిసి శాలిబండలో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు యత్నించారు. దీనిపై శాలిబండలో కేసు నమోదుకాగా దీనికి సం బంధించి ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ కేసులో ముగ్గురు బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత నవీద్ మొయిజ్‌పై కక్ష పెంచుకుని, తన అనుచరుడితో కలిసి దాడిచేశాడు. దీని తరువాత మొయిజ్‌ను హత్య చేస్తానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో మొయిజ్, నవీద్‌పై కక్ష పెంచుకుని అతన్ని అంతమొందించాలని నిర్ణయించాడు.

ఇందులో భాగంగా ఇస్మాయిల్, సైఫ్‌లతో కలిసి కుట్ర చేశాడు. ఇందులో భాగంగా ఈ నెల 26వ తేదీన నవీద్ తన మటన్ షాప్‌లో ఒంటరిగా వుండగా ఆ విషయం తె లుసుకుని ఒక్కసారిగా దాడిచేసి కత్తులతో పొడిచి చంపేశారు. దీని తరువాత ముగ్గురు పారి పోగా వీరి కోసం గాలించిన పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి గౌలిగూడ బస్టాండ్ వద్ద పట్టుకున్నారు. వీరి వద్ద హత్యకు వాడిన కత్తులు జప్తు చేశారు. నిందితులను రిమాండుకు తరలించారు.

ఈ కేసులో కీలకంగా వ్యవహ రించిన సంతోష్‌నగర్ ఎసిపి మహమ్మద్ గౌస్, ఇన్‌స్పెక్టర్ శివ చంద్ర, డిఐ జగన్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ చిట్టి బుర్రాలను డిసిపి రోహిత్ రాజ్ అభినందించారు.

# మజ్లిస్ అండతో కాంగ్రెస్ రాజకీయం

### నవంబరు 3 నుంచి మళ్లీ విస్తృత ప్రచారం: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ బిజెపియేనని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో నిర్మల్ మాజీ ఎమ్మెల్యేల నల్లెల ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ సంఘాల నాయకులు, వ్యాపార వేత్తలు బిజెపిలో చేరారు. మంథని నియోజకవర్గ నాయకులు చల్లా నారాయణరెడ్డి అనుచరులతో, ప్రజా ప్రతినిధులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. నవంబరు 3న తేది నుంచి బిజెపి విస్తృత స్థాయి ప్రచారాన్ని ప్రారంభిస్తుందన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి సారి ఒక జాతీయ పార్టీ బిసిని ముఖ్యమంత్రి చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం, సామాజిక విప్లవంతో కూడిన నిర్ణయం అన్నారు. అనేక సంవత్సరాలుగబా బిసిలకు సామాజిక న్యాయం జరగాలని, అనేక పోరాటాలు జరిగాయన్నారు. కానీ ఆయా ప్రభుత్వాలు మోసం చేశారన్నారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా బిజెపి నేతృత్వంలో మొట్టమెదటగా బిసిగా ప్రధానమంత్రిగా చేసిందన్నారు.

ప్రధాని మోడి ప్రపంచం అబ్బురపడేలా నీతివంతమైన, సమర్థవంతమైన పాలన అందిస్తున్నార న్నారు. తెలంగాణలో బిసిని ముఖ్యమంత్రి చేయాలని నిర్ణయించడంపై మారుమూల గ్రామాల నుంచి బిసి సామాజిక వర్గం ప్రజలు, సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారయన్నారు. ప్రధాని మోడి ప్రపంచం అబ్బురపడేలా నీతివంతమైన, సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. తెలంగాణలో బిసిని ముఖ్యమంత్రి చేయాలని నిర్ణయించడంపై మారుమూల గ్రామాల నుంచి బిసి సామాజిక వర్గం ప్రజలు, సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే అనేక బిసి సంఘాలు బిజెపికి మద్దతు తెలుపుతూ తీర్మానం చేశాయి. బిసిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని ముందకొస్తున్నారు. బిసి కమిషన్‌కు చట్టబద్ధత కల్పించిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వానిదే అన్నారు. కెటిఆర్, దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేసి దళిత సామాజిక వర్గాన్ని అవహేళన చేశారు. మాట ఇస్తే నెరవేర్చే పార్టీ, హామి ఇస్తే అమలు చేసే పార్టీ బిజెపి అన్నారు. అన్ని బిసి కుల సంఘాలు బిజెపికి మద్దతు తెలుపుతున్నాయి. బిసి నేతను ముఖ్యమంత్రిని చేసుకోవటానికి బాద్యత తీసుకుంటున్నారు.

టిఆర్ఎస్ తొలి కేబినెట్‌లో ఒక్క మహిళా మంత్రి స్థానం కల్పించలేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్‌ను కనుమరుగు చేసిందన్నారు. మత రిజర్వేషన్ల పేరుతో బిసిలకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసేలా రిజర్వేషన్లు కల్పిస్తాం అన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది బిజెపి అన్నారు. ప్రపంచంలో గర్వపడే శాస్త్రవేత్త, మైనార్టీకి సామాజిక వర్గానికి చెందిన అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేసిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వానికి అన్నారు.

మజ్లీస్‌కు అడ్డుకపెట్టుకుని రాజకీయం చేసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. గ్రామపంచాయతీ నుంచి మొదలు ముఖ్యమంత్రి కార్యాలయం వరకు అవినీతిని అంతం చేస్తామన్నారు. దేశంలో నరేంద్రమోడి ప్రభుత్వం అవినీతి మరక లేకుండా సుపరిపాలన అందిస్తోందన్నారు.

బిఆర్ఎస్ అంటే మోసాలు, దగా చేసే పార్టీ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే బిజెపిని ఆశీర్వదించాలని కోరుతున్నాం. కర్నాటకలో వేలకోట్లు అక్రమంగా సంపాదించిన డబ్బును తెలంగాణాకు తరలించి, ఆ డబ్బు ఎన్నికల్లో ఖర్చుచేసి అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొడదాం అన్నారు.

# సోషల్ మీడియా ద్వారానే బిజెపి ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టాలి

### పార్టీ విద్యార్థి, యువ విభాగాలకు మంత్రి కెటిఆర్ దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 29:** దేశంలో కులం,మతం పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తోందని, తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై సోషల్ మీడియా ద్వారా బిజెపి తప్పుడు ప్రచారం చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బిజెపి ఫేక్ ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారానే తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీ అనుబంధ విద్యార్థి,యువత విభాగాలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్‌షా బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తామని అన్నారు. మేము బీసీ మంత్రిత్వ శాఖ పెట్టమని అడిగితే ఇప్పటి వరకు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం తీసేస్తుంటే... రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బలోపేతం చేస్తుందని వివరించారు. కాంగ్రెస్‌కు 11 సార్లు అధికారంలోకి ఇస్తే రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని వ్యాఖ్యానించారు.

నోట్ల కట్టలతో దొరికిపోయిన వ్యక్తే ఇవాళ కెసిఆర్‌ను అమరవీరుడ స్థూపం దగ్గరకు వచ్చి ప్రమాణం చేయమంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో 10 గంటలు కరెంట్ లేకపోయినా ప్రశ్నించలేదని, ప్రస్తుతం 10 నిమిషాలు కరెంట్ లేకపోతే ట్విట్టర్‌లో పోస్టులు పెడుతున్నారని కెటిఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రాష్ట్రానికి సంవత్సరానికి 1000 ఉద్యోగాలు మాత్రమే నియామకం చేసిందని, బిఆర్ఎస్ గత 10 సంవత్సరాలలో 1.32 లక్షల ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ చేపట్టిందని పేర్కొన్నారు. మరో 90వేల ఉద్యోగాలు వివిధ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు.





ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీ అనుబంధ విద్యార్థి, యువత విభాగాలతో నిర్వహించిన సమావేశమంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

మళ్లీ అధికారంలోకి వస్తే టిఎస్‌పిఎస్సీని ప్రక్షాళన చేస్తామని.. ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామక ప్రక్రియ చేపడతామని హామీ ఇచ్చారు. 2014కు ముందు తెలగాణ ఎట్లున్నదో... ఇప్పుడెట్లున్నదో ఆలోచించాలని ప్రజలను కోరారు. గత తొమ్మిదన్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధిపై ఊరూరా చర్చ చేపట్టాలని, సిఎం కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారన్నారు. ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటీ హబ్‌లను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశామని కెటిఆర్ అన్నారు. రాష్ట్రంలో 2014లో పరిస్థితులు ఎలా ఉన్నాయని, ప్రస్తుతం చాలా రంగాల్లో అభివృద్ధి చేశామని కెటిఆర్ వివరించారు.

ఈ విషయాలను ప్రజలకు చేరవేయాలని విద్యార్థులను ఆదేశించారు. విద్యార్థులుగా కాకుండా తెలంగాణ ముద్దుబిడ్డలుగా అనుకొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# షూటింగ్‌లో గాయాలు



డైనమిక్ స్టార్ విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప టీం ప్రస్తుతం న్యూజిలాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే.. అక్కడే షూటింగ్ శరవేగంగా జరుపుతున్నారు. తాజాగా కన్నప్ప షూటింగ్‌లో మంచు విష్ణు గాయపడ్డారని షూటింగ్‌ను తాత్కాలికగా ఆపారని టాక్ విన్పిస్తోంది.. ఈ కన్నప్ప స్థాయి రోజురోజుకీ పెరుగుతూనే ఉంది.. పాన్‌ఇండియన్ హీరో ప్రభాసన, మాలీవుడ్ నుంచి మోహన్‌లాల్ , శాండల్ వుడ్ నుంచి శివరాజ్‌కుమార్ తదితరులు కన్నప్పలో భాగమైన సంగతి విదితమే.. కాగా యాక్షన్ సన్నివేశాలను డ్రోన్ సాయంతో చిత్రీకరిస్తుండగా, అదుపుతప్పి డ్రోన్ మంచు విష్ణు మీదకు పడటంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసింది. ఈ ఘటనలో మంచు విష్ణు చేతికి గాయాలయ్యాయని సమాచారం.. దీంతో షూటింగ్‌ను క్యాన్సిల్ చేసి మంచు విష్ణుకు చికిత్స అందిస్తున్నట్టు తెలిసింది.. ముఖేష్‌ఉమార్ సింగ్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కన్నప్పగా విష్ణు కన్పించనున్నారు.. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# 'యానిమల్' మూవీ ముచ్చట్లు



రణబీర్‌కపూర్ యానిమల్ చిత్రం ప్రతి గ్లింప్స్ ప్రేక్షకులకు హ్యూమరస్ ఎమోషన్స్ అందిస్తూ ఆసక్తి గొలుపుతోంది.. రణబీర్ కపూర్ ఫరోషియస్ పెర్ఫామెన్స్‌తో ఇంటెన్స్ ప్రీ టీజర్ తండ్రీ కొడుకుల మధ్య ఉన్న గ్రే డైనమిక్స్ ప్రజెంట్ చేయగా, ఇప్పటి వరకూ విడుదల చేసిన ప్రతి ఎమోషనల్ కంటెంట్ సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలోని వైవిధ్యాన్ని అద్భుతంగా చూపించింది.. యానిమల్ లోని రెండు పాటలు నేషనల్ వైడ్‌గా చార్ట్‌బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి... అమ్మా యీ... అనే పాట సోల్‌ఫుల్ రొమాంటిక్ , ఎమోషనల్ లేయర్‌ను ప్రజెంట్ చేసింది.. ఇటీవల విడుదల చేసిన నే వేరే.. పాట భార్యభర్తల మధ్య అనుబంధాన్ని వివాహానంతరం జీవితంలోని ఒడిదుడుకులను చూపించింది.. ఈ పాటలో చిత్రీకరించిన భావోద్వేగాలు అత్యద్భుతంగా ఉన్నాయి.. మొత్తంగా ఈ ప్రమోషనల్ కంటెంట్ మానవ భావోద్వేగాలని అద్భుతంగా చిత్రీకరించారు.. యానిమల్ లోని ఎమోషన్స్ టాప్‌లెవల్‌లో ఉటాయని హామీ ఇస్తున్నాయి.. యానిమల్ సినిమా విడుదల తేదీ సమీపిస్తున్నకొద్దీ తెరపైకి తీసుకురావటానికి సిద్ధంగా ఉన్నమరిన్ని లేయర్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ టి.సిరీస్, ప్రణయ్‌రెడ్డి వంగా, భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.. డిసెంబర్ 1న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ నిశ్చితార్థం

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా కుమార్తె ఐశ్వర్య అర్జున్ వివాహ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. కోలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు తంబి రామయ్యకుమారుడు, యంగ్ హీరో ఉమా పతి రామయ్యతో ఇటీవల ఘనంగా జరిగింది.. చెన్నైలోఅర్జున్ నిర్మించిన హనుమాన్ టెంపుల్‌లో ఈ నిశ్చితార్థ వేడుక జరిగింది.. ఇరు కుటుంబాలకు చెందిన బంధువుల సమక్షంలో ఘనంగా



నిర్వహించారు. నిశ్చితార్థం అనంతరం ఐశ్వర్య , ఉమాపతిల వివాహం వచ్చేఏడాది మార్చి లేదా ఏప్రిల్‌లోఉంటుందని అర్జున్ తెలిపారు.. ఈ కార్యక్రమానికి ఇరుకుటుంబాల సభ్యులు బంధువులు మాత్రమే పిలిచామని, పెళ్లకి మాత్రం అందరినీ ఆహ్వానిస్తామని ఆయన మీడియాకు తెలిపారు. హనుమాన్ టెంపుల్‌లోని రాములవారి విగ్రహం ముందు ఐశ్వర్య ఉమాపతి నిశ్చితార్థపు ఉంగరాలు మార్చుకున్నట్టు అర్జున్ తెలిపారు.

# 'మార్వెల్స్'లో డైనమిక్ క్యారెక్టర్‌ను అందించారు: నటి బ్రీ లార్సన్

ది మార్వెల్స్ కోసం తాజా ఫీచర్‌లో బ్రీ లార్సన్ మొదటిసారి కెప్టెన్ మార్వెల్ సూట్ ధరించటం నుంచి అవెంజర్‌గా తన తాజా మైలురాయి వరకు తన అదివాస్తవిక ప్రయాణం గురించి మాట్లాడింది.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు మార్వెల్స్‌లో ఆమె తిరిగి రావటం కోసం ఎదురు చూస్తున్న సమయంలో బ్రీ లార్సన్ క్రీ రెనెగేడ్ నుంచి మాడ్ టైటాన్ , థానోస్‌తో పోరాటానికి ఎవెంజర్స్ లోచేరటం వరకు తన ప్రయాణాన్ని ప్రారంభించింది.. కెప్టెన్ మార్వెల్ సూట్‌లోకి ప్రవేశించటం గురించి తన తొలి జ్ఞాపకాన్ని పంచుకుంటూ బ్రీ లార్సన్ ఇలా చెప్పింది.. మొదట సారి కెప్టెన్ మార్విల్ సూట్‌పై ప్రయత్నించటం నా జీవితంలో అత్యతంత అదివాస్తవిక అనుభవం అని పేర్కొంది. నా హృదయంలో ఈ కుదవు నాకు గుర్తుందని, వారు నాకు నటించే అవకాశం లభించిన అత్యంత డైనమిక్ క్యారెక్టర్‌ను నాకు అందించారని పేర్కొంది. దీనికి ది మార్వెల్స్ నిర్మాత కెవిన్ పీగే కూడ మాట్లాడుతూ, మార్వెల్ యూనివర్స్ లోఅత్యంత ప్రజాధరణ పొందిన పాత్రల్లో కెప్టెన్ మార్వెల్ ఒకటి అన్నారు. నా కెరీర్‌లోని ముఖ్యాంశాల్లో ఒకటి ఎంసియులో కెప్టెన్ మార్వెల్ యొక్క ఉరుములతో కూడిన అనుసరణపై వెలుగునిస్తూ బ్రీ లార్సన్‌ను కెప్టెన్ మార్వెల్‌గా పరిచయం చేస్తున్నానని అన్నారు.



బ్రీ లార్సన్ ఇమాన్ వెల్లని, టెయోనా ప్యారిస్, సియో-జున్ పార్క్, శామ్యూల్ ఎల్. జాకన్, జావే అష్టన్ కీలకపాత్రల్లో నటంచారు. ది మార్వెల్స్ దీపావళికి భారతదేశం అంతటా థియేటర్లలోవిడుదల కావటానికి సిద్ధంగా ఉంది.. నవంబర్ 10న ఇంగ్లీషు, హిందీ, తమిళ, తెలుగు భాషల్లో మాత్రమే థియేటర్లలోకి రాబోతోంది.

vaartha.com



న్యూ ఫొటోషూట్: శ్రీలీల

# 'జైలర్' వరల్డ్ ప్రీమియర్ సమాచారం..



సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా మోహన్ లాల్, శివరాజ్‌కుమార్ వంటి స్టార్ నటులు సాలిడ్ గెస్ట్‌రోల్స్‌లో నటించిన భారీ చిత్రం జైలర్... నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించారు. రజనీకాంత్ మళ్లీ తన రేంజ్ హీట్‌ను అందించారు.. తెలుగులోకూడ రజనీ కెరీర్‌లోనే ఓ మాసివ్ గ్రాసర్‌గా నిలిచింది.. ఈచిత్రం ఇపుడు టెలివిజన్ స్క్రీన్‌పై ప్రసారం అయ్యేందుకు సిద్ధమైంది.. సన్ టివి టెలికాస్ట్ హక్కులు దక్కించుకుంది. తెలుగులో జెమినీ, తమిళ్‌లో సన్‌టివిలో టెలికాస్ట్ కానుంది.. దీపావళికి కానుకగా రానుంది..

# 'దేవర'లో సీనియర్ హీరోయిన్?



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం దేవర.. ఈసినిమా నుంచి ఓరూమర్ విన్పిస్తోంది. ఈచిత్రంలో సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ కీలకపాత్రలో కన్పించను న్నట్టు టాక్. దేవర కోసం ఆమె నవంబర్ మొదటివారంలో డేట్స్ కూడా కేటాయించారని తెలు స్తోంది.. ఇందులోఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని అంటున్నారు. దర్శకుడు తనదైన శైలిలో ఆమె పాత్రను డిజైన్ చేశారని తెలుస్తోంది.. ఈసినిమా ఫస్ట్‌పార్ట్‌లో ఇప్పటికే జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దేవర సినిమాను దాదాపురూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారని సమాచారం.. ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేసేందుకు ప్లాన్‌చేస్తున్నారు.

# కార్తి 'జపాన్' ట్రైలర్ లాంచ్ వేడుక



వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరోకార్తి ప్రస్తుతం తన ల్యాండ్‌మార్క్25వ చిత్రం జపాన్‌తో ప్రేక్షకులను అలరించటానికి రెడీగా ఉన్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించారు.. ఈ హీస్ట్ థ్రిల్లర్‌ను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించారు.. ఇటీవలే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా చెన్నైలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఘనంగా జరిగిన ఈ వేడుకలో హీరోలు సూర్య, విశాల్, ఆర్య, జయం రవి, దర్శకులు లోకేష్ కనకరాజ్, పా రంజిత్ హాజరయ్యారు... ట్రైలర్‌కు అన్నివర్గాలనుంచి మంచి స్పందన వస్తోందని మేకర్స్ తెలిపారు. కార్తీ క్యారెక్టరైజేషన్ చాలా యూనిక్‌గా ఉందని, తన ఎక్స్‌ట్రార్డినరీ ఫెర్ఫామెన్స్‌తో అందరినీ ఆకట్టుకున్నారనే ప్రశంసలు వస్తున్నాయి.. కార్తి ఇష్టపడే అమ్మాయి పాత్రలో అను ఇమ్మాన్యుయేల్ నటించింది.. ట్రైలర్‌లో సునీల్, విజయ్ మిల్టన్ తదితరులు పోషించిన ఇతర ముఖ్యమైన పాత్రలనుకూడ చూపించారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. దీపావళి కానుకగా జపాన్ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది.

# 'అలా నిన్ను చేరి' సెన్సార్ కంప్లీట్

మంచి ఫీల్‌గుడ్‌న మూవీస్‌కు ఆడియెన్స్ నుంచి ఎపుడూ సపోర్ట్ ఉంటుంది.. అందులోనూ లవ్‌స్టోరీ, ఎమోషనల్ కథలకు ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అవుతుంటారు. అలాంటి ఓ ఫీల్‌గుడ్ లవ్ ఎమోషనల్ స్టోరీతో రాబోతున్న చిత్రం అలా నిన్ను చేరి... అన్ని రకాల అంశాలను జోడించిన తెరకెక్కించిన ఈ చిత్రంలో దినేష్‌తేజ్ హీరోగా, అందాల తారలు హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోయిన్లుగా నటించారు. విజన్ మూవీ మేకర్స్ పతాకంపై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో



తెరకెక్కుతోంది. ఈమూవీతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడ అందరినీ ఆకట్టుకున్నాయి. సినిమా మీద మంచి హైప్‌ను క్రియేట్ చేశాయి... తాజాగా ఈమూవీకి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ అందించారు.. మంచి కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీపై సెన్సార్ సభ్యులు ప్రశంసలు కురిపించారు.. కుటుంబ సమేతంగా చూడదగ్గ ఈ మూవీ నవంబర్ 10న విడుదలకానుంది.. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు.

# శివరాజ్‌కుమార్ 'ఘోస్ట్' తెలుగు రాష్ట్రాల్లో



కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ హీరోగా రూపొందిన యాక్షన్ స్పెక్టికల్ ఘోస్ట్.. కన్నడ బాక్సాఫీసు వద్ద బ్లాక్‌బస్టర్ కలెక్షన్లతోదూసుకెళ్తోంది.. అక్టోబర్ 19న దసరా కానుకగా కన్నడలో విడుదలైన ఘోస్ట్ తొలిరోజే టెర్రిఫిక్ రివ్యూస్‌తో బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది.. దర్శకుడు శ్రీని ఈచిత్రాన్ని యాక్షన్ ఫీస్ట్‌గా తెరకెక్కించారు. ప్రముఖ రాజకీయ నాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్‌ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. నవంబర్ 4న ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో తెలుగులో విడుదల కాబోతోంది.. కాగా రాజమౌళి విడుదల చేసిన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. అనుపమ్‌ఖేర్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లో నటించారు. అర్జున్ జన్య సంగీతం అందించారు.

# 'ఇప్పటి వరకు చూసింది ఒక శాతం మాత్రమే'

## 'టైగర్ 3' దర్శకుడు మనీష్ శర్మ

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్, బ్యూటీ డాల్ కత్రినా కైఫ్ జంటగా నటించిన చిత్రం టైగర్ 3.. ఈ మూవీ వరల్డ్‌వైడ్‌గా దీపావళి సందర్భంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.. యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా నిర్మించిన ఈ చిత్రాన్ని మనీష్ శర్మ తెరకెక్కించారు.. రీసెంట్‌గా విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. మరీ ముఖ్యంగా మూవీలో యాక్షన్ సీక్వెన్సులు వావ్ అన్పించేలా ఎలా ఉంటాయనే విషయాన్ని టీజర్ ,ట్రైలర్ ద్వారా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో టైగర్3పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వైఆర్ఎఫ్ బ్యానర్‌పై రూపొందుతున్న స్పై యూనివర్స్ లో టైగర్ 3 ఒకటి.. అందులో చూపించిన యాక్షన్ సన్నివేశాలను చూసిన ప్రేక్షకులు ఉత్కంఠకు లోనయ్యారు. కచ్చితంగా ఈ పండుగ సీజన్‌కు ఇదోక విందు భోజనంలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. టైగర్ పాత్రలో సల్మాన్‌ఖాన్, జోయ పాత్రలో కత్రినా కైఫ్ నటించారు. దర్శకుడు మనీష్ శర్మ మాట్లాడుతూ, అసలు సినిమా ఎలా ఉండబోతుందనే విషయాన్ని ట్రైలర్, టీజర్ ఎలివేట్ చేశాయన్నారు. అయితే ఇప్పటి వరకు మేం చూపించింది ఒక శాతం మాత్రమే అని, సిల్వర్ స్క్రీన్ పై ఓ అద్భుతాన్ని చూడబోతున్నారని అన్నారు. ఈమూవీలో 50-60 శాతం భారీ స్థాయిలోయాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించామని, ఇందులో నుంచి చిన్న స్నీక్ పీక్‌ను ప్రేక్షకులకు అందించాలనుకుంటున్నామని తెలిపారు. ఎగ్జయిట్‌మెంట్‌కు లోనవుతున్న ప్రేక్షకులకు ఇది ఓ సర్‌ప్రైజ్‌గా ఉంటుందన్నారు.. దీపావళి ధమాకాలా ఉంటుందన్నారు.



# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' ఫస్ట్ సింగిల్

సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' ఈచిత్రాన్ని జీఏ 2 పిక్చర్స్, దర్శకుడు వెంటేష్‌మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈ సినిమాకు దుష్యంత్ కటికినేని దర్శకత్వం వహించారు.. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ గుమ్మా.. ప్రోమోను ఆదివారం విడుదల చేశారు.. ఫుల్ లిరికల్ సాంగ్‌ను ఈనెల 30న విడుదల చేయనున్నారు.. గుమ్మా.. సాంగ్‌కు రెహ్మాన్ లిరిక్స్ అందించారు. శేఖర్ చంద్ర మ్యూజిక్ అందించి పాడారు. క్యాచీ కంపోజిషన్‌తో ఈ సాంగ్ ప్రోమో ఆకట్టుకుంది.. కామెడీడ్రామా కథతో తెరకెక్కుతున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.. త్వర లోనే థియేటర్ల ద్వారా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. సుహాస్, శివాని నాగరం, శరణ్య ప్రదీప్ , భండారి, గోపరాజు రమణ తదితరులు నటిస్తున్నారు.



# మొటిమలకు కారణం



అద్దంలో చూసుకున్నప్పుడు ఓ మొటిమ కనిపిస్తే చాలు.. విలవిల్లాడిపోతాం. తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తాం. అయితే వయసు, హార్మోన్ల ప్రభావంతో పాటు మొటిమలు రావడానికి ఇతరత్రా వివిధ కారణాలు ఉండచ్చంటున్నారు నిపుణులు.

- అదే పనిగా ఫోన్‌ని మనం చెంపలకు ఆనించి మాట్లాడుతున్నప్పుడు ఫోన్ తెరపై ఉండే బ్యాక్టీరియా ముఖ చర్మంలోకి చేరుతుందట. దాంతో కూడా మొటిమలు వచ్చే అవకాశం ఉందట. కాబట్టి తరచూ ఫోన్ తెరను శుభ్రం చేస్తూ ఉండాలి. అలాగే ఎక్కువసార్లు మాట్లాడాల్సి వస్తే.. ఇయర్ ఫోన్లు వాడడం మంచిది.
- విటమిన్'డి' లోపం ఉన్నా కూడా మొటిమల సమస్య మొదలు కావచ్చు. అందుకే వైద్యుల సలహా మేరకు తగినన్ని పోషకాలు, సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా ఈ సమస్యని అదుపులో ఉంచుకోవచ్చు.
- కాఫీ.. చర్మంలోని పిహెచ్ సమతుల్యతని దెబ్బతీస్తుంది. అందుకే దీనికి బదులుగా గ్రీన్ టీ, మంచి నీళ్లు ఎక్కువగా తాగడం ఉత్తమం.
- మనం వాడే కొన్ని రకాల క్రీమ్స్ చర్మంలో జిడ్డును ఇంకా పెంచుతాయి. క్రమంగా అది మొటిమలకు దారితీస్తుందని మరవకూడదు.
- బలంగా రుద్దితే చర్మంపై చేరిన మృతకణాలు పోయి.. ముఖం బాగా శుభ్రపడుతుందనుకుంటారు కొందరు. కానీ అది పొరపాటు. చర్మాన్ని ఎప్పుడూ సున్నితంగా రుద్ది, కడగాల్సి ఉంటుంది. ❑

# దేశంలోనే తొలి బధిర మహిళా అడ్వకేట్ !



**భారతదేశ తొలి బధిర మహిళా అడ్వకేట్ సారా సన్నీ తాజాగా సుప్రీం కోర్టులో సైన్ లాంగ్వేజ్‌లో వాదన వినిపించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎదుట ఇంటర్‌ప్రెటర్ సహాయంతో ఆమె తన వాదనలు వినిపించి ప్రశంసలు పొందింది. ఇలాంటిది చాలా మునుపే జరగాలి. ఆలస్యం చేశాం అని జస్టిస్ చంద్రచూడ్ సారా సన్నీని ఉద్దేశించి అన్నారు. సారా పరిచయం.**

సెప్టెంబర్ 22 సుప్రీం కోర్టు కేసు నంబర్ పిలువగానే నల్లగౌనులో అడ్వకేట్ సారా సన్ని తన ఇంట్రప్రేటర్ సౌరవ్ రాయ్ చౌదరితో కోర్టు హాల్లోకి ప్రవేశించింది. ధర్మాసన్నంలో సాక్షాత్తు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఉన్నారు. దివ్యాంగుల హక్కుల కోసం జావేద్ ఆబిది ఫౌండేషన్ వారు వేసిన ఆ కేసులో ఫౌండేషన్ తరపున సారా వాదనలు మొదలెట్టింది. వెంటనే కోర్టు హాలు సైలెంట్ అయ్యింది. ఎందుకంటే సారా సైన్ లాంగ్వేజ్ ద్వారా తన వాదనలు వినిపిస్తుంటే వాటిని అంతే వేగంగా ఇంట్రప్రేటర్ కోర్టుకు విన్నవిస్తున్నాడు. అలాగే కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ను సైన్ లాంగ్వేజ్ ద్వారా సారాకు తెలియచేసి బదులుగా సారా సమాధానాన్ని కోర్టుకు చెబుతున్నాడు. సుప్రీంకోర్టులో మొదటిసారిగా ఇలా ఒక ఒక బధిర అడ్వకేట్ మౌన వాదన వినిపించింది. దీనిని చూసిన జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికైనా ఇది సాధ్యమైంది.. ఎప్పుడో జరగాల్సింది అన్నారు. కోర్టులో ఉన్న అడ్వకేట్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సారాను, ఇంట్ర ప్రెటర్‌ను మెచ్చుకున్నారు. కేసు తదుపరి విచారణకు వాయిదా పడింది. ఒక గొప్ప అనుభూతితో సారా సన్నికోర్టు బయటకు నడిచింది. ఇలాంటి ఘనతను సాధించిన మొదటి మహిళా బధిర అడ్వకేట్ కదా మరి.

**కేరళ అమ్మాయి ...** సారా సన్ని స్వస్థలం కొట్టాయం. ఆమె తండ్రి సన్ని కురువిల్లా చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి బెట్టి గృహిణి. ఈ దంపతులకు పుట్టిన అబ్బాయి ప్రతీక్ బధిరుడు. ఆ తర్వాత ఎనిమిదేళ్లకు కవల ఆడపిల్లలు పుట్టారు. ఇద్దరూ మళ్లీ బధిరులే. వారిలో ఒకరు సారా మరొకరు మారియా, ముగ్గురు సంతానం బధిరులే అయినా తల్లిదండ్రులు ఆ లోటు వారికి తెలియనివ్వకుండా పెంచారు. కొడుకు అమెరికాలో బధిరుల స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా, మారియా చార్టర్డ్ అకౌంటెంట్‌గా స్థిరపడ్డారు. సారా మన దేశంలో మొదటి బధిర అడ్వకేట్ అయ్యింది.

**వాదనలు చేస్తూ....** సారా బాల్యం నుంచి అందరితో తెగ వాదించేది. అమెకు చెవుడు ఉండటం వల్ల మాటలు రాలేదు. కాని సైన్ లాంగ్వేజ్‌తో అందరితో తెగ వాదనలు చేసేది. పెద్దయ్యి లాయర్ అవుతుందేమో అని సరదాగా తల్లిదండ్రులు అనుకునేవారు. అన్నట్టుగానే జరిగింది. సారా, మారియా ఇద్దరూ బెంగళూరులో చదువుకున్నారు. అక్కడే బి.కాం. చేసి ఒకరు లా వైపు మరొకరు చార్టెర్డ్ ఇంట్రప్రెటర్‌లకు అనుమతి ఇవ్వలేదు. దానికి కారణం–కోర్టు పరిభాష ఇంట్రప్రెటర్‌లకు తెలియదని కోర్టు భావించడమే. అయితే సారా తన వాదనలను కాగితం మీద రాసి జడ్జికి ఇచ్చేది. ఈ విధానాన్ని జడ్జి ఆశ్చర్యంగా చేసేవారు. మెచ్చుకునేవారు కూడా.

**సుప్రీం కల.....** ఏరోజైనా నేను సుప్రీం కోర్టులో వాదించాలని అనుకున్నాను' అంటుంది సారా. ఆమె కల ఎట్టకేలకు నెరవేరింది. ప్రతిభావంతంగా వాదనలు చేయగలిగింది. దివ్యాంగులు దేనినీ వెలితిగా భావించకూడదు. సాధించాలి. నేను వారికి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నాను. బధిరులు అడ్వకేట్‌లుగా రాణించగలరు. కాకపోతే వారి కోసం ఇంట్రప్రెటర్‌ల వ్యవస్థను ప్రభుత్వం తయారు చేయాలి. అంతేకాదు ఇంట్రప్రెటర్‌ల ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తే బాగుంటుంది అని కోరుతోంది సారా. ❑

## చెలి చిట్కా

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# బీట్‌రూట్ పకోడా..



**కావలసినవి :** బీట్‌రూట్ 2 (మీడియం సైజ్, సన్నగా తురుముకోవాలి), అల్లం–వెల్లుల్లి పేస్ట్–1 టీస్పూన్, శనగపిండి–3 టేబుల్‌స్పూన్లు, బియ్యపిండి–1 టేవుల్ స్పూన్, మొక్కజొన్న పిండి– 1 టేబుల్ స్పూన్, కారం – 1 టీ స్పూన్, ఉల్లిపాయలు–2 (చిన్నగా కట్ చేసుకోవాలి), కొత్తిమీర తురుము– కొద్దిగా, ఉప్పు– తగినంత, నూనె– డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో బీట్‌రూట్ తురుము, అల్లం వెల్లుల్లి పేస్ట్, శనగపిండి, బియ్యపిండి, మొక్కజొన్న పిండి, కారం, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని ఒకసారి గరిటెతో బాగా కలుపుకోవాలి. దాంట్లో తగినంత ఉప్పు, కొత్తిమీర తురుము వేసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టవ్ ఆన్ చేసుకుని నూనె బాగా కాగిన తర్వాత ఆ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని పకోడాలు వేసుకోవాలి. ❑

# పార్లర్లో హెయిర్ వాష్ జాగ్రత్త

**ఈ తరహా సిండ్రోమ్** పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునేటప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం– హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటున్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు.



అవేంటంటే..
- మెడను ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఉండడం మంచిది.
- ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు మంచాల్సి వస్తే.. దాన్ని సౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్స్ వడం.. వంటివి చేయడం తప్పనిసరి.
- తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి.
- పైనపేర్కొన్న అనారోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑

# పిల్లలకు చక్కని 'బొమ్మ' బ్యాగులు









పిల్లలకు నచ్చిన బొమ్మలు, ఆటవస్తువులు ఉంటే చాలు చుట్టూ ఉన్న వారిని మర్చిపోతారు. వాటిని రోజూ కిందేసి, పైనేసి ఇష్టం వచ్చినట్లు ఆడుకుంటారు. ఆటలయ్యాక ఆ వస్తువులన్నింటినీ దచి పెట్టడానికి, అందమైన ఆకర్షణీయమైన, ప్రత్యేకమైన బొమ్మల బ్యాగులను చూస్తే చిన్నారులే వాళ్ల బొమ్మలన్నింటినీ వీటిలో వేసేస్తారు. మరి ఆ బ్యాగులను మీరూ చూసేయండి.








# మీ పిల్లల హోంవర్క్ మేం చేయిస్తాం..

పిల్లలు పాఠాలు నేర్చు కోవడంలో వెనుకబడతే ప్రత్యేక తరగతుల్లో చేర్పిస్తాం. ఒకవేళ అక్కడా అర్థం కావడం లేదంటే.. ట్యూషన్లు, పెట్టిస్తాం. మరి హోం వర్క్‌లూ, ప్రాజెక్టలూ, అసైన్‌మెంట్‌ల పరిస్థితో అని అడిగితే.. అమ్మో అది మాత్రం మాకు పెద్ద సమస్యే అనే తల్లిదండ్రులే ఎక్కువ. ఇక ఈ ఇబ్బంది మీకు అక్కర్లేదు, మేం అవన్నీ చేయిస్తా అంటున్నారు హోంవర్క్ ట్యూటర్లు. ఒక్కో సబ్జెక్టుకీ ఒక్కో ట్యూటర్ ఉండటం తెలి సిందే.. కానీ ఇలా హోంప్రాజెక్టు వర్కులూ చేయించే ట్యూటర్లు ఎవరో తెలుసుకుందాం.

వెకటి రోజుల్లో పిల్లల చదువులకు సంబంధించి ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా, తల్లిదండ్రుల పాత్ర తక్కువగా ఉండేది. కానీ ఇప్పటి పరిస్థితి వేరు. మార్కులకూ, ర్యాంకులకూ ప్రాధాన్యం పెరగడంతో, ఇప్పుడు అందరూ తమ పిల్లలకు కెజి నుంచే ఐఐటి చదువులకు పునాదులు వేయాలను కుంటూన్నరు. ఎంత కష్టమైనా సరే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. మరో వైపు బడికెళ్లిన పిల్లలు అక్కడ ఏం నేర్చుకుంటున్నారో తెలియదు కానీ.. ఇళ్లకు మాత్రం ప్రాజెక్టులంటూ..



వర్క్‌షీట్లటూ బోలెడు హోం వర్క్‌ను వెంట తెస్తున్నారు. ఇక, స్కూళ్లేమో రోజుకో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. దాంతో ఇపల్లల రైస్‌డే, రోజ్‌డే, మిల్క్‌డే, హ్యాండ్‌లూమ్ డే, గ్రాండ్‌పేరెంట్స్ డే.. అంటూ ప్రత్యేక దినోత్స వాలెన్నో జరిపే సైకుంటు న్నారు. టీచర్లేమో సంబరాలతో సరిపెట్టకుండా ఆయా అంశాల ప్రత్యేకత ˘లూ తెలిపే వివిధ ప్రాజెక్టులను హోం వర్క్‌గా ఇచ్చేస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ.. సాదాసీతా చదువులు చదివిన కొందరు పేరెంట్స్ ఈ అసైన్‌మెంట్లను ఏదోలా పూర్తి చేయించాలనుకున్నా, సామర్థ్యం చాలక తంటాలు పడితే, ఉద్యోగస్తులైన తల్లిదండ్రులేమో ఇవన్నీ చేయించే తీరిక మాకెక్కడిది అని వాపోతున్నారు. పాఠాలైతే ఏదోలా చెప్పి చదివించొచ్చు. కానీ, రోజూ ఇలా చిన్నారులతో హోంవర్క్ చేయించడం మాత్రం కష్టమే. అందులోనూ కాస్త పెద్ద క్లాసు పిల్లలతో చేయంచడం మరింత ఇబ్బంది. ఆ హోంవర్క్‌లూ, ప్రాజెక్టులూ సరిగా చేయకపోతేనేమో మార్కులతో పాటు అవార్డులూ, రివార్డులూ కోల్పోవాల్సి రావొచ్చు. అందుకే తల్లిదండ్రులకు ఈ విషయంలో అంత దిగులు. ఈ ఇబ్బందులను గుర్తించిన బ్యూటర్ సంస్థలు. హోంవర్క్ చేయించేందుకు కూడా ఇప్పుడు ట్యూటర్లను ఇంటికి పంపిస్తు న్నాయి. టీచరాన్, లెర్న్ పిక్, ఆర్బన్‌ప్రొ, సూపర్ ప్రొప్, హోం శిక్ష వంటి సంస్థలన్నీ ఈ తరహా సేవలు అందిస్తునత్నవే. వీటిల్లో కొన్ని హోంవర్క్ చేయంచడంతోపాటు, ప్రాజెక్టులనూ, వర్క్‌షీట్లనూ కూడా సృజనాత్మకంగా నేర్చుకోగలగడంతోపాటు తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తప్పుతోంది. అందుకే ఈ ట్యూటర్లకు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోంది. ❑

# నిత్యాగ్నిహోత్రం

**హోమం, యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాట కలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞ యాగాదులు, హోమాలు నిర్వహించ డం చాలా తక్కువై పోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినా ల్లోనే చేయడం చూస్తు న్నాము. హోమాలు, యజ్ఞ యాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిడు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అనా ర్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞ యాగాదులు చేసినదానితో సగం పుణ్య కార్థం, అందుకే 'అన్నం పరబ్రహ్మస్వరూ పం' అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూటకాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించిన్లటే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞ యాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లు ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిధులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞ యాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శూచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు. ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్ఠ సమయాల్లో చేయరాదు. చేసినప్ప టికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. అయితే ఇప్పుడూ పరిస్థితుల్లో నూటికి అరవై నుండి డబ్బై శాతం మందికి వంట చేయడం తప్పడంలేదు. ఇప్పటికీ ఉమ్మడి కుటుంబాల్లో పెద్దవారు బహిష్ఠ వచ్చిన స్త్రీలను వంట చేయనివ్వరు. అలా చేయడం కాస్త యిబ్బందిగానే ఉంటుంది. కానీ ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదా యాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారత దేశంలో హిందూ మతానకి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేరితత్పన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑



ఆధ్యాత్మికం

# ఇది చర్మానికి రక్షణ కవచం..

**చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం..**

**టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవీ యాడ్స్‌లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నంగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కి సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని



ఆస్ట్రేలియాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీ ఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది.

ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్ల సూచనల్ని పాటంచాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లప్రపంచమంతా ఉన్నారు. ❑



# నీకునచ్చిన కారు ఎంచుకో 'బంగారు' తల్లీ

## ఆర్చర్ శీతల్‌దేవికి ఆనంద్ మహీంద్ర ఆఫర్

**ముంబాయి:** ప్రతిభనుగుర్తించడంతో మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహేంద్ర ముందుంటారు. గతంలో ఆయన పలుసార్లు క్రీడాకారులు, సామాన్యుల్లో ప్రతిభను గుర్తించి బహుమానాలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ముగిసిన పారా ఆసియాక్రీడల్లో తనదైన ప్రతిభతో సత్తాచాటిన అర్చర్ శీతల్‌దేవికి సైతం ప్రత్యేక కారును బహుకరిస్తామని మాటిచ్చారు. తమకంపెనీ అందిస్తున్న కార్లలో దేన్నైనా ఎంచుకోమని చెప్పారు.దాన్ని ఆమె ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా శీతల్‌దేవీ పారా ఆసియా క్రీడలు అర్చరీలో పలువిభాగాల్లో భారత్‌కు మూడు పతకాలు (2స్వర్ణం, 1రజతం ) సాధించి పెట్టింది. ఆమె స్పూర్తి, ప్రతిభకు మంత్రముగ్ధుడైన ఆనంద్ మహీంద్ర ప్రశంసలు కురిపిస్తూ ..శీతల్ జీవిత కథను చెప్పే ఒక ప్రత్యేక వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశాడు. ఆమె ప్రతిఒక్కరికీ ఒక టీచర్ అని వ్యాఖ్యానించాడు. ఇకపై తాను చిన్నచిన్న సమస్యలపై ఫిర్యాదు చేయబోనని.. పరోక్షంగా ఆమెకు ఉన్న అవరోధాల ముందు మనసమస్యలు చాలా చిన్నవని చెప్పకనే చెప్పారు. వాటన్నింటినీ సునాయసంగా అధిగమించి పతకాలు నెగ్గిన తీరుకి ఆయన మంత్ర ముగ్ధులయ్యారు.

## ఆ ముగ్గురు బ్యాట్స్‌మెన్ నాకిష్టం

### పరిస్థితులకు అనుగుణంగా రాణిస్తారు: బాబర్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌కు ప్రస్తుత తరం క్రికెటర్లలో ముగ్గురు బ్యాట్స్ మెన్స్ అంటే ఇష్ట మట. వారిలో ఇద్దరు భారతస్టార్లే కావడం గమనార్హం. మరొకరు కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అని బాబర్ అజామ్ వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై పోరాడి ఓడినపాక్‌సెమీస్ అవకాశాలను దాదాపు చేజార్చుకుంది. దీంతోబాబర్ అజామ్‌పై విమర్శలు తీవ్రంగా వచ్చాయి. తాజాగా బాబర్ మాట్లాడిన వీడియోను స్టార్‌స్పోర్ట్స్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు చేసింది. విరాట్,రోహిత్, కేన్ బ్యాటింగ్‌ను ఇష్టపడటానికి కారణం ఉందని బాబర్ తెలిపాడు. "ప్రస్తుతం ప్రంచక క్రికెటర్లలో ముగ్గురు బ్యాటర్లు నాఫేవరేట్. విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ, కేన్ విలియమ్సన్ , ఎందుకంటే వారి ఆటతీరు ఆస్థాయిలో ఉంటుంది. వీరు టాప్‌ప్లేయర్లు. పరిస్థితులను అంచనా వేసి ఆడటంతో వీరి తర్వాతే ఎవరైనా అనేది నాఅభిప్రాయం. వారి ఆటను ఆరాధిస్తా. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ పరుగులు ఎలా చేయడమనేది వారి ఆటను చూస్తే చాలు. కష్టాల్లో నుంచి జట్టును బయటపడేయగలన్న ధైర్యం వస్తుంది. నేను కూడా ఇలాంటి విషయాలను వారి నుంచి నేర్చుకుంటా "అని బాబర్ వ్యాఖ్యానించారు.

ఆట

## ఇంగ్లండ్‌పై ఇండియా

# సూపర్ విక్టరీ

### సెమీస్ బెర్తు ఖాయం!



**లక్నో:** నిన్నటిదాకా ఓ లెక్క, ఇవాళ మరో లెక్క. ప్రపంచకప్ టోర్నీలో టీమిండియా వరుసగా అయిదు విజయాలు సాధించినా ఎక్కడో ఏదో అనుమానం. గెలిచిన అయిదు మ్యాచ్‌లలోనూ ఛేజింగ్‌లే. మరి ఫస్ట్ బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఏంటి పరిస్థితి అని. కానీ ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల ప్రదర్శనతో అనుమానాలన్నీ పటాపంచలు అయ్యాయి. లక్నో వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సత్తా చాటింది. వంద పరుగుల తేడాతో గెలుపొంది టోర్నీలో వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేసుకుంది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌట్ అయింది. మరోవైపు ఈ విజయంతో టీమిండియా సెమీస్ బెర్తు దాదాపుగా ఖాయంకాగా టోర్నీలో అయిదో ఓటమిని చవిచూసిన ఇంగ్లండ్ సెమీస్ అవకాశాలు దాదాపుగా మూసుకుపోయాయి. ఈ మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో టోర్నమెంట్‌లో తొలిసారి ఫస్టు బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి229 పరుగులు చేయగలిగింది. బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్ మీద టీమిండియా బ్యాటర్లు తడబడ్డారు. రోహిత్ శర్మ (87), సూర్యకుమార్ యాదవ్ (49) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. శుభ్‌మన్‌గిల్ 9 పరుగులు చేయగా, కోహ్లీ డకౌట్ అయ్యాడు. అయ్యర్ నాలుగు పరుగులకే వెనుదిరిగాడు. ఈ సమయంలో రాహుల్‌తో కలిసి రోహిత్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సెంచరీకి కాస్త దూరంలో రోహిత్ శర్మ (87) అవుటైనప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ (49), బుమ్రా (16) పోరాడటంతో టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 229 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లీ 3 వికెట్లు, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

230 పరుగుల స్వల్ప లక్ష్యం, ఎదురుగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ పైపెచ్చు ఎనిమిదో నవంబర్ వరకూ బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉన్న జట్టు. దీంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియాకు తొలిదెబ్బ తప్పదా అని ఇండియన్ ఫ్యాన్స్ భయపడిన సమయం అది. భారత అభిమానులు భయపడినట్లుగానే ఇంగ్లండ్‌కు అదిరే ఆరంభం లభించింది. ఇద్దరు ఓపెనర్లు జోరు ప్రదర్శించడంతో 5 ఓవర్లలోపే ఇంగ్లండ్ స్కోరు బోర్డులో 30 పరుగులు వచ్చి చేరాయి. కానీ ఆ తర్వాతే అసలు మజా ప్రారంభమైంది. ఓ చక్కటి డెలివరితో మలన్‌ను (16) బౌల్డ్ చేసిన పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా ఆ తర్వాతి బంతికే జో రూట్‌ను (0) ఎల్బీడబ్ల్యు చేసి ఇంగ్లండ్‌కు డబుల్ షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత భారతల బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్‌కు పరుగులు చేయడం కష్టంగా మారింది. ఇక సీన్లోకి షమీ ఎంటరయ్యాక ఇంగ్లండ్ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఎనిమిదో ఓవర్లో ఓ చక్కటి డెలివరీతో డేంజరస్ బెన్ స్టోక్స్‌ను (0) క్లీన్ బౌల్డ్ చేసిన షమీ ఆ తర్వాతి ఓవర్లో బెయిర్‌స్టోను (14) కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో 39 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. అయితే ఆ తర్వాత ఏడు ఓవర్లపాటు ఇంగ్లండ్ బ్యాటర్లు వికెట్ల పతనాన్ని అడ్డుకోగలిగారు. కానీ ఇన్నింగ్స్ 16 ఓవర్లో కుల్‌దీప్ యాదవ్ వేసిన ఓ సూపర్ డెలివరీకి కెప్టెన్ జోస్ బట్లర్ (10) క్లీన్ బౌల్డ్ కావడంతో 52 పరుగులకే ఇంగ్లండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత లివింగ్ స్టోన్ (27), మెయిన్ అలీ (15) పోరాడినా భారత బౌలర్లు పట్టువిడువలేదు. 23వ ఓవర్లో మరోసారి బౌలింగ్‌కు వచ్చిన షమీ మెయిన్ అలీని అవుట్ చేయడంతో ఇంగ్లండ్ ఓటమి దాదాపుగా ఖాయమైపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ బ్యాటర్లు పోరాడినప్పటికీ అది ఓటమి అంతరాన్ని తగ్గించేందుకు ఉపయోగపడింది. 34.5 ఓవర్లలో ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో మహ్మద్ షమీ సూపర్ స్పెల్‌తో ఇంగ్లండ్ వెన్ను విరిచాడు. షమీ 22 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా 3, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# నేను వందశాతం కివీస్ ఆటగాడినే..

## కానీ భారతీయ వారసత్వం పట్ల గర్వపడుతున్నా

### న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర



**న్యూఢిల్లీ :** భారత మూలాలు కలిగిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. తాజాగా వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించాడు. ఈమ్యాచ్‌లో అసీస్‌చేతిలో కివీస్‌త్రుటిలో ఓడినా ..రచిన్ ఆటతీరు మాత్రం ఆకట్టుకుంది. సచిన్, రాహుల్ ద్రవిడ్ ఆటతీరు లక్షణాలను అందిపుచ్చుకుని మరీ చెలరేగుతున్నాడు. ఈవరల్డ్‌కప్‌లో రెండు సెంచరీలు చేసి జోరుమీదున్నాడు. అసీస్‌తో మ్యాచ్ అనంతరం ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో రచిన్ మాట్లాడాడు. భారత మూలాలు కలిగి కివీస్ తరపున భారీ టోర్నీలో ఆడేటప్పుడు తీవ్ర ఒత్తిడికి గురి కావడం సహజమేనని వ్యాఖ్యానించారు. అయితే,కీలక ఇన్నింగ్స్‌లు ఆడటం మరింత గర్వకారణంగానూ ఉందన్నారు. "భారత్‌లో ఆడేటప్పుడు ఒత్తిడి గురించి ఇప్పటికే చాలాసార్లు నన్ను అడిగారు. నేనుకూడా సమాధానం ఇచ్చా. మరోసారి చెబుతున్నా నేను వందశాతం కివీస్ ఆటగాడినే..అయితే నాభారతీయ వారసత్వం పట్ల గర్వంగానూ ఉంది. నాతల్లిదండ్రులు పుట్టిపెరిగిన దేశం. కుటుంబసభ్యులు సైతం ఉన్న భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్‌లో ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం మరింత ఆనందంగా ఉంది. ఇక ఆటతీరు విషయానికివస్తే ..భారత్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. గతంలో నేను ఇక్కడ పర్యటించినప్పుడు గొప్ప ప్రదర్శన చేయలేదు. ఎంతో మెరుగుపడేందుకు తీవ్రంగా ప్రయత్నించా. ఇప్పుడది ఈటోర్నీలో సాయపడుతుంది. ధర్మశాలలో అభిమానుల మద్దతు అద్భుతంగా ఉంది. భారత్‌లో ఎక్కడ ఆడినా ఫ్యాన్స్ ఉత్సాహపరుస్తున్న తీరు బాగుంది. మైదానంలో అభిమానుల అరుపులు, సందడి ఎప్పుడూ బాగుంటాయి. క్రికెట్ ఆడేవారికి స్టేడియంలో మనపేరును ఫ్యాన్స్ హోరెత్తిస్తుంటే కలిగే అనుభూతి ఆస్వాధించడం ఒక అద్భుతం "అని రచిన్ రవిచంద్ర వెల్లడించారు.

# ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధభయాలు ఉన్నా, ఇతర మిడిల్ ఈస్ట్ దేశాల జోక్యం చేసుకోనంత వరకు



మార్కెట్లపై పెద్దగా ప్రభావం ఉండదు. యుద్ధానికి సంబంధించి వేరే దేశాలు నిర్ణయాలు తీసుకున్నా, వాటి విధానాలు మార్చుకున్నా మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికే చమురు ధరలు పెరిగాయి. రూపాయితో పోలిస్తే డాలర్ ఇంకా బలపడుతుంది. దాంతో ఆర్‌బిఐ విదేశీ రిజర్వ్‌లను విక్రయించి రూపాయి ఇంకా పడిపోకుండా చేసే వీలుంది. కానీ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరింత ప్రమాదం పొంచి ఉంటుంది. యుఎస్ ట్రేజరీలు అనిశ్చితిలో ఉన్నాయి. భవిష్యత్తులో మార్కెట్ సంక్షోభానికి సంబంధించి పెట్టుబడిదారులు ఎలా స్పందిస్తారనే అంశాన్ని గమనించాలి.


ఇటీవల ఫెడ్‌చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యల ద్వారా అమెరికాలో రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందని స్పష్టం అవుతుంది. అమెరికా వడ్డీరేట్లు పెంచడంతో ఇన్వెస్టర్లు తమ సొమ్మును భద్రంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నారు. దాంతో దేశీయ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలి పోయే అవకాశం ఉంది. అయితే కేంద్రం అదిస్తున్న ప్రయోజనాల మూలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కావడంతో తాత్కాలికంగా కొంత ఒడుదుడుకులు నెలకున్నా దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుంది. గత వారం మార్కెట్లు పతనం తర్వాత ఓవర్‌సోల్డ్ జోన్ లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న జోన్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంది. కానీ అంతర్జాతీయ అనిశ్చితులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అది నిత్యం మారుతూ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థను మరింత తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దాంతో మార్కెట్లు ఒడుదుడుకులకు లోనవుతుంటాయి. పెట్టుబడిదారులు తమ నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఫండమెంటల్స్‌పై దృష్టిపెట్టాలి. మార్కెట్ కదలికలను అంచనా వేయడానికి బదులుగా ప్రాథమికంగా బలమైన కంపెనీలను విశ్లేషించాలి. మంచి ఫండమెంటల్ కంపెనీలను ప్రతి మార్కెట్ డిప్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుంది.

## ఐపిఒలతో రూ.15వేల కోట్లు సమీకరించే సంస్థలివే..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరులో దాదాపు 12 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రానున్నాయి. వీటి ద్వారా వచ్చే నెల రోజుల్లో దాదాపు రూ.15వేల కోట్ల సమీకరణకు సిద్ధమవుతున్నాయి. ఈ డజన్ కంపెనీల్లో ఇప్పటికే బ్లూ జెట్ హెల్త్ కేర్ ఐపిఒ ప్రారంభం అయింది. సెల్లో వరల్డ్ ఇష్యూతేదీలను ప్రకటించింది. టాటా టెక్నాలజీస్, మామాఎర్త్, ఎఎస్‌కె ఆటోమెటివ్, ప్రోటీన్ ఈగవ్ టెక్, ఫెడ్‌బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇఎస్‌ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్, క్రెడో (బ్రాండ్స్ మార్కెటింగ్ పబ్లిక్ ఆఫర్లు నవంబరులో రానున్నాయి. వీటితో మొత్తం దాదాపు రూ.15వేల కోట్లు సమీకరించే వీలుంది. రూ.19వేల కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తో న్న సెల్లో వరల్డ్ ఐపిఒ అక్టోబరు 30న ప్రారంభమైన నవంబర్ 1 వరకు కొనసాగ నుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.617-648గా నిర్ణయించింది. మరో వైపు ఇప్పటికే ప్రారంభమైన బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ అక్టోబరు 27 వరకు కొనసాగుతోంది. ఈ కంపెనీ రూ.840 కోట్లు సమీకరించనుంది. చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాటా టెక్నాలజీస్ ఐపిఒ నవంబర్ రెండు లేదా మూడో వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 20యేళ్ల లో టాటా గ్రూప్ నుంచి వస్తున్న తొలి ఐపిఒ ఇది. దీని ఒక్కో షేరు ధరల శ్రేణి రూ.400 నుంచి రూ.500 మధ్య ఉండొ చ్చని మార్కెట్ నిపుణుల అంచనా. చివరగా 2004లో టాటా సంస్థల నుంచి టిసిఎస్ ఐపిఒగా వచ్చింది. హోనాస కన్జూమర్ (మామాఎర్త్ మాతృసంస్థ) పబ్లిక్ ఇష్యూకు త్వరలో రాబోతోంది. ఈ యేడాది ఇప్పటి వరకు ఐపిఒకు వచ్చిన 36 కంపెనీలు దాదాపు రూ.28,330 కోట్లు సమీకరించాయి. ఫెడరల్ బ్యాంకు ఆధ్వర్యంలోని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపిఒకు రానుంది. రూ.1,200 కోట్ల సమీకరణ లక్ష్యంతో ప్రోటీన్ ఇగవ్ టెక్, 000 కోట్ల రూపాయల సమీకరణ కోసం ఎఎస్‌కు ఆటో మోటావ్ కూడా నవంబర్‌లోనే ఐపిఒకి రానున్నాయి. వచ్చే నెలలోనే 1400 కోట్ల రూపాయల సమీకరణ లక్ష్యంతో ఆ సంస్థ పబ్లిక్ ఇష్యూకి సిద్ధమవుతుంది. రూ.750 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు మరో 70.3 మిలియన్ల షేర్లు ఒఎఫ్‌ఎస్ కొంత జారీ చేయనున్నారు. గతేడాది మొత్తం 40 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. ఫలితంగా రూ.59 వేల కోట్ల నిధులు కూడ గట్టాయి.

## ఈక్విటీలో పెట్టుబడులు సురక్షితమే!

**ముంబై, అక్టోబరు 29:** ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం కారణంగా పెట్టుబడిదారులు అయోమయంలో పడిపోయారు. బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ ఆరు వరుస సెషన్‌ల పతనం తర్వాత 3వేల పాయింట్లకుపైగా క్రాష్ అయింది. పెట్టుబడిదారులు ముఖ్యంగా 2020లో కొవిడ్-పతనం నుంచి మార్కెట్లు కోలుకున్న తర్వాత పెట్టుబడులు పెట్టడం ప్రారంభించిన వారు భయాందోళనలకు గురవుతున్నారు. మార్చి 2023, సెప్టెంబరు 2023 మధ్య ఈక్విటీ మార్కెట్ వేగవంతమైన వృద్ధిని సాధించింది. ప్రధానంగా స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్‌లలో ర్యాలీ కనిపించింది. ద్రవ్యోల్బణం, ఇటీవలి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల పరిస్థితుల కారణంగా మార్కెట్లో ఒడుదుడుకులు కొనసాగుతున్నాయి. 'ఈ ప్రపంచ స్థూల ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ, ఆదాయాల వృద్ధి స్థితిస్థాపకతను ప్రదర్శిస్తుందని భావిస్తున్నారు. గృహ నిర్మాణ రంగంలో పెరిగిన పెట్టుబడులు, బలమైన కార్పొరేట్, బ్యాంకు బ్యాలెన్స్ షీట్లు, సేవ మరియు తయారీ ఎగుమతులకు కొత్త అవకాశాలు, గ్రామీణఆర్థిక వ్యవస్థ



లో సంభావ్య మెరుగుదల ఉంది' అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. బహుశా ఈ క్లిష్ట వాతావరణం మరో రెండు-మూడు నెలల పాటు కొనసాగవచ్చు. ధర సవరణ చాలాకాలం పాటు ఉంటుందని నేను అనుకోను. అందువల్ల ఈ కాలంలో మీ పెట్టుబడులను అస్థిరపరచండి' అని నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్‌లోని సిఐఒ- ఈక్విటీ, శైలేష్ రాజ్ భాన్ అన్నారు. మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో నిర్ణీత మొత్తాన్ని క్రమ వ్యవధిలో పెట్టుబడి పెట్టగల సిప్‌లు, గత మూడు సంవత్సరాలలో భారతీయ మార్కెట్ల స్థితిస్థాపకతకు కీలకమైన కారణాలలో ఒకటిగా మారాయన్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం, సిప్‌ల ద్వారా పెట్టుబడి సెప్టెంబరు 2023లో మొదటిసారిగా రూ.16వేల కోట్ల మార్కును దాటింది. ప్రస్తుతం మార్కెట్లు సవాళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో ఈక్విటీలో పెట్టుబడులు తగ్గే అవకాశం ఉంది.

## దీపావళికి గంట ముహురత్ ట్రేడింగ్..

**ముంబై, అక్టోబరు 29:** ప్రతి యేడాది మాదిరిగానే దీపావళికి కేవలం గంట పాటు నిర్వహించేందుకు దేశీయ స్టాక్ మార్కెట్లు సిద్ధమవుతున్నాయి. దీనిని ప్రత్యేకంగా ముహురత్ ట్రేడింగ్ అని పిలుస్తారు. ఈ ముహురత్ ట్రేడింగ్ సమయంలో ట్రేడింగ్ పెట్టుబడిదారులకు శ్రేయస్సును తెస్తుందని అనేకమంది నమ్ముతారు. ఈ సీజన్‌లో వ్యాపారం చేయడం వల్ల యేడాది పొడవునా లాభాలు వస్తాయని అనేక మందిట్రేడర్లు నమ్ముతారు. ఈ క్రమంలో నవంబరు 12న దీపావళి సందర్భంగా బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ స్టాక్‌మార్కెట్‌లో ప్రత్యేకంగా ఒక గంట 'ముహురత్ ట్రేడింగ్' సెషన్‌ను నిర్వహిస్తాయి. కేవలం గంట పాటు నిర్వహించే ముహురత్ ట్రేడింగ్ సెషన్ సాయంత్రం 6 గంటల నుంచి 7.15 గంటల వరకు మాత్రమే జరుగుతుందని స్టాక్ ఎక్స్ఛేంజీలు అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో 15 నిమిషాల ప్రీ-ట్రేడింగ్ సెషన్ కూడా ఉంటుంది. హిందూ కేలండర్ సంవత్సరం దీపావళి నుంచి ప్రారంభమవుతుంది. దీనిని సంవత్ అని పిలుస్తారు. ఏదైనా కొత్తగా ప్రారంభించేందుకు దీపావళి సరైన సమయమని మార్కెట్‌విశ్లేషకులు చెబుతుంటారు. దీపావళి బలిప్రతిపాదసందర్భంగా నవంబరు 14న స్టాక్‌మార్కెట్లు మూసివేయబడతాయి. గతేడాది ముహూర్తపు ట్రేడింగ్‌లో మార్కెట్ 26 అక్టోబరు 2022న నిర్వహించబడింది. ఈ ప్రత్యేక ట్రేడింగ్‌లో పెరుగుదలతో ముగిసాయి.


## వాణిజ్యం

## ఖరీఫ్‌లో తగ్గిన బియ్యం ఉత్పత్తి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో దేశంలో బియ్యం ఉత్పత్తి గత యేడాది కంటే 3.79 శాతం తగ్గి 106.31 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఇది గత యేడాది ఇదే సీజన్‌లో 110.5 మిలియన్ టన్నులుగా ఉంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా ముందస్తు అంచనాల ప్రకారం, ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న ఉత్పత్తి 22.48 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గతేడాది 23.6 మిలియన్ టన్నులుగా నమోదైంది. పప్పు ధాన్యాలు, తుర్రు ఉత్పత్తి 3.42 మిలియన్ టన్నులకు పెరుగుతుందని, నూనె గింజల ఉత్పత్తి 26.15 మిలియన్ టన్నుల నుంచి 21.53 మిలియన్ టన్నులకు తగ్గుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. వాణిజ్య పంటల విషయానికి వస్తే చెరకు ఉత్పత్తి గత యేడాదితో పోలిస్తే తగ్గనుంది. ఇది 490.53 మిలియన్ టన్నుల నుంచి 434.7 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా. అలాగే పత్తి ఉత్పత్తి 33.6 మిలియన్ బేళ్ల నుంచి 31.65 మిలియన్ బేళ్లకు, జనపనార 9.39 మిలియన్ బేళ్ల నుంచి 9.19 మిలియన్ బేళ్లకు తగ్గుతుందని అంచనా వేశారు. గత యేడాది ఖరీఫ్ సీజన్‌లో ఆహార్ ధాన్యాల మొత్తం ఉత్పత్తి 155.7 మిలియన్ టన్నులు కాగా, ఈ సారి అది 148.56 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

## బిఒబి 'లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్'

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా బిఒబి లైట్ సేవింగ్స్ అకౌంట్ పేరిట లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ను తీసుకొచ్చింది. బిఒబి పండుగ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ అకౌంట్‌ను ప్రకటించింది. మినిమమ్ బ్యాలెన్స్ అవసరం లేకుండానే ఈ ఖాతాతో బ్యాంకింగ్ సేవలను ఆనందించొచ్చని బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ అకౌంట్‌తో పాటు కస్టమర్లు లైఫ్‌టైమ్ ఉచిత రూపే ప్లాటినమ్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. దీనికి త్రైమాసికంలో సగటు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలి. అలాగే అర్హత ఆధారంగా లైఫ్‌టైమ్ ఫ్రీ క్రెడిట్ కార్డును కూడా జారీచేస్తారు. ఇప్పటికే వివిధ కన్స్యూమర్ బ్రాండ్లతో ఒప్పందం చేసుకున్న బ్యాంకు ఆఫ్ బరోడా ఈ యేడాది డిసెంబరు 31 వరకు వివిధ బ్రాండ్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్, క్రోమా, మేక్ మై ట్రిప్, అమెజాన్, బుక్ మై షో, మింత్రా, స్విగ్గీ, జొమాటోలో కొనుగోళ్లపై స్పెషల్ ఆఫర్లు లభిస్తాయని బ్యాంకు ఆఫ్ బరోడా ఓ ప్రకటనలో తెలిపింది. ఇది లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ అకౌంట్ 10 యేళ్ల పైబడిన వారు మొదలుకొని భారతీయ పౌరులెవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. ఫ్రీ రూపే ప్లాటినమ్ డెబిట్‌కార్డు అందిస్తారు.



## డీఫాల్ట్ సెర్చింజన్‌కు 28 బిలియన్ డాలర్లు ఖర్చు

**ముంబై, అక్టోబరు 29:** సెర్చింజన్ మార్కెట్లో గూగుల్ ఆధిపత్యంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇదే విషయంపై యుఎస్ ప్రభుత్వం, గూగుల్ మధ్య యాంటీట్రస్ట్ కేసు కొనసాగుతోంది. తాజాగా జరిగిన ఈ కేసు విచారణలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా మొబైల్స్, వెబ్‌బ్రౌజర్లలో గూగుల్‌ను డీఫాల్ట్ సెర్చింజన్‌గా ఉంచేందుకు 2021లో ఆ సంస్థ పలు కంపెనీలకు 26.30 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు తెలుస్తోంది. ఒక నివేదిక ప్రకారం, డీఫాల్ట్ సెర్చింజన్ స్టేటస్ కోసం గూగుల్ చెల్లింపులు 2014 నుంచి మూడింతలు పెరిగాయని గూగుల్ సెర్చ్ అండ్ అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా ప్రభాకర్ రాఘవన్ ఇదే విషయాన్ని తెలిపారు. సెర్చ్ యాడ్స్ ద్వారా గూగుల్‌కి 2021లో 146.4 బిలియన్ డాలర్లు రెవెన్యూ వచ్చిందని, అందులో ఎక్కువ మొత్తం డీఫాల్ట్ సెట్టింగ్ కోసమే ఖర్చవుతున్నట్లు చెప్పాలంటూ నివేదించింది. అయితే ఈ విచారణ సందర్భంగా ఆదాయ వాటా, ఒప్పందాలు, చట్టబద్ధమైనవిగా గూగుల్ తెలిపింది. సెర్చింగ్, అడ్వటైజింగ్ విభాగంలో పెరిగిపోతున్న పోటీని తట్టుకునేలా పెట్టుబడి పెట్టినట్లు వాదించింది. ప్రజలు డిఫాల్ట్ సెర్చింజన్ పట్ల అసంతృప్తిగా ఉంటే, వారు మరొక సెర్చ్ ప్రొవైడర్ మార్చుకోవచ్చు అని విజ్ఞప్తిచేసింది. అదే సమయంలో ఇలా చెల్లింపులకు సంబంధించిన వివరాలు బహిర్గతం చేయడం వల్ల భవిష్యత్తులో తాము కుదుర్చుకునే కాంట్రాక్టులపై ప్రభావం చూపుతుందని గూగుల్ అభ్యంతరం వ్యక్తం చేయగా, కోర్టు మాత్రం ఆ వివరాలు వెల్లడించాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.